

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

21-1-2023 శనివారం సంపుటి : 28 సంచిక : 351, పేజీలు : 10+4 వెల : 6.50



జమ్మూ చేరిన రాహుల్ జోడో యాత్ర 2లో

మేరీలాండ్ గవర్నర్‌గా భారత అమెరికన్ మహిళ 5లో


# జిఒ-1పై జోక్యం చేసుకోం

## సుప్రీం కోర్టు స్పష్టీకరణ



**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో రహదారులపై రోడ్డు షోలు, సభలు, సమావేశాల నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబరు1పై విచారణ ముగిసినట్లు భారత అత్యున్నత న్యాయస్థానం(సుప్రీంకోర్టు) తెలిపింది.ఆ జీవోను నిలిపివేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన మధ్యం తర ఉత్తర్వులను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది.దీనిపై సుప్రీం కోర్టు శుక్రవారం విచారణ జరిపింది. ప్రస్తుత పరిస్థి తుల్లో జీవో నెంబరు1పై జోక్యం చేసుకోలేమని తెలిపింది.ఏపీ హైకోర్టు సీజె ధర్మాసనం దీనిపై విచారణ చేపడుతుందని సీజెఐ ధర్మాసనం తెలి పింది. వాద,ప్రతివాదులు ఇరువురు డివిజన్ బెంచ్ ముందు అన్ని అంశాలను ప్రస్తావించుకో వచ్చుని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.ఈ

≫2

## సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు: చంద్రబాబు

2లో

## స్కూలు ప్రాంగణాల్లో గ్రామ సచివాలయాలపై హైకోర్టు విచారణ

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పాఠశాలల ప్రాంగణంల్లో కోర్టు ఆదేశాలకు విరుద్ధం గా గ్రామ,వార్డు సచివాలయాలు,రైతు భరోసా,ఆరోగ్యకేంద్రాలు నిర్మించడంపై హైకోర్టు విచారణ చేపట్టింది. సచివాలయాల నిర్మాణాలపై హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది.ఇప్పటికే నిర్మించిన సచి వాలయాలు,కొన్ని ఆర్బీకెభవనాలను సంబంధిత పాఠశాలలకు

≫2



## రిపబ్లిక్‌డే విశిష్ట అతిథిగా ఈజిప్టు అధ్యక్షుడు ఎల్‌సిసీ

**న్యూఢిల్లీ, జనవరి 20:** భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఈజిప్టు అధ్యక్షుడు అబ్దేల్ ఫత్తా ఎల్‌సిసీ హాజరవుతున్నారు. వచ్చేవారమే ఎల్‌సిసీ భారత్‌కు రానున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సమాచారాన్ని అధికారికంగా ప్రకటించింది. పశ్చిమాసియా, అరబ్ ప్రపంచం నుంచి ఐదో నేతగా ఎల్‌సిసీ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొంటున్నారు. 24వ తేదీ న్యూఢిల్లీకి రానున్న ఎల్‌సిసీని విదేశాంగశాఖ సహాయ మంత్రి రాజ్‌కుమార్ రంజన్‌సింగ్ ఎయిర్ పోర్టులో స్వాగతిస్తారు. తర్వాత

≫2

# విశ్వనగరం విజయవాడ



### అంబేద్కర్ విగ్రహ నిర్మాణమే సోపానం

### మార్చి చివరికి 125 అడుగుల విగ్రహం ఏర్పాటు

### 2 వేలమంది కూర్చొనడానికి వీలుగా కన్వెన్షన్ సెంటర్: సిఎం జగన్

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అత్యంత ఎత్తయిన విగ్రహనిర్మాణం,స్మృతి వనం ఏర్పాటుతో విజయవాడ విశ్వ నగరంగా మారుతుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. 125 అడుగుల ఎత్తు అంబేద్కర మహాశయుని విగ్రహం విజయవాడ నగర బొడ్డున ప్రజలకు స్ఫూర్తిదాయకంగా సాక్షాత్కరిస్తుందన్నారు.మార్చి నెలాఖరు కల్లా విగ్రహం నిర్మాణ పనులు పూర్తవుతాయన్నారు.జనవరి31 కల్లా విగ్రహ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.విగ్రహ పీఠంతో కలుపుకుని మొత్తంగా 206 అడుగులు పొడవు వస్తుందని అధికారులు నివేదించినట్లు వివరించారు.రూ.268కోట్లుతో ఈ విగ్రహాన్ని నిర్మిస్తున్నామన్నారు. విజయవాడలో స్వరాజ్ మైదానంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, స్మృతి వనం పనుల నిర్మాణ పురోగతిపై సీఎం జగన్ శుక్రవారం తన వ్యక్తిగత మజిలీ కేంద్రంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు.విగ్రహం తయారీ, దానిచుట్టూ సివిల్‌పనులు,సుందరీకరణ, మైదానాన్ని ప్రధాన రహదారితో అనుసంధానం చేసే అంశాలపై సీఎం జగన్ ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. విగ్రహ పీఠంతో కలుపుకుని 206 అడుగులు ఎత్తురావడం మంటే విశ్వవ్యాప్తంగా భారతరత్న అంబేద్కర్ విగ్రహం రికార్డును సృష్టిస్తోందన్నారు. పీఠం భాగంలో జీప్లస్ టూ నిర్మాణం ఉంటుందన్నారు. ప్రాంగణంలో ఒక కన్వెన్షన్ సెంటర్‌కుడా వస్తుందన్నారు.విగ్రహపీఠంతో కలుపుకుని బహుశా ప్రపంచంలో ఇంత ఎత్తయిన అంబేద్కర్ విగ్రహం ఎక్కడా ఉండదన్నారు. జనవరి 31 కల్లా విగ్రహానికి సంబంధించి కాస్టింగ్ చేసిన భాగాలన్ని తరలించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు జరగాయని అధికారుల నివేదికను అనుసరించి సీఎం జగన్ అన్నారు,ఇప్పటికే కొన్ని విగ్రహభాగాలను తరలించామన్న అధికారులుతో విడిభాగాల విష యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.దాదాపు రూ.రెండువేల మంది పట్టేలా కన్వెషన్ సెంటర్ నిర్మిస్తున్నామని వెల్లడిజేసారు.కార్ పార్కింగ,బస్ పార్కింగ్‌కు ప్రత్యేక స్థలం కేటాయిస్తున్నామని వెల్ల డించారు. కార్ పార్కింగ్,బస్ పార్కింగ్ ప్రత్యేక స్థలం కేటాయిస్తామని వెల్లడించారు. సీఎం జగన ఆదేశాలకు అనుగుణంగా అంబేద్కర్ స్మృతి వనానికి దారి తీసే రోడ్లను సుందరీకరిస్తామని సమావేశంలో అధికారులు తెలిపారు.ఈ పనులు వేగవంతంగా జరగాలని సీఎం జగన్ ఆదేశించారు.నిర్దేశిత సమయంలోగా అన్ని పనులు పూర్తి చేయాలన్నారు.అత్యంత నాణ్యతతో అందంగా నిర్మాణాలు ఉండాలన్నారు. పనుల పర్యవేక్షణకు ఉన్నత స్థాయి అధికారులతో కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు.రాజ్యాంగ రచనల్లో ఆయన ఆయా ప్రాధాన్యతారంగాల అభివృద్ధికి సూచించిన మార్గదర్శకాలు దేశం అభివృద్ధి చెందటానికి దోహదం చేసాయన్నారు.కులరహిత సమాజాన్ని తన రాజ్యాంగరచన ద్వారా దేశంలో నెల కోల్పేందుకు బాబా సాహెబ్ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు.ఆయన స్ఫూర్తితోనే పేదరిక నిర్మూలన అంతిమ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.భారతరత్న భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలన్ని ఆదర్శనీయంగా తీసుకున్నాయన్నారు.రాష్ట్రం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీల కోసం ప్రత్యేకంగా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు.మహిళలకు అన్ని విధాలుగా ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు.అంబేద్కర్ స్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వంఎస్టీ,ఎస్సీ వర్గాల హక్కులను కాలరాయడానికి ప్రయత్నించే అరాచకశక్తులను అత్యంత కఠినంగా చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. దళిత,ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైప్పటికి ఉపేక్షించేది లేదని తెల్చిచెప్పారు.ఎస్టీ,ఎస్సీ చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిన నిర్ణయాలు తీసుకుందన్నారు. తప్పుచేసిన వారు తమ వారైనా సరే సంబంధిత పోలీసు అధికారులపై ఆశాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుందన్నారు.అణగారిన వర్గాలు

≫2



## 71 వేల మందికి నియామక పత్రాలు

### రోజ్‌గార్ మేళాలో పంపిణి చేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 20:** ప్రధానమంత్రి రోజ్‌గార్ మేళాలో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ శుక్ర వారం 71వేలమందికి నియామక పత్రాలను పంపిణీచేసారు. ప్రధాని మోడీ ఈ కార్యక్ర మాన్ని విడియో కాన్ఫరెన్సింగ్ విధానంలో ఉదయం 10.30 గంటలకు నిర్వహించారు. రోజ్‌గార్ మేళాతో తమ ప్రభుత్వ సుపరిపాలనను స్పష్టం చేస్తున్నదని

≫2



## టిటిడి ధార్మిక సలహాదారుగా చాగంటి

2లో

## కందుకూరు దుర్ఘటనపై

# ఏకసభ్య కమిషన్ విచారణ

### జస్టిస్ శేషసాయిరెడ్డి ఆధ్వర్యంలో ఘటనా ప్రదేశం పరిశీలన



రోడ్డుపై అధికారులతో మాట్లాడుతున్న శేషసాయిరెడ్డి

**కందుకూరు(నెల్లూరు), జనవరి20, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని గత నెల డిసెంబర్ 28న కందుకూరులో జరిగిన తొక్కిసలాటపై హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ శేషసాయిరెడ్డి విచారణ ప్రారంభించారు.ఈ మేరకు ఆయన శుక్రవారం రోజు నెల్లూరు జిల్లా కందుకూరుకు వచ్చారు. ఎస్పీ విజయరావు, జాయింట్ కలెక్టర్ కూర్మానంద్, కందుకూరు సబ్‌కలెక్టర్ శోభిక, బృందంతో కలిసి శుక్రవారం కందుకూరులో తొక్కిసలాట జరిగి మృతిచెందిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇదేం ఖర్మ అనే కార్యక్రమానికి గత నెల 28న కందుకూరు వచ్చారు. సాయంత్రం భారీ ర్యాలీ నిర్వహించారు. పామూరు రోడ్డు వరకు ర్యాలీ జరిగి అక్కడ చంద్రబాబు ప్రసంగించే సమయంలో తోపులాట జరిగింది. ఒకరిపై ఒకరు పడి 8మంది మృత్యువాత పడ్డారు.మరికొంత మంది గాయపడ్డారు.ఈ విషాద సంఘటన జరగడంతో టిడిపి నాయకులు కార్యక్రమాన్ని నిలిపివేసి మరు సటి రోజు స్వయంగా చంద్రబాబు బాధిత కుటుంబాల దగ్గరకు వెళ్లి ఆసరాగా నిలబడ్డారు. ఈ సంఘటన దేశవ్యాప్తంగా కలకలం సృష్టించింది. దీనిపై రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నారు. ఈ సంఘటన మరిచిపోక ముందే మూడు అనంతరం గుంటూరులో ఇటువంటి సంఘటనే జరిగి ముగ్గురు వ్యక్తులు చనిపోవడం జరిగింది. దీంతో ప్రభుత్వం తెలుగుదేశం నేతలపై కేసులు నమోదు చేయడం జరిగింది.స్థానిక టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు,ఇంటూరి రాజేష్‌తో పాటు మరో 15మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారిని అరెస్టు చేసి కందుకూరు కోర్టులో హాజరు పరచడం, బెయిల్ మంజూరు కావడం జరిగింది. దీనిపై అధికారులు హైకోర్టు కెక్కారు. ఇదే సమయంలో ప్రభుత్వం ర్యాలీలు నిషేధిస్తూ జీవో నెం1 ని తీసుకువచ్చింది.వెనువెంటనే ర్యాలీలు,సమావేశాలు జరుగకుండా అడ్డుకోవడం ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి.మరోవైపు రాజకీయ పక్షాలను ఈ జీవోపై కోర్టుకెక్కారు. ఏపీహైకోర్టు జీవోను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.

≫7

### పదోన్నతి పొందిన 37 మంది

## డిప్యూటీ కలెక్టర్‌లకు పోస్టింగ్‌లు

### మరో 20 మందికి బదలీ, పోస్టింగ్‌లు

**రాజంపేట అర్బన్, జనవరి 20 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా 57 మంది డిప్యూటీ కలెక్టర్‌లకు పోస్టింగ్‌లు, పదోన్నతుల ప్రక్రియ ప్రభుత్వం పూర్తి చేసింది. గత నెలలో తహశిల్దారుల నుంచి డిప్యూటీ కలెక్టర్‌లుగా పదోన్నతి పొందిన వారందరికి తాజాగా పోస్టింగ్‌లు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చీఫ్ సెక్రటరి కెఎస్ జవహర్‌రెడ్డి శుక్రవారం జిఒఆర్‌టి నెంబరు 133 జారీ చేశారు. పదోన్నతి పొంది పోస్టింగ్‌లు వచ్చిన డిప్యూటీ కలెక్టర్‌ల వివరాల్లోకి వెళితే డి.సాయిశ్రీనివాస్‌నాయక్ ఎపిసి ఆర్‌డిఎకు, పి.కృష్ణమూర్తి ప్రభుత్వవిప్ కర్నూలు ధర్మశ్రీకి పిఎస్‌గా, వెంకటసన్యాసిశర్మకు పాలేరు ట్రైబల్ వెల్ఫేర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా, పి.అంబేద్కర్ చింతూరు యూనిట్-4 ఎస్‌డిసిగా, పెంచల ప్రభాకర్‌కు ప్రొబిషన్ ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కలెక్టర్‌గా, కె.రాజగోపాల్‌రావు దేవాదాయశాఖలో డిప్యూటీ కలెక్టర్‌గా, వాకా శ్రీనివాసులరెడ్డి టూరిజంలో డిప్యూటీ కలెక్టర్‌గా, కె.రమామణి జలవనరులశాఖలో ఎస్‌డిసిగా, జి.శంకరయ్యకు అనంతపురం కెఆర్‌ఆర్‌సి ఎస్‌డిసిగా, జి.ర

≫2

## ఉద్యోగ సంఘాల నడుమ

# మాటల యుద్ధం

### పరిధి దాటి సవాళ్లు, ప్రతి సవాళ్లు



సూర్యనారాయణ



బండి శ్రీనివాసరావు

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన సంవత్సరం 2023 జనవరిలో ఇంత వరకు ప్రభుత్వ ప్రస్తుత,విశ్రాంత ఉద్యోగులు వేలాది మంది అల్లాడుతున్న నేపథ్యంలో ఏపీలో ఉద్యోగ సంఘాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుంది.ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లు సమస్యలు పరిష్కరించాల్సిన నేతలు ఇలా రోడ్డున పడటంతో పలువురు ఆశ్చర్యచకితులవుతున్నారు.మరో పక్క డిసెంబరు నెల వేతనాలు,పెన్షన్లు ఎప్పుడు వస్తాయో చెప్పలేమని ట్రెజరీ అధికారులు తెల్చిచెబుతున్నారు.ఇక ఏపీ ఎన్జీవో నేతలు, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నేతల మధ్య మాటల యుద్ధం ఎటుదారి తీస్తోందో తెలియని పరిస్థితి.ఉద్యోగుల సమస్యలపై,కీలకంగా వేతనాలు,పెన్షన్లు చెల్లింపు వ్యవహారాన్ని ఏపీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ ఏపీ గవర్నర్‌కు ఫిర్యాదు చేసారు,గత్యంతరం లేని పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వెల్లడించారు.ఈ సందర్భంలో కొన్ని ఉద్యోగ సంఘాల వ్యవహరిస్తున్న తీరును

≫7


(నేడు మరియు రేపు) భారతదేశపు అతి పెద్ద డిస్కౌంటు ఆఫరు

ఒక్క సిద్ధ నవరత్న ఉంగరం చమత్కారములు అనేకం...

రాశి రత్నములు మరియు నవరత్న ఉంగరములలో దేశపు అతి పెద్ద సంస్థానం, గ్రహ నక్షత్ర డైమండ్ జ్యూయెల్లర్స్. ప్రపంచంలోని ఏ రంగంలోనైనా కానివ్వండి, లేదా ఏదేని మతానికి చెందిన వారైనా కానివ్వండి, వ్యాపారంలో గాని, ప్రైవేటు లేదా ప్రభుత్వ ఉద్యోగంలో గాని, విశ్వాసంతో ఉంగరాన్ని ధరించిన వెంటనే లాభాలు మొదలవుతాయి, విద్యార్థులకు కూడా లాభాలు మరియు నిరుద్యోగులకు కూడా ఉపాధి లభిస్తుంది. మన:శ్శాంతి కోసం కూడా నవరత్న ఉంగరాన్ని ధరించండి. ఇది అడ్జస్టబుల్ ఉంగరం. దీనిని ఎవరైనా ధరించవచ్చు, స్త్రీలు గానీ, పురుషులు గానీ, చిన్నాపెద్దా ఎవరైనా ధరించవచ్చు.



ఏదేని జ్యోతిష్యుడు లేదా పండితుణ్ణి అడగాల్సిన అవసరం లేదు, ఇందులో అన్ని నవగ్రహ సమస్యల పరిష్కారం గలదు. మరియు ధరించగానే అన్ని కార్యములు సిద్ధించడం ప్రారంభమవుతుంది. పంచధాతువులతో తయారైన బంగారు తాపడం చేసిన నవరత్న ఉంగరం శుభ ముహూర్తంలో విధి విధానాలతో పూజింపబడి పంపబడుతుంది-పగడము, ముత్యము, పచ్చ, పుష్యరాగం, అమెరికన్ వజ్రము, నీలము, గోమేధికము, మాణిక్యం, వైఢూర్యము వంటి అన్ని సహజ రత్నాలు ఇందులో పొదగబడతాయి.

గుర్తుంచుకోండి-నవరత్న ఉంగరాన్ని అన్ని మతాలకు చెందిన వ్యక్తి ధరించవచ్చు, దీనిని శాస్త్రం మరియు జ్యోతిష్యం రెండూ అంగీకరించాయి. ధరించగానే లాభాలు మొదలు...

నవరత్న ఉంగరాలకు సంబంధించి ఇది మునుపెన్నడూ మీరు చూసి ఎరుగని భారతదేశపు అది పెద్ద డిస్కౌంట్ ఆఫరు, గురుకుల ఆశ్రమం నుండి ఇది మహా బంపర్ డిస్కౌంట్ ఆఫరు, 6,000/- విలువ గల నవరత్న సిద్ధ ఉంగరం కేవలం రూ.1490 లకే ఆర్డరు చేయండి. 2 రోజుల వరకు మాత్రమే.

రాశి ఉంగరం వేలికి ధరించిన వెంటనే లాభాలు ప్రారంభమవుతాయి. అయినా ఎవరికైనా ఎపుడైనా ప్రభావం తగ్గుతుందనిపిస్తే 70% సొమ్ము వాపసు తీసుకోవచ్చును

నవరత్న ఉంగరం మీ యొక్క పేరు మరియు ప్రదేశం ఆధారంగా శుభ ముహూర్తంలో విధి విధానాల ప్రకారం అభిమంత్రించబడిన మీదట మీకు పంపబడుతుంది. ఆ తర్వాత మాత్రమే మీరు రూ.1490/-లు చెల్లించాల్సి ఉంటుంది. మరేమీ చెల్లించనవసరం లేదు (ఉచిత హోం డెలివరీ)

ఆర్డరు చేసేందుకు- అన్నింటికీ మించినది వాట్సాప్ నెం.93958033102, 9828310000 పై మీ పేరు, పూర్తి చిరునామా, పిన్‌కోడ్ వ్రాసి పంపండి, ఆర్డరు బుక్ అవుతుంది లేదా క్రింద రాయబడిన నెంబరుకు SMS చేయండి, లేదా Gurukulashram.com వెబ్‌సైట్ పై కూడా ఆర్డరు బుక్ చేయవచ్చు, లేదా హిందీ, ఇంగ్లీషులో (ఫోన్ పై ఆర్డరు చేయవచ్చు) ధన్యవాదములు

గ్రహ నక్షత్ర డైమండ్ జ్యూయెల్లర్స్ (గురుకుల ఆశ్రమ్ ధామ్)

11 మా ఝుండేవాలా మందిరం, జామ్‌డోలీ మార్గ్, జైపూర్

ఆర్డరు చేయండి సమయం: ఉ॥8 నుండి సా॥8 గం.ల వరకు

9166021237, 9636092237, 9672708648, 9672645185




శుక్రవారం న్యూఢిల్లీలో డిజిపిలు, ఐజిపిల వార్షిక సదస్సులో పాల్గొన్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# 71వేలమందికి నియామక పత్రాలు

>> మా చిత్తశుద్ధి అంకితభావానికి నిదర్శనమని, ఎన్నికల్లో తామిచ్చిన హామీలు నెరవేరుస్తున్నామనడానికి ఇదే తార్కాణమని ప్రధానిమోడీ పేర్కొన్నారు. వాణిజ్యప్రపంచంలో వినియోగదారులే సర్వశ్రేష్ఠులన్న నినాదం ఉండగా, అదేవిధంగా నిరంతరం పౌరుడే సర్వైన వ్యక్తి అన్న నినాదంతో మా సుపరిపాలన కొనసాగుతున్నదని ప్రధాని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం నిరంతరం ఉపాధి కల్పన, స్వయం పాధికి తోడ్పాటు నివ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. గత ఏడాది ప్రధాని ప్రారంభించిన ఈరోజ్‌గార్‌మేళానుంచి మొత్తం పది లక్షలమందికి ఉపాధి కల్పించే లక్ష్యంతోప్రారంభించినట్లు ప్రధాని కార్యాలయం ప్రకటించింది. ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలన్న మోడీ దృఢనిశ్చయానికి అనుగుణంగా రోజ్‌గార్‌మేళా కొనసాగుతున్నట్లు తెలిపారు. నిరంతర ఉపాధి కల్పనకు రోజ్‌గార్‌మేళా కీలకం అవుతుందని పిఎంఒ తెలిపింది. దేశంలోని యువతకు అర్థవంతమైన అవకాశాలను కల్పించి వారి సాధికారతకు దేశ అభివృద్ధిలో భాగస్వామ్యంచేసేందుకు ఎంతో దోహదంచేస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఎంపికయిన కొత్త అభ్యర్థులు కేంద్ర ప్రభుత్వపరిధిలోని జూనియర్ ఇంజనీర్లు, లోకోపైలట్లు, టెక్నీషియన్లు, ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుళ్లు, స్టెనోగ్రాఫర్లు, జూనియర్ అకౌంటెంట్లు, గ్రామీణడాక్ సేవకులు, ఆదాయపు పన్ను ఇన్‌స్పెక్టర్లు, టీచర్లు, నర్సులు, డాక్టర్లు, సామాజిక భద్రత అధికారులు వంటి పోస్టుల్లో నియమితులయినట్లు ప్రధాని కార్యాలయం వివరించింది. కర్మయోగి ప్రారంభ్ కింద వారికి శిక్షణ ఇవ్వడంజరుగుతుందని ఆన్‌లైన్ అవగాహన కోర్సులు అందరు కొత్త నియామక అభ్యర్థులకు ఉంటుందని పిఎంఒ వెల్లడించింది. జనవరినుంచి అందరు కేంద్రమంత్రులు వివిధ రాష్ట్రాల్లో పర్యటించి రోజ్‌గార్‌మేళాకింద యువతకు ఉపాధి నియామకాలకు ప్రాధాన్యం ఇస్తారని అన్నారు. సీనియర్‌మంత్రులు ధర్మేంద్రప్రధాన్, పియూష్‌గోయల్, హర్‌దీప్‌సింగ్‌పురి, అనురాగ్‌ఠాకూర్ వంటి వారుకూడా ఈ యాత్రల్లో పాల్గొంటారు. కేబినెట్‌లోని మొత్తం 45 మంది మంత్రులు ఈమేళాలో భాగస్వాములవుతారని పిఎంఒ వివరించింది.

# జిఒ-1పై జోక్యం చేసుకోం

>> నెల 23న జీవో నంబరు1పై విచారణ చేపట్టాలని హైకోర్టుకు సూచించింది. రాష్ట్రంలో ఒక రాజకీయ పార్టీ పోలీసుల అభ్యంతరాలను లెక్కచేయకుండా, నిర్వహించిన సభల్లో తొక్కిసలాటలు జరిగి 11 మంది మరణించారు. అనంతర పరిణామాల్లో ప్రభుత్వం తప్పని సరైతే తప్పించి అనుమతి లేకుండా రహదారులపై ర్యాలీలు, మీటింగ్‌లు నిర్వహించరాదని జీవో నంబర్1ను అమలులోకి తీసుకుని వచ్చింది. దీనిపై సీపీఐ రామకృష్ణ హైకోర్టు ఆశ్రయించారు. ఈ జీవోను హైకోర్టు ఆ నెల23 వరకు అమలు చేయరాదని తాత్కాలిక స్టే ఇచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోమని సుప్రీం కోర్టు తెల్చిచెప్పింది.

## స్కూలు ప్రాంగణాల్లో గ్రామ సచివాలయాలపై హైకోర్టు విచారణ

>> అప్పగించామని, మిగిలిన వాటిని అప్పగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం స్పందిస్తూ నిర్మాణాలు నిలుపుదల చేయాలని కోర్టు ఆదేశించినా భవనాలు కట్టడమే అక్రమమే అవుతుందికదా? గతంలో ప్రజావేదిక కూడా ప్రజల డబ్బుతో నిర్మించిందే, ప్రజలకు ఉపయోగపడేలా వినియోగించాల్సి పోయి కూల్చేశారు. అప్పుడొక వైఖరి, ఇప్పుడు మరోలా చేస్తే ఎలా? అని ధర్మాసనం ప్రశ్నించింది. ప్రజల సొమ్ముతో నిర్మించినందున ఆయా పాఠశాలల అవసరాలకే వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ న్యాయవాది కోర్టు దృష్టి తీసుకొచ్చారు. తదుపరి విచారణను ఉన్నత న్యాయస్థానం ఈ నెల24కు వాయిదా వేసింది.

# విశ్వనగరం విజయవాడ

>> పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్సీ,ఎస్టీ అత్యాచారం, హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టపరిధిలో 15శాతం వరకు కేసులు తగ్గాయన్నారు.. తమ ప్రభుత్వం అణగారిన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు. ఎన్నికల ప్రణాళికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందన్నారు. ఎస్సీలకు, ఎస్టీలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు. కింది వర్గాలపట్ల గత ప్రభుత్వం చులకనగా వ్యవహరించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం బలహీన, బడుగు వర్గాలను ఎవ్వరైనా అడ్డంకులు సృష్టించిన ఆదుకుంటుందన్నారు. వారి పట్ల ఎవ్వరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సహించమన్నారు. చట్టానికి ఎవ్వరు అతీతులు కారనే దృక్పథానికి అనుగుణంగా నియమ, నిబంధనలను ప్రకారం చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎస్సీలపై హద్దులు మీరి ప్రవర్తించడమే కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్సై, సీఐలపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకున్నామన్నారు. వేధింపులకు గురైన కేసుల్లో బాధితులకు ఆర్థిక సహాయాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల ఆత్మగౌరవానికి భంగం కలిగించే రీతిలో వ్యవహరించాయన్నారు. వారి కనీస హక్కులకు భంగం కలుగుతున్నా, నిమ్మకు నీరెత్తిన రీతిలో వ్యవహరించాయన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టం అమలుపై క్రమం తప్పకుండా సమీక్ష జరుగాల్సివుండగా 2013 తరువాత తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే వరకు రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నత, వారి హక్కులకు సంబంధించి ఎస్సీ, ఎస్టీల వేధింపుల నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి హైపవర్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరుగలేదన్నారు. ఈ సమీక్షాసమావేశం లో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున, విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, ముఖ్య కార్యదర్శి జి.జయలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండి జి.సృజన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు: చంద్రబాబు

**మంగళగిరి, జనవరి 20, ప్రభాతవార్త:** జీవో నెం.1 పై ప్రస్తుతం జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు చెప్పడం వైసీపీ ప్రభుత్వానికి చెంపపెట్టు. జీవో పై హైకోర్టులో విచారణ జరుగుతుండగానే సుప్రీంకోర్టుకు ఎందుకు వెళ్ళాల్సి వచ్చింది? సైకో తరహా నిర్ణయాలతో ఈ ప్రభుత్వం ప్రజల ధనాన్ని వృధా చేస్తుంది. జీవో నెం.1 ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీపీఐ తీసుకొచ్చిన జీవో నెం.1పై ఏపీ హైకోర్టు సస్పెన్షన్ ఆర్డర్స్ ఇవ్వగా, రాష్ట్రప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దీనిపై నేడు సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జీవో నెం.1పై తాము జోక్యం చేసుకోలేమని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. ఈ నేపథ్యంలో టిడిపి అధినేత చంద్రబాబు స్పందించారు. రాష్ట్రంలో రోడ్లపై సభలు, సమావేశాలు, రోడ్డు షోలకు సంబంధించిన అనుమతులపై ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం జీవో నెం1 తీసుకురాగా, ఈ అంశం వివాదాస్పదమైంది. దీనిపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హైకోర్టును ఆశ్రయించగా, జీవో నెం.1ను హైకోర్టు ఈనెల 23వరకు సస్పెండ్ చేసింది. అదే రోజున హైకోర్టులో తదుపరి విచారణ జరగనుంది. ఈలోపే ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టు మెట్లెక్కిందని శుక్రవారంసుప్రీంకోర్టునాటి తీర్పుతో అయిన రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరవాలని నారా చంద్ర బాబు నాయుడు అన్నారు.

# పదోన్నతి పొందిన 37 మంది డిప్యూటీ కలెక్టర్లకు పోస్టింగ్‌లు

>> మేడ్చెడ్డికి వైఎస్ఆర్ జిల్లా పిబిసి ఎస్‌డిసిగా, పి.రోహిణికి మదనపల్లె హెచ్‌ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఎస్‌డిసిగా, ఎం.శ్రీనివాసరావు వరరామచంద్రపురం యూనిట్-2 ఎస్‌డిసిగా, ఇ.జాన్‌రాజు రంపచోడవరం మొబైల్ కోర్టు ఎస్‌డిసిగా, జి.లక్ష్మీపతి వరరామచంద్రపురం యూనిట్-1 ఎస్‌డిసిగా, బి.వెంకటరమణ కూనవరం యూనిట్-2 ఎస్‌డిసిగా, జి.విక్టర్‌బాబు చింతూరు యూనిట్-2 ఎస్‌డిసిగా, ఎల్.జోషప్ ఏటపాక యూనిట్-2 ఎస్‌డిసిగా, డిఎస్ శాస్త్రి రంపచౌడవరం ట్రైబల్ వెల్ఫేర్ ఎస్‌డిసిగా, టి.చంద్రశేఖర్‌నాయుడు చిత్తూరు ఫారెస్ట్ షెటిల్‌మెంట్ ఆఫిసర్‌గా, కె.నాగేశ్వరరావు ఏలూరు ట్రైబల్ వెల్ఫేర్ ఎస్‌డిసిగా, వెంకటశివరామిరెడ్డి గుంటూరు కెఆర్‌ఆర్‌సి ఎస్‌డిసిగా, జి.విజయలక్ష్మి స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌లో ఎపిసి(ఎస్ఎస్ఎ)గా, జి.నాగప్రసన్నలక్ష్మి కర్నూల్ కెఆర్‌ఆర్‌సి డిప్యూటీ కలెక్టర్‌గా, పి.రామకృష్ణ అనంతపురం అమరావతి నేషనల్ హైవే ఎస్‌డిసిగా, వెంకటశివ నంద్యాల బిజి రైల్వే ఎస్‌డిసిగా, రాజారమేష్‌ప్రేమ్‌కుమార్ రాపూరు ఎస్‌డిసిగా, జి.మమ్మి ఒంగోలుజిల్లా కెఆర్‌ఆర్‌సి ఎస్‌డిసిగా, ఎం.శ్రీనివాసరావు ఏటపాక యూనిట్-1 ఎస్‌డిసిగా, ఎ.శ్రీరాములు పులిచింతల ప్రాజెక్టు ఎస్‌డిసిగా, వివిఎస్ లోకేశ్వరరావు ఒంగోలు ఫారెస్ట్ షటిల్‌మెంట్ ఆఫిసర్‌గా, చంద్రముని సూళ్లూరుపేట ఆర్‌డిఒగా, జె.మాధవి వైజాగ్ మహిళా శిశు సంక్షేమశాఖ ఎడిగా, కె.బాబ్జి విజయనగరం స్కిల్‌డెవలప్‌మెంట్ సిఇగా, ఎం.లావణ్య విజయనగరం మైనార్టీ వెల్ఫేర్ జిల్లా అధికారిగా, సుధారాణి విజయనగరం ఎస్‌సి కార్పొరేషన్ ఇడిగా, వి.మల్లికార్జునరెడ్డి వైఎస్ఆర్ జిల్లా ఫారెస్ట్ షటిల్‌మెంట్ ఆఫిసర్‌గా, వెంకటపతి వైఎస్ఆర్ జిల్లా జాతీయ రహదారుల బిసిగా ఎన్.రవిశంకర్‌రెడ్డి తెలుగుగంగ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ సిఏగా పోస్టింగ్‌లు ఇస్తూ చీఫ్ సెక్రటరి ఉత్తర్వులు జారీ చేశారు.

**ఆర్‌డిఒలకు బదిలీలు:** రాజంపేట ఆర్‌డిఒగా పనిచేసిన పి.కోదండరామిరెడ్డికి తిరుపతి జిఎన్ఎస్ఎస్ యూనిట్-1 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. అలాగే వెంకటరత్నసాయిబాబా సిసిఎల్ఎ అసిస్టెంట సెక్రటరిగా, వి.స్వామినాయుడు రాజమహేంద్రవరం టూరిజం ఆర్‌డిగా, ఎం.రామకృష్ణమూర్తి పౌరసరఫరాలశాఖ మంత్రి ఓఎస్‌డిగా, కె.రాజ్యలక్ష్మి మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారటి వైస్ ఛైర్మన్‌గా, వి.సుబ్బారావు విజయవాడ మౌలిక సదుపాయాలు పెట్టుబడుల విభాగం ఎస్‌డిసిగా, పి.రోహిని మదనపల్లె హెచ్‌ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఎస్‌డిసిగా, జి.మహేశ్వర్‌రావు ఎన్‌టిఆర్ జిల్లా ఎపిసిగా, ఎం.వెంకటేశ్వర్‌రావును జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. కె.వేదవల్లి రాజమహేంద్రవరం స్పెషల్ కలెక్టర్ పిఎగా, జి.శ్రీనుకుమార్ జిఎడిలో రిపోర్టు చేసుకోవాలని ఆదేశించారు. డి.భారతి కాకినాడ దేవాదాయశాఖలో ఎస్‌డిసిగా, డి.భాస్కర్‌నాయుడు తిరుపతి ప్రొటోకాల్ ఎస్‌డిసిగా, కె.రమేష్‌నాయుడు దేవాయ శాఖలో రెవెన్యూ విభాగంలో పెనుగంచిపోడు ఇఒగా, జివివి సత్యనారాయణ ఏలూరు జిల్లా కెఆర్‌ఆర్‌సిలో ఎస్‌డిసిగా, రజనీకుమారి గృహనిర్మాణశాఖలో ఎన్‌టిఆర్‌జిల్లా పిడిగా, కె.మాధురి జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. శ్రీలత వెలిగొండ ప్రాజెక్టు ఎస్‌డిసిగా, ఎస్.సరళవందనం పోలవరం స్పెషల్ కలెక్టర్‌గా, ఎవి రాంప్రసాద్ స్టెప్ సిఇఒగా నియమిస్తూ చీఫ్ సెక్రటరి ఉత్తర్వులు జారీ చేశారు.



శుక్రవారం జమ్మూలోని కతువా ప్రాంతానికి చేరిన రాహుల్ జోడో యాత్ర

# జమ్మూ చేరిన రాహుల్ యాత్ర

**శ్రీనగర్, జనవరి 20:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర శుక్రవారం జమ్మూలోని కతువా జిల్లాలో జరిగింది. రాహుల్ బృందం పంజాబ్ నుంచి జమ్మూలోకి గురువారమే ప్రవేశించింది. శుక్రవారం 125వ రోజున రాహుల్ యాత్ర షెడ్యూల్ ప్రకారం ఉదయం 7 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా.. తీవ్రమైన చలి, మంచు కారణంగా గంట ఆలస్యమైంది. కాసేపు నలుపురంగు రెయిన్ కోటు ధరించిన రాహుల్, ఆ తర్వాత దాన్ని తీసేసి సంప్రదాయిక టీ షర్ట్‌తోనే ముందుకు సాగారు. శుక్రవారం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం రాహుల్ యాత్ర కతువాలోని హాట్లీమోడ్ నుంచి జమ్మూలోని చద్వాల్ వరకు దాదాపు 23 కిలో మీటర్లమేర సాగాలి. రాహుల్‌తో పాటు యాత్రలో పాల్గొంటున్న ఆయన బృందం సభ్యులకు స్థానిక పోలీసులతోపాటు పారా మిలిటరీ బలగాలు భద్రత కల్పిస్తున్నాయి. రాహుల్‌కు జమ్మూలో ఘన స్వాగతం లభించింది. కతువా జిల్లా సరిహద్దులోని మధోపూర్(పంజాబ్) వద్ద వందలాదిమంది నృత్యాలు, పాటలతో రాహుల్‌కు స్వాగతం పలికారు. గతేడాది సెప్టెంబర్ 7న తమిళనాడులోని కన్యాకుమారిలో మొదలైన రాహుల్ పాదయాత్ర జనవరి 30న శ్రీనగర్‌లో జరిగే భారీ కార్యక్రమంతో ముగియనున్నది.

**ఇలాంటి పాదయాత్ర శంకరాచార్య తర్వాత రాహుల్‌దే : ఫరూఖ్ అబ్దుల్లా** :రాహుల్‌ను కలుసుకునేందుకు కాశ్మీర్ అగ్రనేతల్లో ఒకరైన నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూఖ్ అబ్దుల్లా లఖన్‌పూర్‌కు వెళ్లారు. అక్కడ జరిగిన ర్యాలీలో ఫరూఖ్ మాట్లాడుతూ రాహుల్‌ను అద్వైత సిద్ధాంతి శంకరాచార్యతో పోల్చారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు యాత్ర జరిపిన శంకరా చార్యుల తర్వాత..మళ్లీ అలాంటి యాత్ర జరిపిన తొలి వ్యక్తి రాహులేనని ఫరూఖ్ ప్రశంసించారు. 'శతాబ్దాల క్రితం శంకరాచార్యులవారు ఇక్కడకు వచ్చారు. అప్పట్లో రోడ్లు లేవు. ఇదంతా అడవి. నడుచుకుంటూ శంకరాచార్య ఇక్కడికి వచ్చారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్‌కు పాదయాత్రతో చేరుకున్న రెండోవ్యక్తి రాహుల్‌గాంధీ అని ఫరూఖ్ అన్నారు. భారత దేశాన్ని ఐక్యంగా ఉంచడమే రాహుల్ యాత్ర ఉద్దేశమని ఫరూఖ్ అన్నారు. 'భారత్‌లో విద్వేషం సృష్టిస్తున్నారు. మతాలనుఉసిగొలుపుతున్నారు. గాంధీ, రామ్ (రాముడు)కు చెందిన ఈ దేశంలో అందరం ఒక్కటే. ఈ యాత్ర ఇండియాను ఐక్యంగా ఉంచేందుకు జరుగుతున్న ప్రయత్నం. దీని శత్రువులు దేశానికీ, మానవత్వానికీ, ప్రజలకు కూడా శత్రువుల్లే అని ఫరూఖ్ అన్నారు.

## వారం - వర్జ్యం

21-1-2023 శనివారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం

పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి ఉత్తరాషాఢ

అమావాస్య రా.03-12; పూర్వాషాఢ ఉ.09-33

వర్జ్యం సా.05-00 ల 06-39

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

# ఈజిప్టు అధ్యక్షుడు ఎల్‌సిసీ

>> రోజు ఎల్‌సిసీ ప్రధానిమోడీతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఉపాధ్యక్షుడు థంకర్‌ను మర్యాద పూర్వకంగా కలుస్తారు. అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎల్‌సిసీ గౌరవార్థం విందు ఇస్తారు. జనవరి 26వ తేదీ గణతంత్రదినోత్సవ పేరేడ్‌లో ఆయన ముఖ్య అతిథిగా గౌరవ వందనం స్వీకరిస్తారు. ఎల్‌సిసితోపాటే 120 మంది సభ్యులున్న ప్రత్యేక దళం ఈసారి పేరేడ్‌లో పాల్గొంటున్నది. ఈ సందర్భంగానే రెండుదేశాల మధ్య కొన్ని ఒప్పందాలుకూడా జరగనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత్ ఈజిప్టు దేశాలమధ్య 75 ఏళ్లుగా కొనసాగుతున్న దౌత్యబంధాలకు నిదర్శనంగా ఒక తపాలాబిళ్లను కూడా విడుదలచేస్తారు. రెండు దేశాలమధ్య ఆర్థికసంబంధాలపై చర్చలుజరుగుతాయి. గోధుమ సరఫరాపైనా ప్రస్తావనకు రావచ్చు. భారత్ గత ఏడాది ఇజిప్టుకు 61వేల టన్నుల గోధుమలను మూడు విడతలుగా ఎగుమతిచేసింది. భారత్ గోధుమలపై నిషేధం ఎత్తివేసిన తర్వాత భారీ ఎత్తున సరఫరాలను పెంచింది. ఈజిప్టు వాస్తవానికి ఉక్రెయిన్, రష్యాల నుంచే దిగుమతి చేసుకుంటుంది. రెండుదేశాలమధ్య రక్షణ సంబంధాలు కూడా మెరుగ్గా ఉన్నాయి. మరోసారి మోడీ అధ్యక్షతన జరిగేభేటీలో వీటిపైనా చర్చలుజరుపుతారు. ఔతేజాస్, ఆకాశ్ హెలికాప్టర్ల కొనుగోలుకు సంబంధించి ఒప్పందాలు జరగవచ్చని అంచనా.

## తెలంగాణలో కొత్తగా 5 కరోనా కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి20:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో ఐదు పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,467పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4223మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,59,524మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,337మంది కోలుకోగా (99.51 శాతం) శుక్రవారం ముగ్గురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 19కు చేరింది. శుక్రవారం జిహెచ్‌ఎంసి పరిధిలో రెండు పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## వార్తాఫలం

**మేషం:** దేవాలయాలు సందర్శిస్తారు. ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**మిథునం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. ఆరోగ్య సమస్యలుంటాయి. గృహ ప్రాప్తి.

**కర్కాటకం:** అకారణంగా మనోవేదనకు లోనవుతారు. సహనంతో వ్యవహరించండి.

**సింహం:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. వ్యాపారులకు సామాన్యం.

**కన్య:** వివాదాలు మరింత జటిలం. స్త్రీలకు స్థిరాస్తులు లభిస్తాయి.

**తుల:** శుభ కార్యాలకు హాజరవుతారు. శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు.

**వృశ్చికం:** ఆకస్మిక ఖర్చులు వచ్చి పడతాయి. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** దూరపు బంధువుల ఆగమనం. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**మకరం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**కుంభం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మీనం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 67.27 కోట్లు

మరణాలు-67.40 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 145

మరణాలు -0

**తెలంగాణలో**

తాజా కేసులు- 5

మృతులు -0

# టిటిడి ధార్మిక సలహాదారుగా చాగంటి

**తిరుమల, జనవరి 20 ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మిక కార్యక్రమాల సలహాదారుగా ప్రముఖ ప్రవచనకర్త, పండితుడు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం తిరుపతి పద్మావతి విశ్రాంతి భవనంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధ్యక్షతన హెచ్‌డిపిపి, ఎస్వీబిసి కార్యనిర్వాహక కమిటీ సమావేశాల్లో నిర్ణయం తీసుకున్నారు. టిటిడి ధార్మిక కార్యక్రమాలను, హిందూ ధర్మప్రచార కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు, జనంలోకి తీసుకెళ్లేందుకు వీలుగా కోటేశ్వరరావు పేరును కమిటీ సూచించింది. గ్రామీణ యువత భాగస్వామ్యంతో మారుమూల గ్రామాల్లో హిందూ ధర్మ ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని, మరిన్ని కార్యక్రమాలను రూపొందించాలని నిర్ణయించారు. గ్రామస్థులకు భజన, కోలాటం కార్యక్రమాలు నిర్వహించేందుకు అవసరమైనసామాగ్రిని అందించేందుకు తీర్మానించారు. మానవాళి శ్రేయస్సు కోసం శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ యాగాలు, హోమాలు నిర్వహించేందుకు ప్రతిపాదించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తుల కోసం టిటిడి మూడు సంవత్సరాల నుంచి వివిధ పారాయణాలు నిర్వహిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా భక్తుల ఆదరణ ఉన్న ఎస్వీబిసిలో మరింత నాణ్యమైన ప్రత్యక్షప్రసారాలను అందించాలని, దేశం నలుమూలలతోబాటు విదేశాల నుంచి తిరుమలకు కాలినడకన, వాహనాల్లో వస్తున్న భక్తుల యాత్రానుభవాలను ఎస్వీబిసిలో ప్రసారం చేయాలని నిర్ణయించారు. టిటిడి అందిస్తున్న ప్రపంచస్థాయి వైద్యసౌకర్యాలను సాధారణ ప్రజలకు తెలిసేలా స్విమ్స్, బర్డ్, పద్మావతి చిన్నపిల్లల ఆస్పత్రి కార్యకలాపాలను ప్రసారం చేయాలని, పలు వ్యాధులకు సంబంధించిన వైద్య సలహాలను నిపుణులైన డాక్టర్లతో ఇప్పించి ఎస్వీబిసిలో ప్రసారం చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశాల్లో కార్యనిర్వాహక కమిటీల సభ్యులు మల్లీశ్వరి, రాములు, టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీబిసి ఛైర్మన్ సాయికృష్ణయాచేంద్ర, సిఇఒ షణ్ముఖ కుమార్, ధార్మిక ప్రాజెక్టుల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, టిటిడి పిఆర్ఓ డాక్టర్ తలారిరవి పాల్గొన్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:20/01/23

DAY - SINGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 349267
2nd Prize Rs.7000/- 89664
3rd Prize Rs.3500/-
20110 26721 26730 30803 44195
50924 72388 89016 93702 98055
4th Prize Rs.200/-
0765 2226 2633 3324 3761 4987 5368
5374 8202 9567
5th Prize Rs.100/-
0493 0777 3007 3056 3298 5137 7374
7841 8175 8392
6th Prize Rs.50/-
0200 2049 3554 4979 6319 8151 9049
0430 2119 3807 5042 6342 8190 9412
0453 2231 3950 5210 6365 8299 9483
0473 2251 4079 5276 6431 8365 9541
0480 2276 4123 5302 6793 8524 9606
0810 2460 4142 5361 6804 8595 9784
0860 2534 4143 5555 6959 8695 9810
0888 2564 4299 5585 7136 8832 9884
1050 2689 4445 5646 7170 8855 9909
1206 2765 4460 5879 7216 8868 9989
1291 2782 4544 5932 7220 8892
1408 2792 4567 6017 7278 8893
1490 3150 4725 6075 7367 8938
1491 3322 4765 6117 7946 8986
1751 3534 4964 6145 8132 9021

DAY - KUIL SERIES Dr No:170
1st Prize Rs.100000/- 885694
2nd Prize Rs.7000/- 64913
3rd Prize Rs.3500/-
19598 19964 29713 31409 47160
59092 75644 83543 88620 94491
4th Prize Rs.200/-
0667 1562 2927 3602 5437 6460 6974
7379 7554 9016
5th Prize Rs.100/-
0564 1107 2148 3888 5889 6278 6623
6746 8407 9857
6th Prize Rs.50/-
0043 2113 3323 5367 6578 7749 8991
0076 2330 3353 5497 6602 7862 9000
0268 2483 3530 5584 6606 7973 9011
0447 2500 3832 5610 6610 8127 9032
0774 2529 3861 5674 6913 8129 9095
1443 2653 4005 5770 6986 8391 9578
1469 2700 4039 5861 7009 8408 9636
1503 2713 4299 5882 7115 8453 9657
1573 2778 4437 5897 7139 8459 9792
1580 2912 4555 5910 7173 8578 9803
1581 2955 4642 5943 7284 8625
1596 2998 4796 5951 7336 8706
1666 3035 4816 6093 7365 8745
1709 3265 5011 6302 7479 8750
1854 3297 5232 6527 7746 8918

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:20/01/23

DAY - ROSA SERIES Dr No:170
1st Prize Rs.100000/- 294579
2nd Prize Rs.7000/- 47936
3rd Prize Rs.3500/-
24946 26978 32170 40355 44032
60269 66221 80986 93441 94027
4th Prize Rs.200/-
0316 1018 1625 4063 4954 5267 6345
7781 9266 9688
5th Prize Rs.100/-
2620 3038 3737 7025 8027 8178 8218
8418 8813 9947
6th Prize Rs.50/-
0063 1614 2953 3869 5223 7073 8479
0102 1727 3096 3895 5254 7110 8681
0220 1834 3184 3982 5273 7117 8942
0254 1860 3218 4104 5308 7309 9029
0507 1961 3260 4124 5405 7323 9237
0719 2016 3321 4162 5770 7448 9336
0933 2248 3401 4376 5866 7565 9376
1019 2263 3495 4476 6106 7566 9494
1058 2399 3496 4479 6287 7631 9721
1070 2412 3553 4618 6325 7831 9805
1188 2428 3595 4621 6642 8017
1268 2838 3640 4628 6746 8019
1306 2907 3719 4765 6845 8078
1472 2926 3857 4790 7055 8123
1504 2938 3862 5153 7060 8381

DAY - DEAR SERIES Dr No:170
1st Prize Rs.100000/- 145738
2nd Prize Rs.7000/- 68356
3rd Prize Rs.3500/-
07823 26196 32993 55890 69965
75556 86249 88136 94364 97676
4th Prize Rs.200/-
0380 2943 3543 4556 4876 4997 4998
5625 8816 9409
5th Prize Rs.100/-
2747 2908 3141 5003 6020 6132 6383
6603 7253 7267
6th Prize Rs.50/-
0106 1458 2604 3892 5394 6849 8072
0123 1480 2608 4137 5462 6925 8084
0246 1597 2682 4244 5492 6980 8631
0297 1600 2699 4378 5495 7035 8695
0335 1816 2914 4472 5520 7041 8949
0348 1827 2970 4637 5582 7502 9088
0354 1850 3139 4639 5634 7507 9099
0484 1867 3182 4749 5801 7664 9263
0563 2086 3216 4874 5900 7759 9392
0700 2237 3419 4898 5955 7781 9527
0997 2292 3461 5086 6224 7818
1032 2403 3588 5211 6341 7862
1043 2422 3684 5314 6360 7879
1253 2471 3821 5380 6414 7961
1376 2535 3839 5392 6557 8070

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:20/01/23

DAY - THANGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 498643
2nd Prize Rs.7000/- 67220
3rd Prize Rs.3500/-
10549 19561 20660 21551 32985
33616 48157 79286 79757 98486
4th Prize Rs.200/-
1228 2042 2158 2533 3781 4279 5641
6353 7114 7974
5th Prize Rs.100/-
0043 1227 1469 2702 3529 5633 6939
7033 8179 8514
6th Prize Rs.50/-
0017 1761 3757 4865 6020 7440 9069
0040 1890 3816 5019 6150 7593 9098
0294 2096 4020 5035 6235 7725 9101
0593 2185 4232 5092 6274 8002 9181
0733 2505 4314 5128 6433 8083 9287
0845 2542 4388 5136 6582 8142 9341
0880 2683 4446 5248 6631 8322 9406
1054 2909 4472 5269 6658 8406 9533
1093 3168 4473 5384 6677 8555 9624
1194 3280 4505 5412 6822 8698 9673
1397 3288 4506 5638 6830 8699
1629 3526 4560 5770 6935 8725
1711 3569 4585 5783 7098 8817
1720 3633 4633 5855 7206 8982
1745 3654 4700 5959 7281 9053

DAY - VAIRAM SERIES Dr No:29
1st Prize Rs.50000/- 256325
2nd Prize Rs.7000/- 12660
3rd Prize Rs.3500/-
06909 09842 19376 34020 36894
42086 45131 87731 89095 95501
4th Prize Rs.200/-
0657 1857 2968 3099 3408 5253 5442
5581 6293 9936
5th Prize Rs.100/-
0154 0800 1325 2065 4189 8049 8178
8362 9906 9975
6th Prize Rs.50/-
0001 1773 3024 4695 6475 7504 8888
0215 2030 3061 4749 6500 7701 8894
0548 2079 3086 5154 6528 7704 9158
0626 2127 3093 5275 6709 7722 9165
0713 2176 3215 5322 6762 7749 9482
0862 2224 3375 5451 6791 7912 9494
0946 2257 3499 5468 7021 7943 9559
1090 2355 3623 5553 7044 7991 9656
1179 2362 3792 5573 7046 8139 9682
1345 2465 3824 5599 7067 8229 9803
1404 2815 4005 5725 7078 8274
1499 2914 4159 5852 7234 8288
1502 2966 4192 6214 7235 8440
1549 2977 4348 6369 7358 8758
1677 3020 4591 6433 7466 8804

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:20/01/23

DAY - NALLANERAM SERIES Dr No:170
1st Prize Rs.50000/- 352143
2nd Prize Rs.7000/- 09527
3rd Prize Rs.3500/-
06322 18231 27028 28100 31610
45147 52726 55970 65467 91788
4th Prize Rs.200/-
0616 0620 0984 1759 2247 4563 6163
7583 9569 9946
5th Prize Rs.100/-
0179 0591 0901 2606 2854 3371 7416
7551 8358 8383
6th Prize Rs.50/-
0147 1756 3645 5194 6330 7554 8842
0149 1867 3869 5197 6367 7690 9172
0229 1910 3887 5291 6397 7715 9347
0277 1936 3910 5373 6457 7779 9467
0292 2116 3954 5384 6458 7977 9529
0321 2237 4037 5436 6475 8019 9550
0691 2243 4041 5669 6481 8050 9560
0729 2525 4045 5840 6493 8151 9862
0792 2617 4392 5850 6613 8407 9900
1272 2685 4568 5956 6614 8491 9913
1306 2716 4855 6174 6968 8700
1319 2988 4911 6176 7115 8765
1446 3145 4975 6227 7166 8782
1598 3302 4992 6233 7327 8811
1631 3436 5070 6285 7399 8832

DAY - MANI SERIES Dr No:29
1st Prize Rs.50000/- 593450
2nd Prize Rs.7000/- 16332
3rd Prize Rs.3500/-
30370 38607 45102 49101 64445
67047 76820 79150 80006 85353
4th Prize Rs.200/-
0004 0236 1708 1795 2347 4494 4512
6626 6868 8064
5th Prize Rs.100/-
0009 4572 4686 4900 5157 5250 6016
6576 9063 9778
6th Prize Rs.50/-
0031 1588 3077 4528 6229 7542 9311
0207 1712 3083 4535 6267 7582 9344
0493 1859 3153 4712 6288 7766 9444
0506 1895 3209 4742 6680 8103 9482
0524 2074 3315 4877 6682 8340 9550
0751 2138 3385 5204 6777 8512 9695
0775 2344 3435 5280 6816 8549 9871
0848 2677 3660 5333 6819 8557 9953
0855 2786 3984 5565 6896 8567 9971
1036 2833 4016 5630 6997 8570 9980
1058 2870 4202 5671 7067 8657
1082 2937 4381 5894 7094 8736
1144 2944 4407 5903 7137 8920
1255 3023 4477 6021 7337 8952
1330 3060 4508 6182 7370 9257

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:20/01/23

DAY - KUMARAN SERIES Dr No:170
1st Prize Rs.50000/- 736721
2nd Prize Rs.7000/- 34602
3rd Prize Rs.3500/-
10969 36169 51500 55461 57814
65726 74235 88212 93730 94187
4th Prize Rs.200/-
0018 0974 1727 2274 2281 3565 4841
6709 6957 9902
5th Prize Rs.100/-
0606 2493 4244 5476 6704 8513 9058
9148 9635 9740
6th Prize Rs.50/-
0008 1751 3923 5553 6996 8690 9507
0169 1927 3940 5605 7146 8702 9536
0191 1981 4086 5698 7219 8813 9589
0213 2445 4107 5737 7376 8840 9606
0595 2635 4125 6017 7384 8898 9697
0613 2840 4294 6181 7465 8912 9769
0645 3163 4354 6279 7718 9083 9808
1043 3243 4553 6402 7790 9091 9816
1056 3397 4785 6475 8188 9134 9864
1292 3427 4859 6480 8335 9296 9873
1346 3475 4907 6646 8339 9338
1354 3497 5198 6674 8443 9377
1467 3544 5270 6875 8495 9475
1591 3808 5344 6990 8659 9482
1726 3912 5469 6992 8682 9484

DAY - VISHNU SERIES Dr No:170
1st Prize Rs.50000/- 635642
2nd Prize Rs.7000/- 62189
3rd Prize Rs.3500/-
04441 15301 31477 38229 38717
50539 74613 75810 78987 87324
4th Prize Rs.200/-
0450 1028 2096 4164 4222 4874 6703
6774 7316 8216
5th Prize Rs.100/-
1151 2490 2761 2991 5753 6629 7622
7791 8355 9743
6th Prize Rs.50/-
0000 1666 3766 5413 6939 7941 9192
0062 1945 3897 5414 7017 8073 9228
0275 2090 3985 5636 7020 8076 9229
0313 2221 4024 5774 7149 8082 9295
0478 2500 4070 5898 7331 8214 9305
0592 2543 4208 6094 7363 8296 9440
0644 2617 4304 6114 7418 8322 9528
0687 3035 4321 6527 7433 8492 9746
0925 3124 4328 6549 7593 8528 9911
1082 3275 4519 6621 7605 8856 9964
1155 3358 4640 6641 7635 8945
1351 3664 4745 6752 7668 8956
1357 3714 4907 6853 7684 9079
1562 3720 5098 6886 7828 9163
1588 3765 5312 6892 7867 9164

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:20/01/23

SWARNALAXMI SERIES Dr No:170
1st Prize Rs.50000/- 965633
2nd Prize Rs.7000/- 54732
3rd Prize Rs.3500/-
19736 21824 32121 32545 43719
54315 65167 76432 87626 98318
4th Prize Rs.200/-
0088 1507 2321 2930 4448 6373 6618
6727 7924 9946
5th Prize Rs.100/-
0061 0862 3463 3591 4964 5985 6092
8205 8731 9178
6th Prize Rs.50/-
0137 1414 3035 4620 6207 7254 9062
0256 1534 3074 4958 6240 7332 9130
0275 1600 3095 4972 6298 7392 9344
0323 1637 3145 5068 6443 7531 9465
0428 2006 3298 5184 6526 7653 9498
0517 2337 3388 5273 6532 7747 9505
0613 2486 3573 5316 6559 7788 9559
0984 2515 3608 5394 6689 7834 9632
1077 2638 3624 5472 6707 7852 9866
1096 2661 3714 5526 6748 8212 9938
1105 2763 3783 5546 6751 8754
1121 2765 3786 5905 6847 8874
1161 2884 3798 5925 6990 8883
1224 2952 4213 5971 7012 8987
1375 3021 4331 6198 7248 9019

DAY - LION SERIES Dr No:29
1st Prize Rs.50000/- 831712
2nd Prize Rs.7000/- 75132
3rd Prize Rs.3500/-
18264 18803 29819 31221 42524
53881 64571 75633 86522 86937
4th Prize Rs.200/-
1437 1525 2661 3101 5268 5336 5724
6357 7309 8972
5th Prize Rs.100/-
0330 0769 1425 2195 4345 4372 6103
6104 6787 8084
6th Prize Rs.50/-
0009 1955 3311 4692 5981 7396 9186
0212 1974 3368 4717 6080 7928 9242
0242 2144 3381 4761 6114 7935 9298
0433 2249 3577 4933 6187 7990 9427
0537 2335 3579 4968 6448 8081 9442
0927 2402 3593 5022 6528 8247 9452
1060 2498 3717 5144 6539 8270 9586
1447 2519 3778 5327 6644 8389 9733
1548 2562 3927 5396 6679 8496 9785
1610 2582 4269 5681 6706 8582 9896
1669 2712 4310 5713 6886 8692
1675 2818 4396 5793 7003 8772
1799 2998 4444 5804 7073 8872
1845 3249 4643 5937 7108 9038
1915 3305 4687 5951 7169 9132

# అన్ని శాఖలు సమన్వయంతో గృహనిర్మాణాలను పూర్తి చేయాలి

### నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు: కలెక్టర్ వెంకటరమణారెడ్డి

**శ్రీకాళహస్తి,జనవరి 20 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదల గూడు సదుపాయం కల్పనకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని గృహానిర్మాణాలను పూర్తి చేసి నిరుపేదల కలలను సాకారం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ శ్రీకాళహస్తిలోని ఆర్‌డిఓ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన నవరత్నాలతో పేదలకు అభ్యున్నతి కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసారన్నారు. ప్రభుత్వం పేదలందరికి ఇళ్లు అందించాలనే లక్ష్యంతో బృహత్తర పథకంలో ఇళ్లు నిర్మించాలన్న ఆలోచనలతో ప్రారంభించారన్నారు. ఈ లక్ష్య సాధనలో తహాశీల్దార్లు, ఎంపిడిఓలు లే అవుట్ల వారిగా బాధ్యతలు పంచుకొని హౌసింగ్ అధికారులతో సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

**నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదల కలల సాకారం కార్యక్రమాలను జవాబుదారి తనంతో క్రమశిక్షణతో నిర్వహించాలని విధినిర్వహాణలో నిర్లక్ష్యం వహిస్తే ఊపేక్షించేది లేదని చర్యలు తప్పవని ఇంటికి వెళ్ళక తప్పదని హెచ్చరించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఇళ్లనిర్మాణాలకు సంబందించిన బిల్లులు చెల్లింపులకు సంబందించి అప్‌లోడ్ చేయక చెల్లింపులు చేయక నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మౌళిక సదుపాయాలతో ఇంటింటికి తాగునీటి సౌకర్యం, విద్యుత్,అంతర్గత రోడ్లును ఏర్పాటు చేయాలన్నారు.

**ఉగాది నాటికి సామూహిక గృహా ప్రవేశాలు జరగాలి:** తెలుగుసంవత్సరాది ఉగాది నాటికి సామూహిక గృహా ప్రవేశాలు జరగాలి. ఇందుకు సంబందించి లక్ష్యాలను అందిపుచ్చుకోవాలని ఆదేశించారు. ఇందుకు వీడియో కాన్ఫరెన్సు అనంతరం తహాశీల్దార్లు, ఎంపిడిఓలు సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి లే అవుట్ల ఇన్‌చార్జిలతో లబ్దిదారుల వారీగా లక్ష్యాల వారిగా ఉత్తర్వులు జారి చేసి ప్రతులను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. ప్రణాళికా బద్దంగా పని చేయాలని కలెక్టరేట్ నుంచి పనుల ప్రగతిని సమీక్షిస్తామన్నారు. ఎక్కడైతే సిమెంటు కడ్డీలు, వాకిళ్లు, లోగోలు తదితర సామగ్రి సిద్దం ఉన్న వాటిని లబ్దిదారులు చైతన్య పరచి వాటి జాబితాసిద్దం చేసి నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్‌ఎల్‌ఆర్‌సి స్థాయి నుంచి పూర్తి స్థాయికి స్టేజ్ కనర్వషన్ కావటానికి ముందస్తు అవగాహన చేసుకొని లక్ష్యాలను నిర్ణయించుకొని అదికారులు ఉదయమే లబ్దిదారులను చైతన్య పరచి పురోగతి సాధించేలా చర్యలు ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా ప్రారంభం కాని ఇళ్ళను వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని గోడస్థాయి,పై కప్పు స్థాయి నుంచి పూర్తి స్థాయికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. రోజు వారిగా ఆర్‌సి నుంచి ఇంటి నిర్మాణాలు పూర్తి చేయుటకు 194లక్ష్యంగా సంబంధిత మండలాలు మున్సిపాలిటిలు సాధించాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. పురోగతి చూపని అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహనిర్మాణ శాఖ ఇన్‌చార్జి శ్రీనివాస ప్రసాద్, ఇఇ చంద్రశేఖర్‌రావు, శేషగిరి, ఆర్‌డిఓ రామారావు, ఇతర ఆర్‌డిఓలు అన్ని మండలాల తహాశీల్దార్లు, ఎంపిడిఓలు మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ అధికారులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష జరుపుతున్న జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి

# సిఎం జగన్‌ను కలిసిన సిపిఎం మాజీ ఎంఎల్ఏ పాటూరి రామయ్య



**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** నిస్వార్ధపర రాజకీయ నేతల స్ఫూర్తితోనే తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమం,అభివృద్ధిదిశగా సాగుతుందని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నారు. ఏపీలో పూర్వపు నిడుమోలు నియోజకవర్గం ఎంఎల్ఏగా పనిచేసిన సీపీఎం సీనియర్ నేత పాటూరి రామయ్య శుక్రవారం ముఖ్యమంత్రి జగన్‌ను ఆయన నివాస గృహాంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయనను జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ప్రజల కోసం జీవితాన్ని నిస్వార్ధంగా త్యాగం చేసిన రామయ్యలాంటి నేత తన ఇంటికి రావడం సంతోషమని సీఎం జగన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించినట్లు సమాచారం. రాజశేఖరరెడ్డి కమిట్‌మెంట్‌తో నడిచిన వ్యక్తి అని సైద్దాంతికంగా తాము ఆయన రాజకీయ విధానాలతో మాత్రమే విభేదించామని ఈ సందర్భంగా రామయ్య వ్యాఖ్యానించారు. ఆయన కుమారుడి ప్రతికూలతను సైతం అధికమిస్తూ జగన్ తను నమ్మిన సిద్దాంతాలకనుగుణంగా పని చేయడం సంతోషంగా ఉందని సీఎం జగన్‌తో అన్నట్లు సమాచారం. వ్యక్తిగతంగా తమకు ఇది మురిసిపోయే కలయికన్నారు. ప్రజాభ్యున్నతికి, అనేక సామాజికంశాలకు సంబంధించి జగన్ అనుసరించాల్సిన విషయాలను నిక్కచ్చిగా ఆయనకు పాటూరి వివరించారంటున్నారు. జగన్ చాలా సౌహార్ధతతో రామయ్య మాటలు విన్నట్లు చెబు తున్నారు. మరింత పారదర్శకంగా తమ పరిపాలన ఉంటుందని జగన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ప్రతి అంశాన్ని తాము ప్రజల ముందు పారదర్శకంగా వ్యవహరిస్తున్నట్లు సీఎం తెలిపారు. తమ ప్రభుత్వం నిబద్దతో పనిచేసిన రామయ్య వంటి నిస్వార్ధ నేతలకు గౌరవం ఇస్తుందని, వారి సూచనలు, సలహాలు స్వీకరిస్తోందని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.



జెడ్డంగి గ్రామసభలో వివరాలను తెలుసుకుంటున్న సబ్‌కలెక్టర్ శుభం బన్సల్

## జాతీయ రహదారి భూసేకరణలో 2013సం. ప్రకారం పరిహారం: సబ్‌కలెక్టర్ శుభం బన్సల్

**రాజవొమ్మంగి, జనవరి 20, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐపోలవరం నుండి రాజవొమ్మంగి మండలం శివారు వరకూ 516ఈ జాతీయ రహదారి భూసేకరణలో 2013సం. సెక్షన్ 26 ప్రకారం భూములకు పరిహారం ఆధారాలు ఉంటే ఇవ్వడం జరుగుతుందని రంపచోడవరం సబ్‌కలెక్టర్ శుభంబన్సల్ అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి మండలం జెడ్డంగి సచివాలయంలో జాతీయ రహదారి నిర్మాణ పనులల్లో జెడ్డంగి, మర్రిపాలెం గ్రామాలకు చెందిన ఇళ్ళు, భూములు నష్టపోతున్న వారితో పరిహార అభ్యంతరాలపై సమావేశం జరిగింది. ఈసందర్భంగా సభలో సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ 620 ఎకరాల భూమి రహదారి నిర్మాణంలో అవసరమని గుర్తించామన్నారు. ప్రస్తుతం 120 ఎకరాల భూమి కోసం మాత్రమే నాలుగు మండలాల్లో గ్రామసభలను నిర్వహిస్తున్నామని సభలో వెల్లడించారు. భూసేకరణలో అభ్యంతరాలు ఉంటే తెలుపాలని, ఆధారాలు లేకుండా పరిహారం ఇవ్వబడదని అన్నారు. 28 రైతులుతో నష్టపరిహారంపై సబ్‌కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా 500 ఎకరాలపై 3ఏ అనుమతులు వచ్చిన తరువాత 3డి పబ్లికేషన్ జరుగుతుందన్నారు. అప్పుడు ఇదే తరహాలో గ్రామసభలను పెడతామన్నారు. వట్టిగడ్డ సచివాలయం వద్ద కూడా గ్రామసభ జరిగింది. ఈకార్యక్రమంలో అల్లూరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్‌శ్రీవాస్తవా, మండల తహాశీల్ధారు వై.వి. సుబ్రమణ్యాచారి, అల్లు సత్యనారాయణ, రంపచోడవరం డిప్యూటీ తహాశీల్ధారు శ్రీధర్, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, ఆగూరి శుభలక్ష్మి, యంపిటిసి ఆవుగడ్డ నిర్మలాదేవి, తంటికొండ ఉపసర్పంచ్ పల్లి వెంకటరమణ విఆర్వోలు సీతారపు నానాజీ, నాగేశ్వరరావు, మహాలక్ష్మి, సర్వేయర్లు అప్పన్నరెడ్డి, రాంబాబు, రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆదాపై దృష్టి

### సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు దిశగా టిటిడి !

### శేషాచలంలో ధర్మగిరిపై సౌరవిద్యుత్ ఉత్పత్తికి ఆలోచన



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం నిత్యావసరాలుగా పలు రకాలుగా వినియోగిస్తున్న విద్యుత్ ఆదా చేపట్టే దిశగా కార్యాచరణ రూపొందిస్తోంది. ఇందుకు అనుగుణంగా పవన్‌విద్యుత్‌పైనేగాక సౌం విద్యుత్(సోలార్ పవర్)ఉత్పత్తిపై కూడా ఆలోచన చేస్తోంది. ఐదు మెగావాట్ల విద్యుత్ వరకు ఉత్పత్తిచేసే దిశగా శేషాచలంకొండల్లోని తిరుమల ధర్మగిరిపై సౌరవిద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఏడాది క్రిందటే తిరుమల తిరుపతి దేవస్థానం సోలార్‌పవర్ ఉత్పత్తిపై కార్యాచరణ మొదలుపెట్టింది. సోలార్ పవర్‌ప్లాంట్లను నిర్మించే దిశగా టిటిడి చర్యలు చేపట్టేందుకు ఆలోచనలు మొదలుపెట్టింది. ఈ ప్రాజెక్టులకు అవసరమైన స్థలాన్ని కూడా టిటిడి సమకూర్చనుంది. సోలార్‌పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తే 25ఏళ్ళ వరకు విద్యుత్ అవసరాలను గ్రీన్ ఎనర్జీ ద్వారా తీర్చాలని టిటిడి నిర్ణయం. ఎన్‌విఎన్ ఒప్పందంతో ఈ ప్రాజెక్టు ద్వారా సోలార్‌ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను టిటిడినే కొనుగోలు చేసే దిశగా ఆమోదించింది. ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమలకొండపై కాకులకొండ ప్రాంతంలో పవనవిద్యుత్ ఉత్పత్తి చేసుకొంటోంది. తాజాగా టిటిడిలో విద్యుత్ ఆదా చేయాలని, అందుకు చర్యలు చేపట్టాలని ఇఓ ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యుత్ ఆదాచర్యల్లో భాగంగా అన్ని విభాగాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నూతన పరికరాల ఏర్పాటు, ఎపిఎస్ఇసిఎం సంస్థ ఎస్కో తరహాలో టిటిడిలోని తాగునీటిపంపింగ్ స్టేషన్‌లలో వున్న వంద మోటార్లను తొలగించి కొత్తవి ఏర్పాటుచేయనున్నారు. అలాగే ఎయిర్‌కండిషనర్లు, సీలింగ్ ఫ్యాన్లు కూడ మార్చాల్సిన అవసరాన్ని గుర్తించారు. దీనివల్ల ఏటా టిటిడికి సుమారు 4.5కోట్ల రూపాయల వరకు విద్యుత్ ద్వారా ఆదా కానుందనేది సమాచారం. విద్యుత్ ఆదాలో తొలుత తిరుమలలోని శ్రీవారి ఆలయం, విద్యుత్ విభాగంలోని అతిధిగృహాలు, కాటేజీలు, తాగునీటి మోటార్లు, విభాగాల కార్యాలయాలు విజయవంతమైతే ఆ తరువాత రెండోదశలో విద్యాసంస్థలు పరిధిలోని టిటిడి కళాశాలలు, పాఠశాలల్లో అమలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం టిటిడి మళ్ళీ సోలార్ విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు దిశగా కూడా ఆలోచన చేస్తోంది. అంతేగాక నెడ్‌క్యాప్ సంస్థ ఆధ్వర్యంలో టిటిడిలో అన్నప్రసాదాల తయారీకి సోలార్ సిస్టమ్ కుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టే దిశగా అడుగులేస్తున్నారు. ఈ విధానం ద్వారా వంటగ్యాస్ ఆదా చేసేవీలు కలుగుతుందనేది టిటిడి అధికారుల ఆలోచన.



## షార్‌లో ప్రశాంత వాతావరణంపై ఉన్నతాధికారుల దృష్టి

**శ్రీహరికోట (తడ), జనవరి 20 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో మళ్ళీ ప్రశాంత వాతావరణం కోసం ఉన్నత స్థాయి అధికారులు దృష్టి పెట్టారు. ఇటీవల జరిగిన వరుస ఆత్మహత్యలపై కేంద్ర పారిశ్రామిక భద్రత బలగాల ఉన్నతాధికారులు పూర్తి దృష్టి కేంద్రీకరించినట్లు తెలిసింది. సిఐఎస్ఎఫ్ ఐజి అంజనీసిన్హా, డిఐజి సంతోష్‌కుమార్ తుకారామ్, షార్ కమాండెంట్ రేఖా నంబియార్ తదితరులు సమావేశమయ్యారు. షార్‌లోనే ఉన్నతాధికారులు ఉంటూ సిఐఎస్ఎఫ్ సిబ్బందితోఎప్పటికప్పుడు మాట్లాడుతున్నట్లు సమాచారం. వ్యక్తిగత ఇబ్బందులోనే వరుస ఆత్మ హత్యలు జరిగినట్లు ఒక నిర్ధారణకు వచ్చినప్పటికీ వారి సమస్యలపై కూడా ఉన్నతస్థాయిలో విచా రిస్తున్నట్లు తెలిసింది. ఇటు తిరుపతి జిల్లా పోలీసు ఉన్నతాధికారులు సైతం ఈ కేసులను త్వరితగతిన దర్యాప్తు ముగించాలని చూస్తున్నారు. ఇదిలావుంటే షార్‌లో జరిగిన వరుస సంఘటనలు భద్రతకుగాని, భవిష్యత్ ప్రయోగాలపైగాని ఎటువంటి ప్రభావం చూపబోదని ఇస్రో అధికారులు అంటున్నారు. ఇవి వరుసగా జరగడంతో సమీపగ్రామాల్లో మాత్రం వివిధ కోణాలపై చర్చోపచర్చలు సాగుతున్నాయి.

# నిద్ర మత్తులోనే మృత్యు ఒడిలోకి

### తిరుమల దర్శనానికి వెళ్లి తిరిగి వస్తూ అనంతలోకాలకు..

**చాపాడు, జనవరి 20 ప్రభాతవార్త :** ప్రొద్దుటూరు-మైదుకూరు ప్రధాన రహదారి దిలిప్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ దగ్గర ఆగి ఉన్న లారీని టెంపో వాహనం ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాలకు వెళ్తే ప్రొద్దుటూరు వైఎమ్మార్ కాలనీకి చెందిన భక్తులు ఈ నెల 18వ తేదీ తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం ప్రొద్దుటూరు నుండి బయలుదేరి వెళ్ళారు. దర్శనానంతరం శ్రీకాళహస్తితో పాటు పలు దేవస్థానాలు దర్శించుకొని గురువారం తమ స్వస్థలాలకు బయలుదేరేందుకు అద్దెకు తీసుకున్న టెంపో వాహనంలో ప్రొద్దుటూరుకు బయలుదేరారు. శుక్రవారం తెల్లవరుజామున రెండు గంటల సమయంలో చాపాడు ప్రధాన రహదారి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ దగ్గర బొగ్గులోడుతో ఆగి ఉన్న లారీని టెంపో వాహనం ఢీకొనడంతో అందులోని కుడుముల ఓబులమ్మ, కుడుముల రామలక్ష్మతో పాటు అనూషాలు ప్రమాద స్థలంలోనే మృతి చెందారు. అందులో మిగిలిన ఎనిమిది మంది భక్తులకు గాయాలుకాగా ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇందులో రామ కృష్ణారెడ్డి పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. జరిగిన సంఘటనపై చాపాడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రతి గ్రామంలో నెలకొకమారు 'రచ్చబండ'

### ప్రజలతో సత్సంబంధాలు, నేరాల అదుపు: ఎస్‌పి పరమేశ్వరరెడ్డి సమీక్ష




**శ్రీకాళహస్తి,జనవరి 20 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రతి గ్రామంలో నెలకొక మారు తప్పనిసరిగా తమ పరిధిలోని ఏదో ఒక గ్రామంలో సిఐలు నాలుగో వంతు గ్రామాల్లో 'రచ్చబండ కార్యక్రమాలు' నిర్వహించి ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తిరుపతిజిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం విన్నూత్నంగా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి జిల్లా సమీక్షా సమావేశాన్ని పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలోని ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. పోలీసులు ప్రజలకు దగ్గరవ్వాలని సూచించారు. డివైయస్‌పి స్థాయిలో తమ పరిధిలోని పది గ్రామాల్లో రచ్చ బండ కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజల్లో నేర పరివర్తన మార్పు వచ్చేలా నేరాల శాతాన్ని తగ్గించాలని సూచించారు. పోలీసులంటే ప్రజలకు భయం ఉండరాదు. చొరవ ఉండాలన్నారు. ఎక్కడ ఏ నేరం జరిగినా ప్రజలు పోలీసులకు జంకులేకుండా సమా చారం ఇచ్చేవిధంగా వారికి అవగాహన కలి గించాలని పరమేశ్వరరెడ్డి సూచించారు. రచ్చబండను సాయంత్రం 5నుంచి 7గంటల వరకు నిర్వహిం చాలని ఆదేశించారు.

**ఇష్టపడి పని చేస్తే కఠిన సమస్యలను ఎదుర్కొనవచ్చు:** విధి నిర్వహాణలో ఇష్టపడి పని చేస్తే ఎంత కఠినమైన పరీక్షను అయినా సులభంగా ఎదర్కొనవచ్చునన్నారు. పోలీసులు ప్రజలకు జవాబుదారితనంతో వ్యవహారించాలని సూచించారు. పోలీసులు జవాబుదారిగా ఉండాలనే అంశాన్ని మరవరాదన్నారు. పోలీసు స్టేషన్‌లో పని భారం ఎంత ఉన్నా స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదును ప్రారంభ దశలోనే పరిష్కరించాలని తద్వారా తీవ్ర నేరాలు జరగకుండా అరికట్టవచ్చునని సూచించారు. గంజాయి రవాణపై ప్రత్యేక దృష్టి సారించి ఎండిపియస్, కేసులను డివైయస్‌పి స్థాయి అధికారి పర్య వేక్షించాలన్నారు. విలేజ్ పోలీసు ఆఫీసర్ల వ్యవస్థను ప్రతి ఒక పోలీసు స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసి సరిగ్గా అమలుజరిగే విధానాన్ని పర్యవేక్షించే బాధ్యతను డివైయస్‌పిలతీసుకోవాలన్నారు. దిశ యాప్‌పై మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. సమా వేశంలో అడిషనల్ ఎస్‌పిలు వెంకటరావు, శాంతి భద్రత అడ్మిన్ కులశేఖర్, నేర విభాగం అడ్మిన్ విమల కుమారి, జిల్లాలోని డివైయస్‌పిలు, సిఐలు, ఎస్ఐలు హాజరయ్యారు.

## ఎస్వీబిసి ట్రస్టుకు రూ.12లక్షలు విరాళాలు

**తిరుమల,జనవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వర భక్తిచానెల్ ట్రస్ట్‌కు 12 లక్షలు రూపాయలు విరాళాలుగా అందాయి. శుక్రవారం పద్మావతి విశ్రాంతి గృహంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డిలను దాతలు బెంగుళూరుకు చెందిన కెసి రెడ్డి, సరోజమ్మ వెల్ఫేర్ ఫౌండేషన్ తరపున ఎస్వీబిసి బోర్డు సభ్యురాలు వసంత కవిత 2లక్షల రూపాయలు డిడిలను, హైదరాబాద్‌కు చెందిన ఈవిఎస్‌ఆర్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరపున ప్రతినిధి రాఘవేంద్ర 10,00,116లక్షలు రూపాయలు డిడిలను అందజేశారు.





### ప్రత్యేకగ్రీన్‌ఛానల్ కారిడార్ ద్వారా

# విశాఖనుంచి తిరుపతికి గుండె

### పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో అరుదైన ఆపరేషన్

**తిరుపతినగరం,జనవరి 20ప్రభాతవార్త:** విశాఖపట్నం నుంచి తిరుపతి రేణిగుంట విమానాశ్రయంకు, అక్కడ నుంచి గ్రీన్ ఛానల్‌కారిడార్ రూట్‌లో తిరుపతి పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రికి గుండెను విజయవంతంగా చేర్చారు. తిరుపతి పద్మావతి హార్ట్‌ఆస్పత్రిలో శుక్రవారం చిన్నపిల్లవాడికి అరుదైన ఆపరేషన్ ను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. అన్నమయ్యజిల్లా చిట్వేలుకు చెందిన నర్సయ్య, రాధమ్మ కుమారుడు విశ్వేశ్వరయ్య(15)గుండె వ్యాధితో బాధపడుతున్నాడు. ఇతనిని తల్లి దండ్రులు తిరుపతిలోని టిటిడి ఆధీనంలో ఉన్న పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రిలో చేర్చారు. ఇక్కడి వైద్యులు తొలిసారిగా అరుదైన ఆపరేషన్‌కు ఉపక్రమించారు. ఇందుకోసం విశాఖపట్నంలో షీలానగర్ కిమ్స్ ఐకాన్ ఆస్పత్రిలో బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి గుండెను తిరుపతికి తరలించారు. గుండెను తరలించే వాహానానికి ఎలాంటి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా విశాఖ పోలీసులు సమన్వయంతో త్వరగా విమానాశ్రయం చేరుకునేలా కృషి చేశారు. విశాఖ విమానాశ్రయం నుంచి ఇండిగో విమానంలో రేణిగుంట విమానాశ్రయం చేరుకుంది. అక్కడి నుంచి తిరుపతిజిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, ట్రాఫిక్ డిఎస్పీ కాటమారాజు సిబ్బందితో ఎక్కడా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తిరుపతి పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంకు చేర్చారు. గుండె దానం చేసిన బ్రెయిన్‌డెడ్ బాధితురాలు సన్యాసమ్మ గుండె ఆస్పత్రికి చేరుకోగానే విశ్వేశ్వరయ్యకు అమర్చే ఆపరేషన్ చేశారు.

# భగవన్నామస్మరణతో కష్టాలు దూరం

### పురందరదాసు ఆరాధనలో సువిద్యేంద్రతీర్థస్వామి




**తిరుమల,జనవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో నిరంతరం భగవన్నామస్మరణతోనే మానవుల కష్టాలు దూరమవుతాయని కర్ణాటక బెంగుళూరులోని రాఘవేంద్రస్వామి మఠాధిపతి సువిద్యేంద్రతీర్థ స్వామి ఉద్ఘాటించారు. భగవంతుని చేరాలంటే ముందు ఆయన పరమభక్తుల అనుగ్రహం అవసరమని పురాణాలు పేర్కొంటున్నాయని, ఈ కోవకు చెందిన పరమభక్తుడు పురందరదాసు అన్నారు. ఇలాంటి పరమభక్తులను గౌరవిస్తూ జయంతి, వర్ధంతులను నిర్వహించడం ద్వారా భగవంతుడు సంతోషపడుతారన్నారు. నేడు వేలాదిమంది భక్తులు పురందరదాసు రచించిన లక్షలాది కీర్తనలు ఆలపిస్తూ స్వామివారి కృపకు పాత్రులవుతున్నారని అన్నారు. ఇదే కలియుగంలో నామసంకీర్తనకున్న వైశిష్ట్యమన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి పరమభక్తుడు, కర్నాటక సంగీత పితామహుడు పురందరదాసుల ఆరాధన మహోత్సవాలు టిటిడి దాససాహిత్యప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం తిరుమలలోని ఆస్థానమండపంలో జరిగాయి. అంతకుముందు ఉదయం సుప్రభాతం, ధ్యానం, సామూహిక భజనలు, నగరసంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా పలు దాస సంకీర్తనలను భజనమండళ్ళ సభ్యులు చక్కగా ఆలపించారు. ఈ కార్యక్రమాల్లో టిటిడి డిపిపిప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి పలువురు కళాకారులు పాల్గొన్నారు.

# ఎపి ఎన్జీవో సంఘం బురదజల్లుడు ఆపకపోతే స్పందిస్తాం

## ఎపిజిఇఎ రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు రవీంద్రరాజు

**విజయవాడ, జనవరి 20, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంపై ఎపిఎన్జీవో సంఘం బురద జల్లుడు కార్యక్రమం ఆపకపోతే, అంతే స్థాయిలో తాము స్పందిస్తామని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు తీవ్రంగా హెచ్చరించారు. ఎపిజిఈఎ రాష్ట్ర అధ్యక్షులు కెఆర్ సూర్యనారాయణపై వ్యక్తిగత దూషణలకు దిగడం, తమ సంఘం గుర్తింపు రద్దు చేయాలన్న ఎపిఎన్‌జీవో సంఘ అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి, శివారెడ్డిపై ఎపిజిఈఎ నాయకులు తీవ్రంగా మండిపడి, వారు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. తమ సంఘ రాష్ట్ర కార్యవర్గం కె.ఆర్.సూర్యనారాయణ నేతృత్వంలో ఉద్యోగులకు ప్రభుత్వం నుండి రావాల్సిన ఆర్థిక బకాయిల అంశంపై ఏపి గవర్నర్‌ను కలవడం పట్ల ఎపిఎన్‌జివో నాయకులకు వచ్చిన అభ్యంతరాలు ఏమిటో తెలపాలని, గవర్నరును కలవడం ఏ విధంగా రూలుకు విరుద్దమో తెలపాలని డిమాండ్ చేశారు. జీతభత్యాల కోసం చట్టం చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని గవర్నరును అడగడం ప్రజాస్వామ్యయుతమైన హక్కులలో భాగమే తప్ప విరుద్దం కాదన్నారు.

కారుణ్య నియామకాల ద్వారా నియమితులైన ఉద్యోగులను కూడా కించపరిచే విధంగా బండి శ్రీనివాసరావు మాట్లాడటాన్ని ఉద్యోగుల పట్ల ఆయనకు గల నిబద్దతను తెలియ చేస్తుందన్నారు. 62 సంవత్సరాలు పదవీ విరమణ వయస్సు పెంపు వద్దని తమ సంఘం ఇటువంటి వారి కోసమే అభ్యంతరం తెలిపిందన్నారు. ముఖ్యమంత్రికి నేరుగా ఫిర్యాదు చేసి తమ గుర్తింపును రద్దు చేయాలని అక్రమ ఫిర్యాదరును చేయగా దానిని తిరస్కరిస్తూ లిఃతపూర్వక సమాధానం ఎపిఎన్‌జీవోలకు ప్రభుత్వ లెటర్ నెం.11/24/2020, తేది 03-06-2020 ద్వారా పొందిన ఎపి సంఘం మరల ఏ విధంగా గుర్తింపును రద్దు చేయాలని ఫిర్యాదును చేస్తుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఏపిఎన్జీవో సంఘ భవనాలను వ్యాపార కేంద్రాలుగా మార్చేసి లక్షలాది రూపాయలు ఆర్జిస్తూ ప్రభుత్వానికి జమా ఖర్చులు సైతం చూపించకుండా పన్నులు ఎగకొడుతున్నారన్న ఫిర్యాదుకు నేటికి తమ సంఘం కట్టుబడి ఉన్నట్లు నేతలు తెలిపారు. ఎపిజిఈఎ రాష్ట్ర అధ్యక్షులు కెఆర్ సూర్యనారాయణ మరియు ప్రధాన కార్యదర్శి జి.ఆస్కారరావుల నేతృత్వంలో చేపడుతున్న వ్యూహాత్మక రచనలను దారి మళ్లించేందుకు ఈ తరమా ప్రయత్నాలు చేస్తున్నారని అయితే తాము ఆ వలలో చిక్కకుండా తాము నిరంతరం ఉద్యోగుల సంక్షేమం కోసమే పనిచేస్తామని ఉద్యోగులు ఎవ్వరూ అయోమయానికి ఆందోళనకు గురికావద్దని ఎపిజిఈఎ నాయకగణం ఉద్యోగులను కోరుతున్నది. కార్యక్రమంలో ఏపిజిఈఎ సంఘ రాష్ట్ర కార్యదర్శి, ఏపి గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు తెలిపారు.

వార్త

బలహీనమైన మనస్సు ఎప్పుడూ మాట్లాడాలని ఉబలాటపడితే, దృఢమైన మనస్సు మాత్రం మౌనాన్ని కోరుకుంటుంది.

–జెనో

# అగ్నికి మూలం అక్రమాలేనా?

హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దాలని ఒకపక్క తెలంగాణ పాలకులు శక్తివంచన లేకుండా కృషిచేస్తుంటే మరొకపక్క కొందరు అధికారుల,దళారుల అవినీతి, నిర్లక్ష్యం, ఆశ్రితపక్షపాతంతో భాగ్యనగర ప్రతిష్టకు మచ్చ పడుతుందేమోననిపిస్తున్నది. గురువారం సికింద్రాబాద్ మినిస్టర్ రోడ్డులో బహుళ అంతస్తుల భవనంలో చెలరేగిన అగ్నికీలలు ఆ ప్రాంత ప్రజలను అతలాకుతలం చేశాయి. దాదాపు పదకొండు గంటలపాటు నిరవధికంగా కొనసాగిన అగ్నికీలలు మొత్తం భవనానికి బీటలు వారించింది. సుడులు తిరుగుతూ దట్టమైన పొగ పెద్దఎత్తున వ్యాపించడంతో ఆ పరిసరప్రాంతాల ప్రజలు ఉక్కిరిబిక్కిరై తీవ్ర భయాందోళనతో పరుగులు తీశారు. ఈ సంఘటనలో భవనంలో చిక్కుకుపోయిన నలుగురు కార్మికులను అగ్నిమాపక సిబ్బంది రక్షించారు. మరో ముగ్గురు మృతి చెందినట్లు శుక్రవారం వెలుగు చూసింది. నిత్యం జన సమ్మర్ధంగా ఉండే ఈ ప్రాంతంలో రెండు సెల్లార్లతో కూడిన ఐదంతస్తుల భవనంలోని దక్కన్ స్పోర్ట్స్ నైట్‌వేర్ మాల్‌లో గురువారం ఉదయం పదిన్నర గంటల ప్రాంతంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకున్నది. రాత్రి పదకొండు గంటల వరకు మంటలు కొనసాగాయి. పరిసర ప్రాంతాల్లో వందలాది ఇళ్లల్లోని కుటుంబాలను, దుకాణాలను ఖాళీ చేయించారు. మంటలు ఆర్పేపనిలో ఉన్న అగ్నిమాపక సిబ్బందిలో కొందరు ఊపిరి ఆడక స్పృహ తప్పిపడిపోవడంతో సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. తొలుత సెల్లార్‌లో మంటలుచెలరేగి అగ్నిమాపక సిబ్బంది చర్యలతో కొంత అదుపులోకి వచ్చినట్టు కన్పించినా ఆ తర్వాత అవి పెరిగి పోయాయి.కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనాను బట్టి తెలుస్తున్నది. సెల్లార్‌లోని ఒక దాంట్లో క్రీడాదుస్తుల తయారీ యూనిట్ ఉండగా మరొక దాంట్లో కార్ల అలంకరణ షాప్ నడుస్తున్నట్లు పోలీసులు చెప్పారు. టన్నుల కొద్దీ దుస్తులు గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉంచి వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఒకటి, రెండు అంతస్తులు కూడా వస్త్రగోదాములుగానే ఉపయోగిస్తున్నట్లు చెప్తున్నారు.దాదాపు ముప్ఫై అగ్నిమాపక శకటాలతో సిబ్బంది మంటలతో పోరాడి గురువారం అర్ధరాత్రి అదుపులోకి తీసుకువచ్చారు. ముఖ్యంగా నిబంధనల ప్రకారం భవనానికి చుట్టూ ఉండాల్సిన ఖాళీ స్థలం లేకపోవడం, నీళ్ల వెదజల్లడానికి అగ్నిమాపకదళం తీవ్రఇబ్బందులకు గురైంది.సికింద్రాబాద్ ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరగడం ఇది మొదటిసారి కాదు.గత యేడాది జనవరి 16న సికింద్రాబాద్ క్లబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ప్రాణనష్టం జరగకపోయినా భారీగా ఆస్తినష్టం జరిగింది. అదే యేడాది మార్చి 23న తెల్లవారుజామున సికింద్రాబాద్ బోయిగూడాలోని తుక్కు గోదాములో జరిగిన అగ్నిప్రమాదంలో డజన్ మంది బీహార్ కూలీలు మరణించారు. మే 18న గోలక్‌పూర్‌లోని మరొక తుక్కుగోదాము మంటల్లో చిక్కుకొన్నది. ఇక సెప్టెంబరు 12న సికింద్రాబాద్ రూబీ హోటల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలోమరో డజన్‌మంది చనిపోయారు. గురువారం జరిగిన దుర్ఘటన వ్యవస్థలోని లోపాలను, అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నది.ప్రధాన రహదారిపై అవసరమైన అన్ని అనుమతులు తీసుకోకుండా బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మించి వాణిజ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నా అధికారులు ఎవ్వరూ ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం పలువిమర్శలకు తావిస్తున్నది. దక్కన్ మాల్ నిర్మాణంలో అనేక నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు ఇప్పుడు వెలుగుచూస్తున్నది.అగ్నిమాపకశాఖ నుంచి నిరభ్యంతర సర్టిఫికేట్ కానీ సెడ్‌బ్యాక్ లేకపోవడాన్ని గుర్తించారు. ఎందుకోఏమోకానీ జంటనగరాల్లో నిర్మాణాల విషయంలో హైదరాబాద్ కార్పొరేషన్ అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోతుందనే ఆరోపణలు ఏనాటి నుంచో ఎదుర్కొంటున్నది. దేశంలోనే స్థానిక సంస్థలకు ఆదర్శంగా ఉండాల్సిన ఈ కార్పొరేషన్ పరిస్థితి రోజు రోజుకు దిగజారుతూనే ఉంది. ఒకపక్క రోడ్ల వెడల్పు పేరుతోఇళ్లు కూలగొడుతున్నారు.మరొకపక్క నడిరోడ్డులో ఇళ్లు నిర్మిస్తున్నా పట్టించుకునేవారు లేకుండాపోయారనే ఆరోపణలను తోసిపుచ్చలేం. నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేషన్ నుంచి అనుమతులు పొందిన ప్లాన్లలో ఇష్టానుసారంగా మార్పులు చేర్పులుచేసి నిర్మిస్తున్నారు. ఏకంగా చెరువును ఆక్రమించుకొని ప్లాట్లుచేసి అమ్ముకుంటున్నారు. మురికికాలువలను కూడా వదిలిపెట్టడం లేదు. మరమ్మత్తుల పేరుతో రోడ్లపైకోట్లాది రూపాయలు గుమ్మరిస్తున్నా ఒకపక్క రోడ్డువేస్తుంటే మరొకపక్క పెచ్చులు లేచి గుంతలు ఏర్పడుతున్నాయి. ఇక గల్లీల పరిస్థితి చెప్పాల్సిన పనిలేదు. దీనికితోడు డ్రైనేజీ పైపుల సైజు పెంచకుండా వందలసంఖ్యలో బహుళ అంతస్తుల భవనాలకు అనుమతి ఇస్తున్నారు.దీంతో మురికినీరు పైపుల్లో పట్టక రోడ్లపైకి ప్రవహిస్తున్నది. ఈ పరిణామాలు దోమలకు స్థావరాలై మలేరియా, ఫ్లూ వంటి రోగాలను శక్తివంచనలేకుండా పెంచుతున్నాయి.మంత్రులు అప్పుడప్పుడు ఆకస్మిక పర్యటన చేసి ప్రజల ముందు అధికారులపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తుంటారు. విస్తరిస్తున్న నగరానికి అనుగుణంగా కొత్త కాలనీలు వస్తున్నా డ్రైనేజీ వ్యవస్థ ఇంకా పటిష్టం కాలేదనే చెప్పొచ్చు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పాలకులు ప్రకటించడం సాధారణమైపోయింది. ఇక ప్రకటనలు, హెచ్చరికలు, కమిటీలు అంటూ కాలయాపన చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మితమవుతున్న అక్రమ నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చర్యలు చేపట్టాలి. ఇందులో ఏలాంటి ఒత్తిడికైనాలొంగి, నిర్లక్ష్యం చేసినా దేశంలోనే ఆదర్శంగా ఉండాల్సిన కార్పొరేషన్ అధోగతిపాలుకాక తప్పదు.

నీతో నీవు వ్యవహరించేటప్పుడు నీ బుర్ర ఉపయోగించు. ఇతరులతో వ్యవహరించేటప్పుడు హృదయాన్ని ఉపయోగించు.



స్వామి చిన్మయానంద

బహిరంగంగా కనిపించే మురికి గుంటలకన్నా, మనసులో మాలిన్యంగల వ్యక్తుల వల్లే జాతికి ప్రమాదం.



డా॥ రాధాకృష్ణన్

## ప్రజావాక్కు



### సామాజిక న్యాయం చాటాలి

**అవినీతిపరులకు** ఎన్ని కఠినశిక్షలు విధించినా సమాజంలో అక్కడక్కడ లంచగొండితనం బయటపడుతూనే ఉంది. ముఖ్యంగా రెవెన్యూ, విద్యుత్,వ్యవసాయం, పోలీసు శాఖల్లో ఇది ఎక్కువగాకన్పిస్తుంది.ఇందులో కేంద్ర,రాష్ట్రసర్వీసుల్లో పనిచేసే చిన్నాపెద్ద అధికారులు ఉంటున్నారు. జనం ఏదోలా లంచం డిమాండ్ చేస్తూ వేధిస్తున్నారు.అలాంటివారిపై సర్కారు నామమాత్రపు చర్యలతో సరిపెడుతోంది. అయితే లంచగొండిలకు శాఖపరమైన చర్యలతోపాటు, మరెప్పుడూ లంచం తీసుకోనని ప్లకార్డులు ప్రదరిస్తూ రోడ్డుపై నిల్చోపెట్టాలి. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి రోడ్డుపై ఒకరోజు ట్రాఫిక్ డ్యూటీని కోర్టుశిక్షగా విధిస్తుంది. ఇది వాళ్లకి సామాజిక శిక్షగా చెప్పవచ్చు.ఇలాచేస్తే అవినీతిపరుల్లోనూ మార్పురావచ్చు.సామాన్య పౌరులకు విధించినట్టే. లంచగొండిలకూ ఇలాంటి శిక్ష అమలు చేసి సామాజిక సమన్యాయం చాటాలి. జనం నుంచి ఈ భావన వ్యక్తమవుతోంది.

–తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రి జిల్లా

### తారు రోడ్లు వేయాలి

**భారత** ప్రభుత్వం ప్రతి వీధికి, ప్రతి నగరానికి ముఖ్యంగా ప్రతి మారుమూల గ్రామానికి తారు రోడ్లు వేయాలి. ప్రస్తుతం మారుమూల గ్రామాలకు రోడ్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేక డోలిల్లో ఎంతో చెమటోడ్చి పట్టణాలకు వెళ్లే పరిస్థితి దుస్థితి ఉంది. ప్రస్తుతం ప్రభుత్వ నగర వీధుల్లో, గ్రామాల్లో సిమెంట్ రోడ్లు వేస్తున్నారు. కానీ సిమెంటు రోడ్లను మంచినీరు కనెక్షన్‌కోసం పైప్‌లైన్‌కోసం సిమెంట్ రోడ్లు తోవుతున్నారు.పైగా సిమెంట్ రోడ్ వేయడానికి ఖర్చు అవుతుంది. కావున ప్రభుత్వం అధ్వాన్నంగా మారిన గుంతల రోడ్‌ల స్థానంలో, కొత్తగా వేసే రోడ్‌లను సైతం తారు రోడ్ వేయాలి.

–డి.చాంద్‌బాషా, కర్నూలు

### మహిళలకు రక్షణ కల్పించాలి

**ఇటీవలి** కాలంలో మహిళలపై దాడులు పెరిగిపోయాయి. పనిచేసే ప్రదేశాలలో, ఉద్యోగాలకు వెళ్లే మహిళలకు, కళాశాలల్లో చదివే విద్యార్థినులకు రక్షణలేకుండా ఉంది. మహిళలు,బాలికలకు ప్రమాదకర పరిస్థితులు ఎదురైతే ఏవిధంగా తమనుతాము రక్షించుకోవాలో అవగాహన కల్పించాలి. అదే విధంగా మహిళలపై దాడులు చేస్తే విధించే శిక్షణలను విస్తృతంగా ప్రచారం చేయాలి. పనిచేసే ప్రదేశాలలో మహిళలపై ఇతర ఉద్యోగులు, పైఅధికారుల నుండి వేధింపులు జరగకుండా చూడాలి. రక్షణ కమిటీలు ఏర్పాటు చేసి వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి.

–తోట యోగేందర్, నల్గొండజిల్లా

### నమ్మేదెలా?

**ముఖ్యమంత్రిగారు** ఇటీవలకాలంలో ప్రభుత్వ వేదికలపై నుంచి నన్ను నమ్మండి, నన్నేనమ్మండి అని ప్రజలను వేడుకుంటున్నారు. అయితే బాబాయి హత్య కేసులో రాష్ట్రంలో విచారణ సరిగా జరగడం లేదని, సాక్షులను, చివరకు సి.బి.ఐ.ని కూడా బెదిరిస్తున్నారని, విచారణ ప్రక్రియను రాష్ట్రం వెలుపల జరపాలని వివేకానంద రెడ్డి కుమార్తె సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే అందరి వాదనలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు రాష్ట్రంలో విచారణ సరిగా జరగడం లేదని కేసును పక్క రాష్ట్రానికి తరలించారు.ముఖ్యమంత్రిని కుటుంబ సభ్యుల నుంచి సుప్రీంకోర్టు వరకు ఎవరూ నమ్మడం లేదు. పెట్టుబడిదారులు ఎప్పుడో రాష్ట్రం వైపు చూడటం మానేశారు. కోడి కత్తి కేసు అతీగతీ లేదు. ప్రజలు ఈ వాస్తవాలని గమనిస్తున్నారు. నా వెంట్రుకలు ఎవరూ పీకలేరు అని సవాల్ విసిరిన ముఖ్యమంత్రి గారు నన్నే నమ్మండి అని వేడుకోవడం విచిత్రంగా ఉంది.?

–కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### యధేచ్ఛగా గోవుల అక్రమ రవాణా

**తూర్పుగోదావరి** జిల్లా గొల్లప్రోలు జాతీయ రహదారి మీదుగా రాష్ట్రంలో ఇతర ప్రాంతాల నుండి నిత్యం ట్రావెలర్స్ టెంపోలో వందల కొద్దిగోవులను అక్రమంగా రవాణా చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరం. కొంత మంది అక్రమ వ్యాపారస్తులు అన్ని నిబంధనలకు నీళ్లొదిలి ఒడిశా, మధ్యప్రదేశ్‌ల నుండే కాకుండా రాష్ట్రంలో కొత్త వలస, పార్వతీపురం, శ్రీకాకుళం, నర్సీపట్నం, పాడేరు మున్నగు ప్రాంతాల నుండి టెంపో వాహనాలలో వందల సంఖ్యలో గోవులను తాళ్లతో కట్టేసి, చోటు లేకపోయినా కుక్కేసి అమానవీయంగా సామర్లకోట, పిఠాపురం ప్రాంతాల్లో ఉన్న పశువుల కబేళాలకు అక్రమంగా తరలిస్తున్నారు. ఇక్కడ పశువులను అతి కిరాతకంగావధించి మాంసాన్ని ప్యాకింగ్ చేసి తరలిస్తున్నారు. పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రాలకు ఆలవాలమైన పిఠాపురం, సామర్లకోట ప్రాంతాలలో గోవధ జరుగుతుండడం బాధాకరం.

–సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### బస్సుల్లో వికలాంగుల సీట్లు?

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న ఆర్టీసీ బస్సులలో వికలాంగుల కోసం ఒక సీటు ప్రతీ బస్సులలో ఉంటుంది. దానిలో తప్పక వికలాంగులు కూర్చునే విధంగా డ్రైవర్, కండక్టర్ కృషి చేయాలి. వికలాంగుల బస్‌పాస్ ఉన్నవారినే కూర్చోనివ్వాలి. శారీరక వికలాంగులకు సహకరించాలి. వాళ్లు నిలబడలేరు. వారిని ఇబ్బందిపెట్టడం సరికాదు.

–ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

# చట్టం అందరికి సమానమేనా?

**అధికారంలో ఉన్నప్పుడు కన్నుమిన్నుకానకుండా వ్యవహరించి కనుమరుగైపోయిన వారు ఎందరో ఉన్నారు. మరెందరో అధికారులు రాజకీయ నాయకుల అడుగులకు మడుగులొత్తి వారి సేవలో తరించి అధికారం నుంచి దిగిపోగానే ఎలాంటి పాట్లుపడుతున్నారో ప్రత్యక్షంగానే చూస్తున్నాం. అందుకే అంటారు 'అధికారాంతమునందు చూడవలె ఆ అయ్య సౌభాగ్యముల్'. ఏదిఏమైనా చట్టం అందరికి సమానమనే మాటలు చెప్పడం కాదు. ఆచరణలో చూపాలి. అప్పుడే పాలకులు చెప్పే మాటలకు అర్థం,పరమార్థం ఉంటుంది. అంతేకాని మేము చెప్పడానికే ఉన్నాం, మీరువినడానికే ఉన్నారు అన్నట్టుగా వ్యవహరించడం ఏమాత్రం సమంజసం కాదు.**

దామెర్ల సాయిబాబా

'దొరతనంబు నందు దొంగతనంబు భాగ్యవంతునికి ఏదైనా బాధలేదు' అన్నారు పెద్దలు. ఏ సందర్భంలో, ఏ అనుభవంతో, ఎవరిని ఉద్దేశించి ఈ లోకోక్తి పుట్టిందో కానీ ప్రస్తుత పరిస్థితులు పరిశీలిస్తే వారుచెప్పింది అక్షరాల నిజం అనిపిస్తుంది. కానీ మన రాజ్యాంగ నిర్మాతలు ఇవేమీ దృష్టిలో పెట్టుకోకుండా కుల, మత, వర్గ, లింగ, బేధాలు లేకుండా అందరికి సమానంగా ఉండేవిధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని భావించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో, లేక దక్షిణప్రభావంలో పడో చట్టాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమో. ఫలితంగా వందలాది కరుడుకట్టిన నేరస్తులు చట్టం నుంచి తప్పించుకోగలుగుతున్నారు. అన్నింటికంటే మించి ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బయటపడగలుగుతున్నారు. ఉన్నతస్థాయిలో మరికొందరు బడా పారిశ్రామికవేత్తలు వేలాది కోట్ల రూపాయలను బ్యాంకులను ముంచి విదేశాల్లో విలాసాల్లో మునిగితేలుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి, పటిష్టంగా రికార్డులు తయారుచేసి, అవసరమైన సాక్ష్యాలతో కోర్టు ముందు నిలబెట్టి రుజువు చేయడంలో సంబంధిత అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తులు సక్రమంగా జరగకపోతే మరికొన్ని సందర్భాల్లో ఆశ్చర్యకరంగా అధికారులే స్వయంగా కేసులు వీగిపోయేలా రికార్డులు తయారు చేస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలు పడి కోర్టుల ముందుకు రుజువులు సర్వంసిద్ధం చేసుకున్నప్పుడు కొందరు రాజకీయ నేతలు తమ అధికారాలను ఉపయోగించి మోకాలొడ్డుతున్నారు. అలాంటి సందర్భాల్లో సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారుల్లో నిస్పృహ పెరిగిపోతున్నది. దీనికితోడు ఏనాడో తయారు చేసిన చట్టాలు, నిబంధనలో ఉన్న లొసుగులను నేరస్తులు ఉపయోగించుకోగలుగుతున్నారు. అందుకే అప్పటి పరిస్థితులకు అనుగుణంగా బ్రిటిష్ పాలకులు తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలను ప్రస్తుతం మారిన పరిస్థితులకు కాలానుగుణంగా సవరించాలనే పోలీసుల వాదన కూడా సమంజసమే. కానీ ఉన్న నిబంధనలను, చట్టాలను ఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారన్నదే ప్రశ్న. ధనిక, పేద తేడాలు లేకుండా రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండాలేని నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. పోలీసుల ప్రవర్తనలో మార్పులు తీసుకురావాలని రెండు,మూడు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతున్నా, కొంతమేరకు ఫలితాలు కన్పిస్తున్నా ఆశించినస్థాయిలో అవి జరగలేదనే చెప్పొచ్చు.ఇందుకు కిందిస్థాయి అధికారులను నిందించేకంటే ఉన్నతస్థాయిలో ఉన్న కొందరు అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిడిలకు తలొగ్గడం వల్లనే ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయనే ఆరోపణలను తోసిపుచ్చలేం.గతంలో కూడా పోలీసు ఉన్నతాధికారులు కొందరు రాజకీయ నాయకులతో మమేకమైనా పైకి కన్పించకపోయేవారు. చట్టవిరుద్ధమైన పనులు చేయమని కొందరు నేతలు పురమాయించినా గౌరవప్రదంగానే తిరస్కరించేవారు. తమ ఉద్యోగాలకే కాదు ఆ తర్వాత రాజకీయంగా కూడా ఇబ్బందులు వస్తాయని సున్నితంగా విడమరిచి నచ్చచెప్పిన అధికారులు ఎందరో ఉన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. నేతలు చెప్పాల్సిన పనిలేదు వారి పెదవుల కదలికలను పసిగట్టి ఆఘమేఘాలపై వారు కోరుకున్న పనులను చేసిపెడుతున్నారు. ఇందువల్ల వారికే కాదు వారు అధిష్టించిన పదవులకు ఎంతటి అప్రతిష్ట తెస్తున్నారో గ్రహించలేకపోతున్నారు. ఇది అన్ని విభాగాల్లో ఉన్నా పోలీసుశాఖలో రోజు రోజుకు పెరిగిపోతుండడంవల్ల సామాన్యులు ప్రత్యక్షంగా ఇబ్బందులకు గురవుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఈ పరిస్థితి దేశవ్యాప్తంగా కూడా విస్తరించిందనే చెప్పొచ్చు. దీంతో వైట్‌కాలర్ నేరస్తులకు ప్రజలను ప్రత్యక్షంగా మోసం చేసే దగాకోరులకు అలుసుగా మారిపోతున్నది. తెలుగురాష్ట్రాల్లోనే అనేక బోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి లక్షలాది మంది అమాయకుల కష్టార్జితాన్ని

## ఒక్క మాట

కోట్లల్లో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలం పాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు. ఇలాంటి ఆత్మహత్యలు దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో పెరిగిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే గత దశాబ్దంలో ఇరవైవేల కోట్లకుపైగా ఫైనాన్స్‌కంపెనీలు, చిట్‌ఫండ్ కంపెనీలు మోసం చేసి దోచుకుంటున్నట్లు అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి. ఇందులో రికవరీ మాట ఎలా ఉన్నా నిందితుల్లో పదిశాతం మందిపై కూడా నిర్దిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. మరొకపక్క మోసపోయినవారు బాధిత సంఘాలు అంటూ ఏర్పడి ధర్నాలు, రాస్తారోకోలు,తదితర ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా ఫలితాలు ఉండడం లేదు. ఇందులో కొందరు డబ్బు తిరిగి రాదనే నిరాశతో బలవన్మరణాలకు కూడా పాల్పడుతున్నారు. ఇంకొకపక్క ఏదోరకంగా డబ్బు సంపాదించగలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన ఈ మోసగాళ్లల్లో రోజురోజుకు పెరిగిపోతున్నది. ఒకరిని చూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసం చేసి కోట్లకు పడగలెత్తుతున్నారు. ఈ విషయంలో కొందరు బాధితులు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయం సంగతి ఎలాఉన్నా అసలు కేసు నమోదు చేసుకోవడానికి కూడా కొందరు అధికారులు ఇష్టపడడం లేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా? ఇచ్చేటప్పుడు తెలివి లేదా? లాభం వస్తే మా వద్దకు వచ్చేవాడివా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించి మళ్లీ పోలీసుస్టేషన్‌కు రాకుండా చేసి పంపుతున్నారు. అంతేకాదు ఇది పూర్తి సివిల్ తగాదా అని, జోక్యం చేసుకోవడానికి వీలులేదని,కోర్టుకువెళ్లి చట్టపరంగా చర్యలు తీసుకొని వసూలు చేసుకోమని సలహాలు ఇచ్చేవారు కూడా ఉన్నారు. ఒకవేళ ఏదైనా కారణంతో కేసు నమోదు చేయాల్సివస్తే రకరకాల ఆధారాలు, సాక్ష్యాల కోసం అడుగుతున్నారు. అయితే ఇలాంటి ఫిర్యాదులు అన్నీ నమోదు చేస్తే పోలీసులు వేరే పని చేయలేరనే వాదనను తోసిపుచ్చలేం. పెరిగిన నేరాలతోపాటు పోలీసుల బాధ్యతలుకూడా విపరీతంగా పెరిగిపోయాయనడంలో సందేహంలేదు. ముఖ్యంగా పెరిగిన విఐపిల బందోబస్తులోనే ఎక్కువ సమయం గడిచిపోతున్నది. ఆయాప్రాంతాల్లో దోపిడీలు జరుగుతున్నా అరాచక శక్తులు విజృంభించడంతోపాటు శాంతిభద్రతలు క్షీణించినా పర్వాలేదు కానీ ఒక్క విఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగానికి ముప్పువస్తుందన్న భయంతోనే ప్రజాసమస్యలను విస్మరించి నేతల సేవవైపు మొగ్గుచూపుతున్నారు. అందుకే సాధ్యమైనంతవరకు ఇలాంటి ఫిర్యాదులు నమోదు చేసుకోవడానికి ఇష్టపడడం లేదు. ఇక కొందరు రాజకీయ నేతలు పోలీసు అధికారులతో ప్రవర్తిస్తున్న తీరు అభ్యంతరకరంగా ఉంటున్నది. ధర్నాలు, నిరసనలు జరుగుతున్నప్పుడు పరిస్థితి చేజార కుండా కాపాడాల్సిన గురుతర బాధ్యత పోలీసులపైన ఉంది. ఆ విధుల నిర్వహణలో క్షేత్రస్థాయిలో ఉన్న పోలీసు సిబ్బందిపై కొందరు నేతలు వాడుతున్న భాష, చేస్తున్న విన్యాసాలు వారి స్థాయికి తగినట్టుగా లేవు. ఇక ఎన్నో ప్రతిష్టాకరమైన కేసుల్లో దర్యాప్తు అధికారులు ముందుకు అడుగు వేయలేకపోతున్నారు. దర్యాప్తు పేరుతో ఏళ్లతరబడి జాప్యం జరుగుతున్నది. రాజకీయ ఒత్తిడి కారణంగా కేసులను నిద్రపుచ్చుతున్నారనే అపవాదు మూటకట్టుకుంటున్నారు. ఏదో చిన్నఆధారం దొరికితేనే దాని ద్వారా లోతైన పరిశోధనలు చేసి మొత్తం కూపీలాగి దోషులను కనిపెట్టగలిగిన సత్తా, సమర్థత ఉన్న మన పోలీసు యంత్రాంగం కొన్ని కేసుల్లో వివరాలు స్పష్టంగా కనపడుతున్నా ఎందుకు నిందితులను పట్టుకోలేకపోతున్నారో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. అలాంటి సంఘటనలు ఎన్నో ప్రభుత్వాల ప్రతిష్టను దిగజార్చుతున్నాయి. నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తున్నాయి. పేర్లురాసి, కేసుల వివరాలు చెప్పి వారిని ఇబ్బంది పెట్టడం ఎందుకు కానీ ఏ కేసులో ఎవరెవ్వరు బాధ్యులో, ఏ కేసును ఎవరు ముందుకు నడవకుండా చేస్తున్నారో ప్రజలందరికి తెలుసు. అధికారంలో ఉన్నప్పుడు కన్నుమిన్నుకానకుండా వ్యవహరించి కనుమరుగైపోయిన వారు ఎందరో ఉన్నారు. మరెందరో అధికారులు రాజకీయ నాయకుల అడుగులకు మడుగులొత్తి వారి సేవలో తరించి అధికారం నుంచి దిగిపోగానే ఎలాంటి పాట్లుపడుతున్నారో ప్రత్యక్షంగానే చూస్తున్నాం. అందుకే అంటారు 'అధికారాంతమునందు చూడవలె ఆ అయ్య సౌభాగ్యముల్'. ఏదిఏమైనా చట్టం అందరికి సమానమనే మాటలు చెప్పడం కాదు. ఆచరణలో చూపాలి. అప్పుడే పాలకులు చెప్పే మాటలకు అర్థం,పరమార్థం ఉంటుంది. అంతేకాని మేము చెప్పడానికే ఉన్నాం, మీరువినడానికే ఉన్నారు అన్నట్టుగా వ్యవహరించడం ఏమాత్రం సమంజసం కాదు. ●

# ధూమ, మద్యపానంతో చితికిపోతున్న కుటుంబాలు

సి.హెచ్. ప్రతాప్

ఇరవై ఒకటోవ శతాబ్దం చివరి నాటికి ప్రపంచ వ్యాప్తంగా ధూమపానం చేసేవారిలో ఆరు కోట్లా ఇరవై లక్షల మంది ప్రాణాలను కోల్పోనున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వర్గాలు చెబుతున్నాయి. అందులో ముప్ఫై లక్షల మంది ఒక్క భారతదేశంలోనే ఉంటారన్న సదరు నివేదిక ఆందోళన కలిగిస్తోంది. అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రతి ఆరుగురిలో ఒకరి మృత్యువు కేవలం ధూమపానం కారణంగానే సంభవిస్తోందని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. మనదేశ వయోజనుల్లో 35 శాతం మంది ఏదో ఒక రూపంలో పొగాకును వినియోగిస్తున్నట్లు మరొక సర్వే స్పష్టం చేసింది. పొగాకు వినియోగం వల్ల మధుమేహం, కేన్సర్, గుండెజబ్బులు, శ్వాసకోశ వ్యాధులు సోకుతున్నాయని డబ్ల్యూహెచ్ఓ ఏనాటి నుంచో చెప్తూనే ఉంది. అయినా వాటి వినియోగం తగ్గడం లేదు. 1981 నుండి దేశంలో పొగాకు వినియోగించేవారి సంఖ్య ఏటా మూడు శాతం పెరుగుతోంది.ధూమపానం, మద్యపానం స్టేటస్ సింబల్‌గా భావిస్తూ, వీటిని సేవించని వారిని ఎందుకూ కొరగాని వారుగా భావించడం జరుగుతోంది. యేటా కేన్సర్‌వలన సంభవిస్తున్న మరణాలలో 62శాతం ధూమపానం, మద్యపానం వినియోగదారులే ఉన్నారని 2017లో జాతీయ ఆరోగ్యమండలి ప్రజలను హెచ్చరించింది. పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై ప్రభుత్వం యేటా వివిధ రూపాలో కోట్లాది రూపాయలు వసూలు చేస్తోంది. ఈ ఉత్పత్తులను అమ్ముకునేందుకు అధికారికంగా లైసెన్సులు ఇస్తోంది. దీంతో ఎక్కడపడితే అక్కడ అమ్మకాలు జరుగుతున్నాయి. దేవాలయాల ముందు, పాఠశాలల ముందు ఒక్క చోటేమిటి మంచినీళ్లు దొరకని గ్రామాలున్నాయేమోకానీ, బీడీలు, సిగరెట్లు దొరకని గ్రామాలు దేశంలో ఎక్కడా ఉండకపోవచ్చు. ఒకపక్క ఆదాయం కోసం లైసెన్సులు ఇచ్చి ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం మరో పక్క సాగును నిషేధిస్తూ ఉత్తర్వులుజారీ చేయడం ఎంతవరకు



సమంజసం? కాగితాలపై చట్టాన్ని చేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు. అంతకంటే ముందు పొగాకు సాగు మీద ఆధారపడిన కుటుంబాలను ఆదుకోవాలి. నిషేధం వల్ల జీవనోపాధి కోల్పోతున్నవారికి ప్రత్యామ్నాయం చూపాలి. ఇక మద్యపానం విషయంలో ప్రభుత్వాలు మరీ విచిత్రమైన వైఖరి అవలంబిస్తున్నాయి. యేటా మద్యపానం కారణంగా మూడు లక్షల కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి దారిద్ర్యరేఖ దిగువకు జారిపోతున్నాయని 2014లోనే జాతీయ కుటుంబసంక్షేమ మండలి హెచ్చరించింది. అయితే ఇవేమీ పట్టని ప్రభుత్వాలు మద్యాన్ని ఒక ఆదాయ వనరుగా భావించి ఇష్టారాజ్యంగా లైసెన్సులు ఇవ్వడం ప్రారంభించాయి. ఫలితంగా వీధికో మద్యంషాపు నెలకొనే పరిస్థితి ఏర్పడింది. ఇక గ్రామీణ ప్రాంతాలలో విచ్చలవిడిగా బెల్టుషాపులను ప్రారంభించి మద్యాన్ని ఏరులైపారిస్తున్నారు. మద్యపానం కారణంగా సగటున నగరాలలో వినియోగదారులు 30శాతం, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు సగటున 60శాతం తమ ఆదాయాన్ని మద్య, ధూమపానం కోసం వినియోగిస్తున్నారని, అందువలన ఈ రెండింటినీ వెంటనే నిషేధించాలని సామాజిక నిపుణులు, వైద్యులు, సంఘసంస్కర్తలు దశాబ్దాలుగా విజ్ఞప్తి చేస్తున్నా అవి ప్రభుత్వాల ముందు బధిర శంఖారావమే అవుతోంది. దేశంలోనికి వేగంగా చొచ్చుకువస్తున్న పాశ్చాత్య విషసంస్కృతి వలన ఈవిషపు అలవాట్లకు ఎక్కువగా యువత బానిసలైపోతుండడం బాధాకరమైన విషయం. వీటికి నగరాలలో మత్తుమందుల వ్యసనం కూడా గత అయిదేళ్ల కాలంలో తోడై యువతను కాటేస్తోంది.సమాజం పట్ల బాధ్యతారహితంగా ప్రవర్తిస్తూ మన సినిమాలలో కూడా మద్యపానం, ధూమపానం ఒక సహజమైన అలవాటుగా చూపించే ప్రయత్నం చేస్తున్నాయి. ప్రజలను ఈ వ్యసనాలనుండి రక్షించేందుకు పలు స్వచ్ఛంద సంస్థలు తమవంతు కృషి చేస్తూనే ఉన్నాయి. అయితే ఈ కృషికి ప్రభుత్వపరంగా కూడా మద్దతు తోడైనప్పుడే ధూమపానం, మద్యపానం నుండి మన సమాజం రక్షించబడుతుంది.ఇప్పటికే కేరళ, బీహార్ వంటి రాష్ట్రాలు సంపూర్ణ మద్యపానాన్ని అమలు చేస్తున్నాయి. మిగతా రాష్ట్రాలు కూడా ఈ రెండురాష్ట్రాల ప్రయత్నాలను స్ఫూర్తిగా తీసుకొని ధూమపానం, మద్యపానరహిత సమాజంకోసం చిత్తశుద్ధితో కృషి చేయాలి. ●

# కాంగ్రెస్ ఓటమికి బాధ్యులు అంతర్గత శత్రువులే!

డాక్టర్ కె. ఆసయ్య, ఐఐఎస్

ఏ దేశంలోనైనా అధికారంలో నెగ్గుకు రావడానికి ఎలాంటి చర్యలకైనా పాల్పడవచ్చుననే చాణిక్యనీతిని అనుసరించి దేశంలోనూ, రాష్ట్రాలలోనూ పలు ప్రభుత్వాలు ప్రయత్నంతో అధికారాన్ని అనుభవిస్తున్నాయి. అదేవిధంగా ప్రతిపక్ష పార్టీని, పార్టీలను బలహీనపరచి, అసత్యాలతో అనైతికంగా పలు పద్ధతులను అనుసరించి అధికారాన్ని చేజిక్కించుకోవడం 1957లో ఇండియాలోనే మొదలైంది. 1950 నుండి 1980వరకు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పార్టీలను ఎదగనీయకుండా చేసి అధికారంలో కొనసాగింది.అందుకే కాంగ్రెస్‌పార్టీకి వ్యతిరేకులు ఎవరూ ఉండరు. తన పార్టీ వారే శత్రువులుగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలోనే కాంగ్రెస్‌ను ఓడించడానికి ఎన్నో ప్రయత్నాలు జరిగాయి, జరుగుతున్నాయి. ఇప్పటికీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్‌ను అధికారానికి దూరం చేయరు. కాంగ్రెస్ వారే కాంగ్రెస్ పార్టీని ఓడించడం సహజంగా 1967 నుండి మొదలయింది. ఆనాడు కాంగ్రెస్ భూస్వాములు, లాయర్ల పార్టీ అనేవారు. అందుకే 1950 నుండి 1977, 1980–1984, 1984 నుండి 1989, 2004–2014 వరకు సంకీర్ణ ప్రభుత్వంలోనూ కాంగ్రెస్‌ను కాంగ్రెస్‌వారు బలహీనపరచడం, అధికారానికి దూరం చేయడం సహజంగా జరిగింది. కానీ ఏ ప్రతిపక్షం కాంగ్రెస్‌ను అధికారం నుండి తొలగించలేదు. కాంగ్రెస్ మద్దతుదారులు లేకుండా ఏ ప్రతిపక్షం కొనసాగేది కాదు. చివరకు తమిళనాడులో అన్నాడిఎంకెను, కేరళ, బెంగాల్‌లో కమ్యూనిస్టులను కాంగ్రెస్ చూసి చూడనట్లు కొనసాగించింది. కాంగ్రెస్‌తో కమ్యూనిస్టులు దోబూచులాడుతూ 36 సంవత్సరాలు కొనసాగాయి. 1975 అత్యవసర పరిస్థితి తరువాత కాంగ్రెస్ ఓడిపోగా జనతా పార్టీ అవతరించింది. 1980లో పుట్టి పెరిగిన భారతీయ జనతా పార్టీ వాజ్‌పాయి నాయకత్వాన అధికారానికి వచ్చి సెక్యులర్ ప్రజాస్వామ్య పద్ధతులను, రాజ్యాంగాన్ని గౌరవించి రాజ్యపరిపాలన చేసి అమెరికాతో శభాష్ అనిపించుకుంది. సెటిలైట్ కమ్యూనికేషన్ రంగంలోనే మూడో దేశంగా ఎదిగింది. 2004లో బిజెపి అధికారం కోల్పోయి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంది. కాంగ్రెస్ సంకీర్ణ పార్టీల అవినీతి, అక్రమాస్తులు కూడబెట్టుకోవడం, నిధుల దుర్వినియోగానికి పాల్పడిన పార్టీల వలన కాంగ్రెస్ పార్టీ బలహీనపడింది. అదే సమయంలో భారతీయ జనతాపార్టీ నూతన



నాయకత్వంలో రూపాంతరం చెందింది. ఏ స్థితిలోనైనా, ఏ పద్ధతిలోనైనా అధికారాన్ని చేజిక్కించుకోవడమే పరమావధిగా బిజెపి పనిచేసి గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని భారత్ నుండి విముక్త్ కాంగ్రెస్ నినాదంతో అధికారానికి రాకుండా చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారానికి వచ్చినా బలవంతంగా ఆ పార్టీ ఎమ్మెల్యేలను, ఎంపిలతోపాటు మాజీ కాంగ్రెస్ నాయకులైన ధనవంతులపై, మంత్రులపై మనీ లాండరింగ్ పద్ధతుల్లో ఆరోపణలు చేస్తుంది. మరికొందరిని అధికార బిజెపిలో చేర్చుకొని వారిని పునీతులను చేసి పార్టీలో అధికారపగ్గాలను అప్పగిస్తుంది. జాతీయ బిజెపి రాజకీయాలలో అందలమెక్కి ఆపరేషన్ పుష్పక్ అని, ఆపరేషన్ బెంగాల్ అని బుల్‌డోజర్ రాజకీయాలని బిజెపి ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, కర్ణాటక, గోవా, మహారాష్ట్ర, హర్యానా, మణిపూర్ లాంటి రాష్ట్రాలలో అధికారాన్ని కైవసం చేసుకుంది. బిజెపి పాలన ప్రాంతీయ పార్టీలకు జీవన్మరణ సమస్యగా మారింది. అది బెంగాల్ ఎన్నికలలో తారాస్థాయికి చేరింది. బిజెపి పార్టీ మోడీ, షాల ద్వయం వ్యూహాలు, ఆలోచనల ప్రకారం నడుస్తుంది. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా నిలబెట్టుకోలేని పరిస్థితి ఏర్పడింది. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యూహకర్తలు, ఎత్తుగడులు పన్నే నాయకత్వం లోపం ఏర్పడింది. గాంధీ, నెహ్రూ కుటుంబీకులలో దమ్మున్న నాయకులు కరవైనారు. దానితో వ్యూహరచన చేసేవారు లేరు. కుటుంబ వారసులు రాహుల్‌గాంధీ, అధ్యక్షురాలు సోనియాగాంధీ మీద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను ఉపయోగించి 2015లో ముగిసిపోయిన కేసును సుబ్రమణ్యస్వామి పిటిషన్ ఆధారం చేసుకొని మనిలాండరింగ్ చేశారు అనే కేసులో రాహుల్‌గాంధీని 10 రోజులు విచారించారు.సోనియాగాంధీకి కూడా ఇ.డి సమాన్లు పంపారు.వీరిద్దరిని కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలకు దూరం చేస్తూ, కీలక సమయంలో వారిని విచారణకు పిలవడం వలన కాంగ్రెస్ పార్టీని నడిపేవారు లేరు. ఇలాంటి ఎత్తుగడలు రాజకీయాలలో సహజం. కాంగ్రెస్‌ను ముక్త్ భారత్ చేయడం అంతసులభం కాదు. దేశంలో 25 శాతం మంది సాలిడ్ కాంగ్రెస్ సెక్యులర్ ప్రజాస్వామ్యపార్టీ అధికారానికి రావాలని కోరుకునే ఓటర్లు ఉన్నారు. కనుక కాంగ్రెస్‌ను ముక్త్‌భారత్ అంటే ఇండియా నుంచి తొలగించాలనుకోవడం సాధ్యమయ్యేపనికాదు. బిజెపి గెలవాలనుకోవడం తప్పుకాదు. కాంగ్రెస్‌ను దిగజార్చే ప్రయత్నం తప్పు. అందుకు మూల్యం చెల్లించుకోకతప్పదు. కాలమే దేశ దిశ,దశలను నిర్ణయిస్తుంది. 2024 ఎన్నికలు అంత ఈజీ కాదు. ●

# రిపబ్లిక్‌డే పెరేడ్‌కు నావికాదళ మహిళా కమాండర్ నాయకత్వం



**న్యూఢిల్లీ, జనవరి 20:** మహిళా నావల్ ఎయిర్ ఆపరేషన్స్ అధికారి లెఫ్టినెంట్ కమాండర్ దిశ అమృత్ ఈసారి గణతంత్ర దినోత్సవాల పేరేడ్ నావికాదళం బృందానికి సారథ్యం వహిస్తోంది. నౌకాదళం రిపబ్లిక్‌డే బృందంలో 144 మంది యువ నావికులు ఉన్న శకటానికి ఆమె నాయకత్వం వహిస్తారు. నౌకాదళంలో నారీశక్తిని ప్రతిబింబించేవిధంగా ఈ శకటం పేరేడ్‌లో పాల్గొంటుంది. ముగ్గురు వమిళలు, ఐదుగురు అగ్నివీర్‌పురుషులు కూడా ఈ కర్తవ్యపథ్ పేరేడ్‌లో పాల్గొంటారు. దిశతోపాటు మరో మహిళా అధికారి సబ్ లెఫ్టినెంట్ వల్లీ మీనా కూడా ముగ్గురు ప్లాటూన్ కమాండర్స్‌తోపాటు పెరేడ్‌లో ఉంటారు. కర్ణాటకలోని బిఎంఎస్‌కళాశాల ఇంజరీఇంగ్ పట్టభద్రురాలైన 29 ఏళ్ల అమృత్ ఎన్‌సిసి రిపబ్లిక్‌డే టీమ్ 2008కి నాయకత్వం వహించింది. అంతేకాకుండా ఢిల్లీలో జరిగే త్రివిధ దళాల పెరేడ్‌కు ప్రాతినిధ్యం వహించాలన్న పట్టుదలతోపనిచేసింది. 2008 నుంచి రిపబ్లిక్‌డేపెరేడ్‌లో పాల్గొనాలనిభావిస్తోంది. మంగళూరు ప్రాంతానికి చెందిన ఆమె 2016లో నౌకాదళంలోకి వచ్చింది. అండమాన్; నికోబార్ దీవుల్లో మొదటిసారిగా 2017లో పోస్టింగ్ ఇచ్చారు. తమ శకటాన్ని ఈసారి బహుళ ధృక్కోణాలనుంచి కూడా ఎదుర్కొనే సామర్థ్యంతో ఉన్న శక్తిని ప్రతిబింబించేవిధంగా తీర్చిదిద్దినట్లు వైస్ అడ్మిరల్ సూరజ్ బెర్రీ తెలిపారు. శకటం ముందు భాగంలో డార్నియర్ విమానం మహిళా క్రూసిబ్బంది ఉంటారు. నౌకా దళంలో ఉన్న మేకిన్ ఇండియా నమూనాను ప్రనతి నీలగిరి క్లాస్ నౌక, ధృవ్ హెలికాప్టర్ మెరైన్ కమాండోలను దించడం వంటివి ఉంటాయని ఆయన అన్నారు. దేశీయంగా తయారుచేసిన కల్వరి క్లాస్ జలాంతర్గామిని కూడా చిత్రించినట్లు చెప్పారు.

# ఛార్జ్‌షీట్‌లను పబ్లిక్ డొమైన్‌లో ఉంచలేం: సుప్రీం



**న్యూఢిల్లీ, జనవరి 20:** పోలీసులు, సిబిఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలు క్రిమినల్ కేసుల్లో వేసే ఛార్జ్‌షీట్లపై భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. స్వేచ్ఛ పొందేందుకు అవి ప్రజా దస్త్రాలు కావని, వాటిని జన బాహుళ్యంలో ఉంచలేమని స్పష్టం చేసింది. ఛార్జ్‌షీట్లు పౌరులందరికీ అందుబాటులో ఉంచాలని సౌరవ్ దాస్ అనే జర్నలిస్ట్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ సిటీ రవికుమార్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం స్పందించింది. ఛార్జ్‌షీట్ అనేది ప్రజాదస్త్రం కాదు. దానిని ఆన్‌లైన్ వేదికల్లో అందుబాటులో ఉంచలేం. కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్‌లోని నిబంధనలకు ఇది విరుద్ధం అని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెల్లడించింది. ఇందుకు సంబంధించిన విచారణను జనవరి 9నే ముగించింది. తీర్పును రిజర్వ్‌లో ఉంచిన సుప్రీంకోర్టు తాజాగా దానిని వెలువరించింది. ఈ సందర్భంగా ఎఫ్ఐఆర్‌లపై కీలక వ్యాఖ్యలు చేసిన సుప్రీం, కేసుకు సంబంధం లేని అధిక ప్రసంగికులు, ఎన్జీవోలకు ఎఫ్ఐఆర్‌లను ఇవ్వడం దుర్వినియోగానికి దారితీస్తుందని మౌఃకంగా అభిప్రాయపడింది. అయితే ఎఫ్ఐఆర్‌ను ఛార్జ్‌షీట్‌తో సరిపోల్చలేమని పేర్కొంది. పిటిషనర్ తరపున వాదనలు వినిపించిన అడ్వొకేట్ ప్రశాంత్ భూషణ్ సమాచారాన్ని స్వచ్ఛందంగా అందుబాటులో ఉంచడం ప్రతి ప్రభుత్వ విభాగం బాధ్యత అని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఛార్జ్‌షీట్లలో కొంత సమాచారం లీక్ అవడం వంటివి అసత్య వార్తలు, గందరగోళానికి దారి తీస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఎవరు నిందితుడు, నేరాన్ని ఎవరు చేశారనే విషయాలను తెలుసుకునే హక్కు ప్రజలకు ఉందని గుర్తుచేశారు. అయినా వీటిని పబ్లిక్ డొమైన్‌లో ఉంచలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.



# 24 గంటల్లో రాజీనామా చేయండి

## రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడికి కేంద్ర క్రీడాశాఖ అల్టిమేటం

**న్యూఢిల్లీ, జనవరి20:** మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రిజ్‌భూషన్ శరన్‌సింగ్‌కు క్రీడా మంత్రిత్వశాఖ అల్టిమేటం జారీ చేసింది. 24 గంటల్లో తన పదవికి రాజీనామా చేయాలని ఆదేశించినట్లు క్రీడా శాఖ వర్గాలు తెలిపాయి. బ్రిజ్‌ను తప్పించాలని, రెజ్లింగ్ ఫెడరేషన్‌ను రద్దు చేయాలని ఢిల్లీలో ధర్నా చేస్తున్న రెజ్లర్లతో కేంద్ర క్రీడా మంత్రి అనురాగ్ ఠాకూర్ తన నివాసంలో సమావేశమైన తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది. మంత్రిని కలిసిన రెజ్లర్లలో బజరంగ్ పునియా, వినేష్ ఫొగట్, సాక్షి మాలిక్, రవి దహియా ఉన్నారు. బ్రిజ్, రెజ్లింగ్ సమాఖ్యకు వ్యతిరేకంగా వీరితో పాటు దాదాపు 30 మంది సీనియర్ రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్నారు. బ్రిజ్, కొంత మంది కోచ్‌లతో కలిసి లక్నోలోని జాతీయ శిబిరాల్లో మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించారని వినేష్ ఆరోపించారు. కాగా, నేరస్తుడు అనే ముద్రతో పదవికి రాజీనామా చేయడానికి తాను ఇష్టపడనని బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్ అన్నారు. నాపై చేస్తున్న ఆరోపణల విషయంలో రెజ్లర్ల వద్ద ఏవైనా రుజువులు ఉంటే వాటిని బహిరంగపరచండని నేను తొలి రోజే చెప్పా. నాపై లైంగిక వేధింపుల ఆరోపణలు రుజువయితే ఉరిశిక్షకు అయినా సిద్ధంగా ఉన్నానని కూడా చెప్పాను. నేను 10 సంవత్సరాలుగా డబ్ల్యుఎఫ్ఐ అధ్యక్షుడిగా ఉన్నాను. నాపై వచ్చిన ఆరోపణలపై కేసును, సిబిఐ విచారణ సైతం ఎదుర్కొనేందుకు కూడా సిద్ధమే. రెజ్లింగ్ సమాఖ్య, దేశం కంటే నేనేమీ పెద్ద కాదు అని బ్రిజ్ స్పష్టం చేశారు.

# ప్రపంచదేశాల్లో ఆగని కరోనా ప్రతాపం

**67.27 కోట్లకు పెరిగిన కేసులు**
**67.40 లక్షలకు చేరిన మృతులు**

**జెనీవా, జనవరి 20:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ తన ప్రతాపం చూపిస్తూనే ఉంది. వేరియంట్లు, ఉపవేరియంట్లు విజృంభిస్తుండటంతో చిన్నదేశాల్లో మరింత కలవరం వ్యక్తం అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 67.27 కోట్లమందికి కరోనా సోకి వారిలో 67.40 లక్షలమంది చనిపోయారు. మరో 44,857 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 64.41 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.18 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో ఇప్పటికీ 24.41 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 19.97 లక్షలమంది చనిపోయారు. మరో 6903 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.56 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.28 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.91 లక్షల మంది చనిపోయారు. మరో 9459 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.76 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.69 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.15 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.23 లక్షలమంది చనిపోయారు. మరో 17,272 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.59 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.41 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.75 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.45 లక్షలమంది చనిపోయారు. మరో 10,275 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.54 కోట్లకుపైగా నమోదు కాగా మరో 7,59,132 మంది పరిస్థితి ఆందోళన కరంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితు లుంటే వారిలో 2,58,417 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,52,983 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. 19 ద్వీపకల్ప దేశాల్లో మొత్తం 1.38 కోట్లకుపైగా బాధి తులుంటే వారిలో 24,603 మంది చనిపోయారు. రికవరీలు 1.36 కోట్లకు పైగా నమోదుకాగా మరో 1,76,438 మందిపరిస్థితి విష మించిందని ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

# 15 యేళ్లు దాటిన ప్రభుత్వ వాహనాలు ఏప్రిల్ 1 నుంచి తుక్కు కేంద్రాలకు



**న్యూఢిల్లీ, జనవరి 20:** పదిహేనేళ్లు దాటిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన అన్ని వాహనాలను 2023 ఏప్రిల్ 1 నుంచి తుక్కుగా పరిగణించనున్నారు. వాటి రిజిస్ట్రేషన్లను రద్దు చేయనున్నారు. ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్లు, ప్రభుత్వరంగ సంస్థలకు చెందిన బస్సులకూ ఈ నిబంధన వర్తిస్తుంది. ఈమేరకు రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, సైన్యం, శాంతిభద్రతలు, అంతర్గత భద్రతవంటి ప్రత్యేక విధుల కోసం వినియోగించే వాహనాలకు మినహాయింపు ఇచ్చింది. ప్రాథమిక రిజిస్ట్రేషన్ నమోదై 15 ఏళ్లు పూర్తయిన వాహనాలను వదిలించుకోవాలి. వాటిని చట్టప్రకారం రిజిస్టరైన వాహన తుక్కు పరిశ్రమలకు తరలించాల్సి అని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2021..22 బడ్జెట్‌లో వెల్లడించిన విధానం ప్రకారం వ్యక్తిగత వాహనాలకు 20 ఏళ్ల తర్వాత, వాణిజ్య వాహనాలకు 15 ఏళ్ల తర్వాత సామర్థ్య పరీక్షలు తప్పనిసరి. ఏప్రిల్ 1,2022 నుంచి అమలులోకి వచ్చిన ఈ కొత్త విధానం ప్రకారం..పాత వాహనాలను తుక్కుగా మార్చిన తర్వాత వాటి యజమానులు కొనుగోలు చేసే కొత్త వాహనాలకు రహదారి పన్నులో 25 శాతం వరకూ రాయితీ ఇవ్వాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం సూచించింది. ప్రతి 150 కిలోమీటర్లకు ఓ వాహన తుక్కు కేంద్రం ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని కేంద్రమంత్రి గడ్కరీ తెలిపారు. దక్షిణాసియా ప్రాంతంలో మన దేశం పాత వాహనాల తుక్కు మార్పిడి కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశము న్నదన్నారు.

# బిజెపిలో చేరకుంటే బుల్డోజర్లతో ఇళ్లు కూల్చేస్తాం

### *తన వ్యాఖ్యల్ని సమర్థించుకున్న మధ్యప్రదేశ్ మంత్రి*

**భోపాల్, జనవరి 20:** బిజెపిలో చేరకుంటే బుల్డోజర్లతో ఇండ్ల కూల్చివేత తప్పదంటూ మధ్యప్రదేశ్ పంచాయతీశాఖమంత్రి మహేంద్రసింగ్ సిసోడియా చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. 'కాంగ్రెస్ సభ్యులారా వినండి. 2023లోనూ తిరిగి బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుంది. నెమ్మదిగా ఇటు జరగండి. మామా(సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్) బుల్డోజర్ సిద్ధంగా ఉంది' అని మహేంద్రసింగ్ హెచ్చరించారు. గుణ జిల్లాలోని రుతియాయి పట్టణంలో స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మహేంద్రసింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. సింగ్ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. మంత్రి వ్యాఖ్యలు బిజెపి ప్రతిష్ఠను దిగజార్చాయని గుణ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరిశంకర్ విజయవర్గీయ మండిపడ్డారు. తన వ్యాఖ్యల్లో తప్పేమున్నదంటూ మహేంద్రసింగ్ సమర్థించుకుంటున్నారు. 'ఇతర పార్టీలవాళ్లను మా పార్టీలో చేరమంటున్నాను. నేను ఎవరినీ బెదిరించడంలేదు. కాంగ్రెస్‌లో ఇంకా ఏమీ మిగల్లేదు. వారు వచ్చి బిజెపిలో చేరాల్సిందే. చట్టవిరుద్ధమైన పనులు చేసే కాంగ్రెస్‌వారిపై బుల్డోజర్ చర్యలుంటాయ్' అంటూ మరోసారి మహేంద్రసింగ్ పరోక్ష హెచ్చరికలు జారీ చేశారు. పలు నేరాల్లో నిందితులుగా ఉన్నవారి అక్రమ కట్టడాలను బుల్డోజర్లతో కూల్చివేసిన ఘటనలు మధ్యప్రదేశ్‌లో జరిగాయి.



# ఒక్కరోజులో కరోనా కేసులు 145

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,81,650

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 145 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46, 81,505కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,48,815మంది కోలుకోగా 1962మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,728కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,009కి చేరగా, 79,88,464 మంది వరకు కోలుకున్నారు. 1,48,420మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29, 366కి చేరింది. అందులో 67,56,534మంది కోలు కున్నారు. 71,570మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,614 చేరింది. అందులో 40,32,189 మంది కోలుకున్నారు. 40,309మంది మర ణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,589కి చేరింది. అందులో 35, 56,491 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



# మేరీలాండ్ గవర్నర్‌గా భారత అమెరికన్ మహిళ అరుణామిల్లర్

## భగవద్గీతపై ప్రమాణం చేయడంపై ముస్లిం సంస్థ నిరసన

**వాషింగ్టన్, జనవరి 20 :** అమెరికాలోని భారత సంతతి మహిళ అరుణామిల్లర్(58)ను మేరీలాండ్ రాష్ట్రానికి లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎన్నుకున్నారు. ఆ రాష్ట్ర గవర్నర్‌గా ఎన్నికైన తొలి భారత అమెరికన్ మహిళగా ఆమె రికార్డు సాధించారు. హిందువుల ఆధ్యాత్మిక గ్రంథం భగవద్గీతపై ప్రమాణం చేస్తూ ఆమె బాధ్యతలు చేపట్టారు. డెమొక్రాట్ పార్టీ తరపున పోటీ చేసి ఆమె గెలుపొందారు. పలువురు రిపబ్లికన్లు ఆమెకు మద్దతు తెలిపారు. మేరీలాండ్ హౌస్ ఆఫ్ డెలిగేట్స్ ప్రతినిధిగా 2010 నుంచి 2018 వరకు వ్యవహరించారు. అరుణ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి. ఆమె ఏడేళ్ల వయసులో ఉండగా, వారి కుటుంబం అమెరికాకు వెళ్లింది. మిస్సోరీ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుంచి అరుణ డిగ్రీ పూర్తి చేశారు. ఆమె తండ్రి మెకానికల్ ఇంజినీర్‌గా ఐబిఎంలో పని చేశారు. ఆమె ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజినీర్‌గా కెరీర్ ప్రారంభించారు. మేరీలాండ్ గవర్నర్ కావడం తనకు లభించిన గౌరవం అని ఆమె ట్వీట్ చేశారు. ఈ బాధ్యతను వినయపూర్వకంగా స్వీకరిస్తున్నానని పేర్కొన్నారు. అరుణా మిల్లర్ భగవద్గీతపై ప్రమాణం చేయడం పట్ల అక్కడి ఇండియన్ అమెరికన్ ముస్లిం కౌన్సిల్ నిరసన తెలిపింది. హిందూత్వతో తనకు లింకులు ఉన్నందుకు క్షమాపణ చెప్పాలని ఆ సంస్థ డిమాండ్ చేసింది. తన ప్రచారం కోసం హిందూత్వ సంస్థల నుంచి పొందిన నిధులను స్వచ్ఛంద సంస్థలకు విరాళంగా ఇవ్వాలని కూడా ఆ ముస్లిం అతివార సంస్థ డిమాండ్ చేసింది. మిస్సోరీ రాష్ట్ర ట్రెజరర్‌గా భారత అమెరికన్ మరోవైపు భారత సంతతికే చెందిన వివేక్ మాలిక్(45) మిస్సోరీ రాష్ట్ర ట్రెజరర్‌గా ఎన్నికయ్యారు. ఆ రాష్ట్రానికి ట్రెజరర్‌గా ఎన్నికైన మొదటి తెల్లజాతేతరుడు వివేక్ అన్నది గమనార్హం. వివేక్ మాలిక్ హర్యానాలోని రోహ్‌తక్ జిల్లాలో జన్మించారు. విద్యార్థిగా ఆయన అమెరికా చేరుకున్నారు. 2006 నుంచి వివేక్ మిస్సోరీలో న్యాయవాది వృత్తిలో ఉన్నారు. 2011 నుంచి లా ఆఫీసెస్ ఆఫ్ వివేక్ పేరుతో న్యాయసేవల సంస్థను నిర్వహి స్తున్నారు. ట్రెజరర్‌గా పూర్తి సమయం పని చేయడానికి వీలుగా తాను న్యాయ వాది వృత్తిని వదులుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు.

# బహుభార్యాత్వం, నిఖా హాలాలపై కొత్త రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు

**న్యూఢిల్లీ, జనవరి 20:** సుప్రీంకోర్టు ముస్లిం మైనార్టీ వర్గాల్లో జరిగే బహుభార్యాత్వం, నిఖా హాలాలపైదాఖలయిన పిటిషన్లను విచారించేందుకు కొత్తగా ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటుచేసింది. ముస్లిం మతస్తుల్లో అత్యధికంగా ఆచరణలో ఉన్న ఈ విధానం చట్టబద్ధతపై ఈ ధర్మాసనం విచారణచేస్తుంది. చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహాలు ఈసందర్భంగా న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ చేసిన విజ్ఞప్తులనుపరిగణనలోనికి తీసుకుంది. ముస్లిం జనాభాలో బహుభార్యాత్వం, నికా హాలాలా ఆచరణకు ఉన్న రాజ్యాంగ బద్ధతనుఈ ధర్మాసనం విచారణచేస్తుంది. 2018 జులైనెలలోనే ఉపాధ్యాయ్ దాఖలుచేసిన పిటిషన్‌ను రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించింది. ఇప్పటివరకూ ఈ వ్యాజ్యాని జస్టిస్ ఇందిరా బెనర్జీ, జస్టిస్ హేమంత్ గుప్తాల ఆధ్వర్యంలో విచారణ్రజరిపారు. అయితే వీరుపదవీ విరమణ చేయడంతో కొత్తధర్మాసనం ఏర్పాటుచేసారు. ఐదుగురుసభ్యుల బెంచ్‌పై మరికొన్ని ముఖ్యమైన కేసులు విచారణచేయాల్సి ఉందని, ఈ కేసును కూడా పరిగణనలోనికి తీసుకుంటున్నట్లు సిజె చెప్పారు. ఈ కేసు విచారణను గత ఏడాది నవంబరు రెండోతేదీన కూడా ఇదే అంశం ప్రస్తావించినట్లు ఉపాధ్యాయ్ చెప్పారు. గత ఏడాది ఆగస్టు 30వ తేదీ ఐదుగురుసభ్యుల బెంచ్ జస్టిస్ ఇందిరా బెనర్జీ, హేమంత్‌గుప్తా, సూర్యకాంత్, ఎంఎం సుందరేష్, సుధాంశు ధూలియాలను నియమించింది. జాతీయ మానవహక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్, మైనార్టీల కమిషన్‌లను పార్టీలుగాచేర్చి వారి వివరణ కూడా ఇవ్వాలని ఆదేశించింది. వీరిలో ఇందిరా బెనర్జీ, గుప్తాలు గత ఏడాది సెప్టెంబరు 23న, అక్టోబరు 16న రిటైర్ అయ్యారు. ఈధర్మాసనం మళ్లీ ఏర్పాటుచేయాల్సిన అవసరం ఏర్పడింది. బహుభార్యాత్వం, నిఖా హాలాలపై ఎనిమిది పిటిషన్లు పెండింగ్‌లోఉన్నాయి. ఉపాధ్యాయ్ తన పిటిషన్‌లో ఈరెండింటినీ రాజ్యాంగవ్యతిరేకమని, చట్టవ్యతిరేకంగాప్రకటించాలని కోరారు. బహు భార్యాత్వంలో ముస్లిం పురుషుడు నలుగురు భార్యలను పొందవచ్చు. నికా హాలాలా అంటే ఒక ముస్లిం మహిళ తనకు విడాకులిచ్చిన భర్తను తిరిగి వివాహంచేసుకునేందుకు ఏర్పాటు చేసిన మైనార్టీ సాంప్రదాయం. ఈ మహిళ ముందు ఒకరిని వివాహంచేసుకుని ఆ తర్వాత ఆతనికి విడాకులిచ్చి మళ్లీ ఐచ్ఛికంగా వివాహం చేసుకోవచ్చు. సర్వోన్నత న్యాయస్థానం ఈ పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ రాజ్యాంగధర్మాసనానికి నివేదించింది.



# వ్యాక్సిన్‌తో తగ్గని కరోనా - ఫైజర్ సిఇఒకి చుక్కలు చూపించిన జర్నలిస్టులు

**న్యూఢిల్లీ, జనవరి 20:** ఫైజర్ సిఇఒకు చేదు అనుభవం దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరంకు హాజరైన ఫైజర్ సిఇఒ అల్బర్ట్ బౌర్లకు చేదు అనుభవం ఎదురయింది. కరోనా కట్టడి విషయంలో ఫైజర్ వ్యాక్సిన్ తీసుకున్నా, ఫలితం మాత్రం అంత గొప్పగా లేదంటూ కొందరు మీడియా ప్రతినిధులు అల్బర్ట్‌ను ప్రశ్నించారు. వరల్డ్ ఎకనామిక్ సదస్సు నుంచి బయటకు వచ్చి రూంవైపు అడుగులు వేస్తుండగా అల్బర్ట్‌ను చుట్టుముట్టారు మీడియా ప్రతినిధులు. మానవళిని తప్పుదోవ పట్టించి, అసత్యాలు, అబద్ధాలతో తప్పుడు ప్రచారం చేశారని, వ్యాక్సిన్ల విక్రయించేముందు ఎంతో భరాసా ఇచ్చినా అవేవీ అమలు కాలేదని ప్రశ్నించారు. ఫైజర్ కంపెనీని నమ్మి వ్యాక్సిన్లు తీసుకున్న ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంత జరిగినా, అల్బర్ట్ మాత్రం నోరు మెదపలేదు. వ్యాక్సిన్ వల్ల వైరస్ సంక్రమణ పూర్తిగా ఉండదని ముందుగానే తెలిసినా దాన్ని రహస్యంగా ఉంచారా అని విలేకరులు ప్రశ్నించారు. కరోనా వల్ల చనిపోయిన వారికి ఏం సమాధానం చెబుతావని నిలదీశారు. నీ మీద ఎందుకు క్రిమినల్ కేసులు పెట్టకూడదని అడిగినా, అల్బర్ట్ మాత్రం మౌనంగా ఉండిపోయారు. కరోనా విక్రయాల ద్వారా 2.3 బిలియన్ డాలర్లు ఫైజర్‌కు వచ్చాయని, అసలు ఈ మొత్తం వ్యాక్సిన్ తతంగం వెనక ఎవరు కమీషన్లు ఇచ్చారని అడిగారు. కరోనా వ్యాప్తిని అడ్డుకుని మానవుల ప్రాణాలు కాపాడాలన్న ఉద్దేశ్యంతో 2020 ఏప్రిల్‌లో వ్యాక్సిన్‌ను తీసుకొచ్చింది ఫైజర్. అమెరికా ప్రభుత్వం ఆమోదించిన తొలి కొవిడ్ కట్టడి వ్యాక్సిన్ కూడా ఇదే. ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు ఫైజర్‌ను మాత్రమే ఎంపిక చేసుకున్నాయి. దాదాపు ఒకటిన్నర బిలియన్ డోసులను ఫైజర్ విక్రయించినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. వ్యాక్సిన్లు తీసున్న కొందరిలో గుండెపోటు సమస్యలు తలెత్తాయని ఫిర్యాదులు వచ్చినా, అవి వ్యాక్సిన్ వల్లే వచ్చాయని శాస్త్రీయంగా పూర్తిస్థాయిలో నిరూపితం కాలేదు.

# ఎకె-47లను మించిన ఎకె-203 ఉత్పత్తి చేస్తున్న భారత్

**న్యూఢిల్లీ, జనవరి 20:** ప్రపంచ ఆయుధ చరిత్రలో ఏకే-47 తుపాకులు విప్లవాత్మకం అని చెప్పాలి. ఆటోమేటిక్ రైఫిళ్లలో ఇంతటి విధ్వంసకారి మరొకటి లేదు. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా ఈ రష్యా తయారీ తుపాకీ కనిపిస్తుంది. సైనికులు వద్దే కాదు, ఉగ్రవాదులు, అసాంఘిక శక్తుల చేతుల్లోనూ ఏకే-47 తుపాకులు ఉంటున్నాయి. 40వ దశకంలో ఈ తుపాకీ రూపుదాల్చింది. ఇప్పటివరకు దీనికి సంబంధించి పలు వెర్షన్లు వచ్చాయి. అయితే అన్ని వెర్షన్లను మించి ఏకే-200 సిరీస్‌లో అత్యాధునిక అస్సాల్ట్ రైఫిల్‌ను ఇప్పుడు భారత్ ఉత్పత్తి చేస్తోంది. దీని పేరు ఏకే-203. భారత్-రష్యా సంయుక్త భాగస్వామ్యంతో అమేథీలోని కోర్వా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో తొలి బ్యాచ్ తుపాకులు తయారయ్యాయి. ఇది 7.62 ఎంఎం తుపాకీ. త్వరలోనే ఈ తుపాకులు భారత సైన్యం చేతికి అందనున్నాయి. ప్రపంచ ప్రసిద్ధికెక్కిన బ్రాండ్ కలాష్నికోవ్‌కు చెందిన ఏకే-200 సిరీస్ అస్సాల్ట్ రైఫిళ్లను ఉత్పత్తి చేయడం ప్రారంభించిన తొలిదేశం భారత్ కావడం విశేషం. భారత సైన్యం ఇప్పటి వరకు ఇన్సాస్ రైఫిళ్లను వినియోగిస్తోంది. ఇకపై ఇన్సాస్ స్థానంలో ఏకే-203 రైఫిళ్లు ఉపయోగించనున్నారు. ఈ తుపాకుల రేంజీ గరిష్టంగా 800 మీటర్లు. నిమిషానికి 700 రౌండ్లు కాల్చవచ్చు. కాగా ఏకే-47 తుపాకులను 1946లో రష్యా మిలిటరీ ఇంజినీర్ మిఖాయిల్ కలాష్నికోవ్ డిజైన్ చేశారు. ఆయన పేరు మీదగానే ఈ తుపాకులకు ఏకే (ఆటోమేట్ కలాష్నికోవ్) అని నామకరణం చేశారు.



# ఉక్రెయిన్‌కు అమెరికా స్ట్రైకర్ వాహనాలు - మరో 2.5 బిలియన్ డాలర్ల ప్యాకేజీ

న్యూఢిల్లీ, జనవరి 20: ఉక్రెయిన్ భద్రతకు అమెరికా మరో 2.5 బిలియన్ డాలర్ల భారీ ప్యాకేజీని ప్రకటించింది. ఈ ప్యాకేజీలో భాగంగా మరిన్ని అత్యాధునిక ఆయుధాలను యుద్ధక్షేత్రానికి తరలించనుంది. వీటిల్లో స్ట్రైకర్ ఆర్మ్ వెహికల్స్, బ్రాడ్లీ ఫైటింగ్ వాహనాలను అందచేస్తున్నట్లు పేర్కొంది. హిమపాతం తగ్గాక రష్యా దళాలతో జరిగే కీలక పోరాటాల్లో ఈ వాహనాలు ముఖ్యపాత్ర పోషించనున్నాయి. ఉక్రెయిన్‌కు మరింత సాయంపై సంకీర్ణ మిత్ర దేశాలు జర్మనీలో భేటీ కావడానికి ఒకరోజు ముందు అమెరికా ఈ ప్యాకేజిని బహిర్గతం చేయడం విశేషం. దీంతో ఇప్పటి వరకు అమెరికా నుంచి దాదాపు 27 బిలియన్ డాలర్ల సాయం ఉక్రెయిన్‌కు చేరినట్లవుతుంది. ఉక్రెయిన్‌కు ప్రపంచ మద్దతును సమీకరించే పనిని అమెరికా కొనసాగిస్తుంది. మా మిత్రుల నుంచి అద్భుతమైన సంఘీభావం లభించడాన్ని మనం చూస్తున్నాం. ఉక్రెయిన్‌కు మద్దతు ఇవ్వడానికి తరలివచ్చిన దేశాలను అభినందిస్తున్నాం. రష్యా ఏకపక్షంగా యుద్ధ విరమణ చేయాలి. అప్పటి వరకు మేము సమష్టిగా ఉక్రెయిన్ పక్షాన నిలబడాతం అని అమెరికా మంత్రి ఆంటోనీ బ్లింకన్ పేర్కొన్నారు. సరికొత్త ఆయుధ ప్యాకేజీలో 90 స్ట్రైకర్ ఆర్మ్ పర్సనల్ క్యారియర్లు, 59 బ్రాడ్లీ ఇన్‌ఫాంట్రీ ఫైటింగ్ వాహనాలు కూడా ఉండనున్నాయి. ఉక్రెయిన్ సైన్యానికి అవసరమైన సాయుధ వాహనాల సరఫరాను అమెరికా గణనీయంగా పెంచుతోంది. దీంతోపాటు ఈ ప్యాకేజీలో హిమార్స్ రాకెట్ వ్యవస్థల మందుగుండు సామగ్రిని కూడా తరలిస్తోంది. ఇప్పటికే ఈ రాకెట్ వ్యవస్థ రష్యా దూకుడును భారీగా మందగింపచేసింది. ఈ ప్యాకేజీలో ఉక్రెయిన్‌కు ఒక నిరాశ కూడా ఎదురైంది. అమెరికా వినియోగించే ఎం1 అబ్రామ్ ట్యాంకులను మాత్రం కీవ్‌కు ఇవ్వడం లేదు. ఇప్పటికే అమెరికన్లు ట్యాంకులు పంపకుండా తమ లెపర్డ్ ట్యాంకులు తరలించాలని ఎగదోస్తున్నారని జర్మనీ గుర్రుగా ఉన్న విషయం తెలిసిందే.

# కరోనా తర్వాత 18 నెలల వరకు మరణం ముప్పు

**న్యూఢిల్లీ, జనవరి 20:** కరోనా మహమ్మారి గురించి శాస్త్రవేత్తలు ముఖ్యమైన హెచ్చరిక చేస్తున్నారు. కరోనా ఇన్ఫెక్షన్ బారినపడి రికవరీ అయిన వారు ఏడాదిన్నర పాటు చాలా జాగ్రత్తగా ఉండాలని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలని సూచిస్తున్నారు. ఎందుకంటే ఈ వైరస్ బారిన పడిన తర్వాత 18 నెలల వరకు మరణించే ప్రమాదం ఉంటుందని చెబుతున్నారు. కరోనా ఇన్ఫెక్షన్ బారినపడని వారితో పోలిస్తే, ఇన్ఫెక్షన్‌కు గురైన వారు పలు గుండె సమస్యలు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు. ఇది మరణానికి దారితీయవచ్చని సందేహం వ్యక్తం చేస్తున్నారు. యూరోపియన్ సొసైటీ ఆఫ్ కార్డియాలజీకి చెందిన కార్డియో వాస్క్యులర్ రీసెర్చ్ అనే జర్నల్‌లో ఈ అధ్యయన ఫలితాలు నమోదయ్యాయి. శాస్త్రవేత్తలు 1,60,000 మందిపై పరిశోధన చేశారు. కరోనా బారినపడి కోలుకుంటున్న వారిని ముఖ్యంగా యేడాది పాటు అయినా జాగ్రత్తగా పరిశీలిస్తూ ఉండాలని వీరు సూచిస్తున్నారు. ఆ కాలంలో గుండె సంబంధిత సమస్యలు బయటపడతాయని చెబుతున్నారు. ముఖ్యంగా కరోనా ఇన్ఫెక్షన్‌కు గురైన తర్వాత మొదటి మూడు వారాల్లో మరణించే ముప్పు 81 రెట్లు అధికమని, ఆ తర్వాత 18 నెలల కాలంలో మరణ రిస్క్ ఐదు రెట్లు అధికంగా ఉంటుందని వీరు అంటున్నారు. కరోనా ఇన్ఫెక్షన్‌కు లోనై, తీవ్ర దశలో ఉంటే గుండె జబ్బులు ఏర్పడే ప్రమాదం నాలుగు రెట్లు అధికంగా ఉంటుంది.

# నారా లోకేష్ ఎవరు..? నామినేట్ చేస్తే పదవిలోకి వచ్చాడు.. సర్పంచు అయ్యాడా.. వార్డు మెంబర్ అయ్యాడా..

## – రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఫైర్!

**అనంతపురం, జనవరి 20 ప్రభాతవార్త బ్యూరో** నారా లోకేష్ ఎవరు..? ఎప్పుడైనా అసెంబ్లీకి ఎన్నికయ్యాడా..? నామినేటెడ్ చేస్తే పదవిలోకి వచ్చాడు.. సర్పంచు అయ్యాడా.. వార్డుమెంబర్ అయ్యాడా అతని గురించి మేమేమి ఆలోచించేదని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండి పడ్డారు. శుక్రవారం అనంతపురంలో విలేకర్లుతో మాట్లాడారు. లోకేష్ పాదయాత్రను అడ్డుకునేందుకే ప్రభుత్వం జీఓ తెచ్చిందా..? అని విలేకెరులు ప్రశ్నించగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పై విధంగా స్పందించారు. ఇంకా ఏం మాట్లాడారంటే.. మేం అధికారంలోకి వస్తే అది పీకుతాం.. ఇది పీకుతామని మాట్లాడుతున్నారు. మేం ఇప్పుడు అధికారంలో ఉన్నాం.. పీకాలనుకుంటే ఎంతసేపు. అయ్యన్న పాత్రుడు ఆక్రమించుకుని నిర్మించిన కట్టడాలను కూలగొట్టే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. నిబంధనల ప్రకారమే ప్రభుత్వం పనిచేస్తుంది. మీ మీద కేసులు పెట్టే పరిస్థితులు మీరే కల్పించుకున్నారు. మీ తప్పిదాలను కప్పి పుచ్చుకోవడానికి ప్రభుత్వం ఏది పడితే అది మాట్లాడతారా.. నేను మగోడిని కాదో లేదో ఆవిడకే తెలుసు అంటూ రోజాను ఉద్దేశించి మాట్లాడతావా..ఇంత నీచపు సంస్కృతికి టిడిపి దిగజారుతోంది. ఆ పార్టీ ఆవిర్భావం నుంచి పని చేస్తున్న సీనియర్ నాయకులు సిగ్గుతో తలదించుకోవాలి. రామారావు విలువలకు తిలోదకాలు ఇచ్చారు. రామారావు గౌరవాన్ని సమాధి చేస్తున్నారు. అక్రమ సంపాదనలతో పార్టీని సర్వనాశనం చేశారు. ఐదేళ్ల మీకు అధికారం ఇస్తే ప్రజలను వంచించి మోసగించడంతో తిరస్కరించారు. ప్రజాధనాన్ని దోచుకుని దాచుకోవడంతో మదమెక్కి మాట్లాడుతున్నారు. ఖబడ్దార్ అయ్యన్న పాత్రుడా.. మీ తీరు మార్చుకోకుండా ఇలాగే మాట్లాడితే దాని పర్యవసనాలు 2024 తర్వాత కాదు ఇప్పుడే ఉంటాయి.. చెత్తపార్టీలోని చెత్త నాయకులు సర్వేల పేరుతో వారి కార్యకర్తలను కూడా మోసం చేస్తున్నారు. మళ్లీ గెలుస్తాం గెలుస్తామని చెబుతున్నారు. తెలుగు దేశం పార్టీలో 420లు నాయకత్వం వహిస్తున్నారు. ఈ 420 గాళ్లు ఫేక్ సర్వేలను ప్రచారం చేస్తూ కేడర్‌లోని ఆశలను చావకుండా కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే అదే అస్త్రంగా ప్రయోగించి జగన్‌మోహన్‌రెడ్డి మీద, వైకాపా పార్టీ ఎమ్మెల్యేల మీద ఎంతగట్టిగా మాట్లాడితే అంత ఇదిగా ప్రజలు నమ్ముతారని అనుకుంటున్నారు. ప్రజలకు తెలీదా.. టిడిపి ప్రభుత్వంలో ఏ ఇంటికి ఎంత లబ్ది జరిగిందనేది. ఇప్పుడు జగనన్న 40 నెలల్లో పరిపాలనలో ఎంత లబ్ది జరిగింది జనాలకు అర్థం చేసుకోలేరా.. మంచి చేసిన వాళ్లను ప్రజలు ఆదరించరా.. మినిమం కామన్ సెన్స్ ప్రజలకు లేదను కుంటున్నారా.. మీకు లేకపోయి ఉండొచ్చు. లేదా మీరు నటిస్తుండొచ్చు. మీ కార్యకర్తలను మోసం చేస్తుండొచ్చు. తెలుగు దేశం పార్టీ ఉనికే లేదు. 150 నియోజకవర్గాల్లో టిడిపికి లీడర్‌షిప్ లేదు. ప్రతిపక్షంగా నిర్వహించాల్సిన పాత్రే లేదు. వీధుల్లోకి వచ్చి జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేలను తిట్టడం తప్ప సాధించిందేమీ లేదు. పవన్‌కళ్యాణ్ పార్టీ పెట్టిందే చంద్రబాబును అధికారంలోకి తెచ్చేందుకు. ఇద్దరూ విడిపోయినట్లు నటించి ఇప్పుడేమో అందరూ కలిసి జగన్‌మోహన్‌రెడ్డిని ఓడిస్తామంటున్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించలేరన్నారు.





## యువతే భారతదేశ వెన్నెముక – మంత్రి రోజా

**నగరి, జనవరి 20 ప్రభాతవార్త:** యువత శక్తికి ప్రతిరూపమని మంత్రి రోజా పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ఫ్రెషర్స్‌డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేడు ఇండియా, యంగ్ ఇండియాగా మారిందని యువతతో తొణికసలాడుతోందని దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందని తెలిపారు. యువత ఆత్మ విశ్వాసంతో జీవిత గమ్యాన్ని సాధించడానికి చేతిలోనే ఉందని తెలిపారు. యువత ఆత్మ విశ్వాసంతో జీవిత గమ్యాన్ని సాధించడానికి నిరంతరం కృషి చేయాలని కోరారు. చదువుకు ధనిక పేద తేడా లేదని అంతేగాక విద్య గౌరవాన్ని హోదాను, ధనం మొదలగు బహుళ ప్రయోజనకారి అని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆకాంక్షలను నెరవేర్చి వారి కళ్ళలో సంతోషాన్ని చూడాలని సూచించారు. విద్యార్థి దశలో సరదా, స్థారకత ముఖ్యమని తెలిపారు. స్వామి వివేకానంద మాటలను ఉటంకిస్తూ వంద మంది యువతతో దేశ దశ-దిశ మార్చవచ్చని తెలిపారని దీనిని బట్టి యువతలో దాగి ఉన్న శక్తిని గుర్తించాలని కోరారు. నగరి నియోజకవర్గం కళాశాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తూనే ఉంటానని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. వేణుగోపాల్ మాట్లాడుతూ కళాశాల విద్యలో అనేక మార్పులు వచ్చాయని కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్స్, పారిశ్రామిక సంస్థల్లో ఇంటర్‌షిప్ వంటి కార్యక్రమాలు ప్రవేశపెట్టారని తెలియజేశారు. కార్యక్రమంలో మండల పురపాలక ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నేతలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుంచి విజయ వాడ-విశాఖ రైలు మార్గం పనులు – రైళ్ల రాకపోకలకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, జనవరి 20 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వేట్రాక్ పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విజయవాడ డివిజన్ పరిధిలోని విజయవాడ-విశాఖపట్నం సెక్షన్, రేగుపాలేం-నర్సీపట్నం రైల్వే స్టేషన్ల మధ్య చేపట్టిన రైలు మార్గం అభివృద్ధి పనుల కారణంగా రైల్వే ట్రాఫిక్ వ్యవస్థను బ్లాక్ చేసి యుద్ధ ప్రతిపాదికన పనులు చేపట్టేందుకు ఈ మార్గంలో తిరిగే కాకినాడ-విశాఖపట్నం-కాకినాడల మధ్య తిరిగే నెంబర్ 17267/68 మెమోరైళ్లను ఈనెల 21, 22, శని, ఆది వారాల్లో రద్దు చేశారు. అలాగే ఈనెల 21, 22 తేదీల్లో గుంటూరు నుంచి విశాఖ వెళ్లే నెంబర్ 17239 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 22, 23 తేదీల్లో ఆది, సోమవారాల్లో విశాఖ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17240 సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైళ్లను సామర్లకోట- విశాఖపట్నం-సామర్లకోటల మధ్య పాక్షికంగా రద్దుచేశారు. ఈ తేదీలలో సింహాద్రి ఎక్స్‌ప్రెస్ గుంటూరు-సామర్లకోట- గుంటూరులమధ్య మాత్రమే తిరుగుతుంది. ఈ నెల 21, 22 తేదీల్లో శని, ఆదివారాల్లో విజయవాడ- విశాఖపట్నం-విజయవాల మధ్య తిరిగే నెంబర్ 12718/17 రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను తుని-విశాఖ-తునిల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. దీంతో ఈ తేదీల్లో రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ విజయవాడ-తుని-విజయవాడల మధ్య మాత్రమే తిరుగుతుదని రైల్వే వర్గాలు తెలిపాయి.

## ఓటమి భయంతోనే వ్యక్తిగత విమర్శలు

### – మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీ చరణ్



**అనంతపురం, జనవరి 20 ప్రభాతవార్త బ్యూరో** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతోనే టీడీపీనేతలు ముఖ్యమంత్రిపైన మంత్రులపైన వైసీపీ ఎమ్మెల్యేలపైన వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ విమర్శించారు. అనంతపురం నగరంలో శుక్రవారం జరిగిన జెసిఎస్ కన్వీనర్ల సమావేశంలో మంత్రి ఉషాశ్రీ చరణ్ పాల్గొన్నారు. అనంతరం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడప వద్దకు వెళ్తున్నాయన్నారు. సంక్షేమ పథకాల వల్ల ప్రజలంతా వైసీపీ వైపే ఉన్నారని, లబ్దిదారులు సంక్షేమ పథకాల పట్ల ఆనందంగా ఉన్నారన్నారు. అయితే దీనిని ఓర్వలేని ప్రతిపక్షాలు వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని అందులో భాగంగానే అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయన్నారు. అదే విధంగా తనపై, తన ఆస్తులపై టీడీపీనేతలు చేస్తున్న దుష్ప్రచారంపై తను ఒకటే సవాల్ విసురుతున్నానని, ఎన్నికల అఫిడవిట్‌లో నేను చూపిన ఆస్తులకు మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి ఆస్తులపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. నా ఆస్తి హనుమంతరాయ చౌదరికి ఇస్తానని, హనుమంతరాయ చౌదరి ఆస్తులు నాకు ఇస్తారా అని ఆమె సవాల్ విసిరారు. పట్టాభూములు కొంటే తప్పేముందని ఆమె విమర్శించారు. జెండా అజెండా లేని ప్రతిపక్ష పార్టీల భవితవ్యం రానున్న రోజుల్లో తేటతెల్లం అవుతుందని ఆమె స్పష్టం చేశారు. అదే విధంగా ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల ప్రజలంతా వైకాపా వైపే ఉన్నారని, 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో కొడతామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## నర్సీపట్నంలో సిఎం జగన్ సభ చూసి అయ్యన్నపాత్రుడు, కుప్పం సభ చూసి చంద్రబాబు సైకోల్లా మారిపోయారు

### డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు

**విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త** ప్రతిపక్ష నేత నియోజకవర్గంలో కూడా అభివృద్ధి బావుట ఎగరవేసిన నేత సీఎం జగన్మోహన్‌రెడ్డి అని ఏపీ రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు వ్యవస్థ మంచిది కాదంటున్న టీడీపీ నేతలు, ఎందుకు మంచిది కాదో చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఉదయాన్నే ఇంటింటింకి వెళ్లి పింఛన్లు ఇవ్వడం తప్పా అని ప్రశ్నించారు. టీడీపీ నేతల ఇంట్లో మీ నానమ్మ, మీ అమ్మమ్మ, తాతయ్యాలకు పింఛన్లు ఇవ్వడం తప్పా... ఒక్కసారి వాళ్ళను వెళ్ళి అడగండి మీకే తెలుస్తుంది. సంక్షేమ కార్యక్రమాలు కోసం మీ ఇంటికి వచ్చి దరఖాస్తు చేయడం తప్పా అని అన్నారు. లంచాలు మాట వినబడకుండా వివక్ష లేకుండా అర్హత ప్రకారం సంక్షేమ కార్యక్రమాలు ఇవ్వడం మీకు మంచిది కాదు... వాలంటీర్లు వలన టీడీపీ నేతలకు వచ్చిన ఇబ్బంది ఏమిటో అందరికి అర్థం అయిందని అన్నారు. వాలంటీర్లుపై కొంతమంది కొన్ని పత్రికలు తప్పుడు ప్రచారం చేయడం అమానుషం అని తెలిపారు. జన్మభూమి కమిటీలలా వాలంటీర్లు దోచుకోలేదు అని, సర్పంచ్ ల అధికారులకు జన్మభూమి కమిటీలు ద్వారా చంద్రబాబు చెక్ పెట్టారు. టీడీపీ నేతలకు ప్రతి విషయం పచ్చకామర్లవాడికి ప్రతీది పచ్చగానే కనబడుతుందని అన్నారు. వారికి ఏవిధానం నచ్చదు పేదప్రజలకు మంచి జరగడం అసలు నచ్చదు అని అన్నారు.

## ప్రత్యేక హోదా కోసం యాత్ర చేసి తీరుతాం

### – బస్సుయాత్రను అడ్డుకోవడం దుర్మార్గపు చర్య

### – సిపిఎం నేత పేనుమల్లి మధు, చలసాని శ్రీనివాస్

**హిందూపురం టౌన్, జనవరి 20 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకహోదా కోసం తలపెట్టిన బస్సు యాత్రను చేసి తీరుతామని సిపిఎం నాయకులు పేనుమల్లి మధు, చలసాని శ్రీనివాస్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్యాయంగా విడగొట్టి పార్లమెంట్ సాక్షిగా పది సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తామని హామి ఇచ్చి ఇవ్వకుండా బిజెపి రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందన్నారు. హక్కుగా రావాల్సిన ప్రత్యేకహోదా సాధన కోసం శుక్రవారం హిందూపురం నుండి ఇచ్ఛాపురం వరకు బస్సు యాత్రకు తలపెడితే రాష్ట్ర ప్రభుత్వం బస్సు యాత్రను అడ్డుకునేవిధంగా దుర్మార్గపు చర్యలకు పాల్పడుతోందని ఫైర్ అయ్యారు. బస్సు యాత్ర అడ్డుకునేందుకు వైకాపా ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ నెంబర్-1 బ్రిటీష్ పాలనకు అద్దం పడుతోందన్నారు. వైకాపా ప్రభుత్వం బస్సు యా త్రకు అనుమతి నిరాకరించడంతో యాత్ర కొరకు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా ప్రతే



్యకహోదా కోసం చేపట్టే బస్సు యాత్రకు మూడు రోజుల్లో అనుమతి ఇవ్వాలంటూ కోర్టు ఆదేశించిందన్నారు. మూడు రోజుల్లో ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోతే కోర్టు ఆదేశాలతో యాత్ర చేపట్టవచ్చని న్యాయస్థానం తెలిపినట్లు వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ వైకాపాకు కొమ్ము కాస్తూ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారన్నారు. హిందూపురం నుండి చేపట్టే బస్సు యాత్రకు స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌లు తమకు మద్దతు తెలపాలని కోరారు. న్యాయస్థానం నుండి ఆదేశాలు అందిన వెంటనే హిందూపురం నుండి బస్సు యాత్ర ప్రారంభిస్తామన్నారు. ప్రత్యేక హోదా కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచుతాన్నారు. ప్రత్యేక హోదా విషయంలో రెండు ప్రభుత్వాలు అవలంభిస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు బాబావలి, రాజేంద్ర, చంద్రశేఖర్‌రెడ్డి, సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రీమియం లీగ్ 2023 క్రికెట్ ఫైనల్స్‌లో విజయఢంకా మోగించిన ఎఆర్ పోలీస్ జట్టు



క్రికెట్ విజేతలకు బహుమతి ప్రధానం చేస్తున్న మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్.

### – విజేతలకు వరుసగా రూ.50 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు నగదు బహూకరణ

### – రెండు వారాలుగా హోరాహోరీగా కొనసాగిన క్రికెట్ టోర్నమెంట్స్

**జగ్గయ్యపేట, జనవరి 20, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ఆర్టీసి డిపో క్రీడా మైదానంలో హోరాహోరీగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన బివి సాగర్ మెమోరియల్ జగ్గయ్యపేట ప్రీమియర్ లీగ్-2023 క్రికెట్ టోర్నమెంట్స్‌లో ఉత్తమ ప్రతిభతో ఫైనల్స్‌కు చేరిన ఏఆర్ పోలీస్ వర్సెస్ త్రినేత్ర జట్టు శుక్రవారం తుది సమరంలో సర్వశక్తులు వడ్డాయి. తుదకు ఏఆర్ పోలీస్‌జట్టు విన్నర్స్ కప్‌ను కైవశం చేసుకుంది. విజేతలకు వరుసగా రూ.50 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు నగదుతో జ్ఞాపికలు, సర్టిఫికెట్లను మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బహూకరించారు. ఏఆర్ పోలీస్ టీమ్ కెప్టెన్ గరిక శ్రీను, త్రినేత్ర జగ్గయ్యపేట టీమ్ కెప్టెన్ జిలాల్, తృతీయ స్థానం సాధించిన స్టార్ లెవెన్ చిల్లకల్లు జట్టు కెప్టెన్ షేక్ జిలానీలకు, జట్ట సభ్యులకు శుక్రవారం సాయంత్రం ఫైనల్స్ అనంతరం బహుమతి ప్రధానోత్సవం జరిగింది. అతిథులు నెట్టెం రఘురామ్, శ్రీరాం రాజగోపాల్ క్రికెటర్లను అభినందించారు. టోర్నమెంట్స్‌కు బహుమతులను ఏర్పాటుచేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, శ్రీలక్ష్మి ట్రాన్స్‌పోర్ట్ అధినేత శ్రీరాం ధనుంజయ (చినబాబు)లను, టోర్నమెంట్స్ నిర్వహించిన చెరుకూరి అనిల్‌కుమార్, పల్లెపోగు క్రాంతి కుమార్, పాటి అరవింద్, గుంటుపల్లి నవీన్, కటకం నరేష్‌లను సభాముఖంగా ప్రశంశించారు. ఈసందర్భంగా అతిథులు రఘురామ్, రాజగోపాల్ మాట్లాడుతూ ఆటలు ప్రతి ఒక్కరికి శారీరక దారుఢ్యాన్ని, మానసిక వికాసాన్ని అందిస్తాయన్నారు. ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకల్లో భాగంగా భారీ ఎత్తున క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహించటం స్ఫూర్తి దాయకమని నిర్వాహకులను ప్రశంశించారు. క్రికెట్‌తోపాటు స్విమ్మింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, పర్వతారోహణ వంటి పోటీల్లో పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి జగ్గయ్యపేట ఖ్యాతిని ఇనుమడింపజేసిన క్రీడాకారులు ఈగడ్డపై ఉండటం గర్వకారణ మన్నారు. కాగా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం చినబాబు, షేక్ సత్తార్, మేకా వెంకటేశ్వర్లు, ధూళిపాళ లక్ష్మణరావు, గింజుపల్లి రమేష్, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, కౌన్సిలర్లు గెల్లా సంధ్యారాణి, కంచేటి గీతారాణి, సంగెపు బుజ్జిబాబు, నకరికంటి వెంకట్, గొట్టె నాగరాజు, సామినేని మనోహర్, టిడిపి నాయకులు సూర్యదేవర రాంప్రసాద్, ఇర్రి నరసింహారావు, సయ్యద్ అన్వర్, కర్ల జోజి, మొగిలి శ్రీను, చిలుకూరి కార్తీక్, కళ్యాణం సూర్యప్రకాష్, మీసాల చిట్టిబాబు, పున్నా ఉపేంద్ర, తాటి రామారావు, చెరుకూరి సాంబ శివరావు, ఎం విజయ్, ఎనికే గోపి, కారుపాటి వినోద్, కొత్తమాసు రామారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌లో 168వ రోజు నిరుపేదలు, కార్మికులు 656 మంది భోజనాలు చేసి క్షుద్బాధను తీర్చుకున్నారు.

# దక్షిణ భారత వాలీబాల్ పోటీలు ప్రారంభించిన టిటిడి చైర్మన్

**బంగారుపాళ్యం, జనవరి 20 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం రాత్రి దక్షిణ భారత వాలీబాల్ పోటీలను తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలను చెన్నైబ్రిడ్జి ఆధ్వర్యంలో రూపే ఫ్రైమ్ వాలీబాల్ పోటీలు జరుగుతున్నాయి. తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాలకు చెందిన ఆహ్వానిత వాలీబాల్ క్రీడాకారులచే ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఈ పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు సైతం ఎంతో ముఖ్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వున్న క్రీడాకారులను వెలికి తీయడానికి ఇలాంటి పోటీలు నిర్వహించడం ఎంతో ఉపయోగకరమన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యతో పాటు క్రీడలకు సైతం తగిన ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఆయన కేరళ మహిళా పోలీస్ జట్టు, ఎస్ఆర్ఎం మహిళా జట్ల క్రీడాకరులను పరిచయం చేసుకొన్నారు. మండలం లోని వైకాపా నాయకులు, పలువురు క్రీడాకారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం నుండి ఈ పోటీలు మూడు రోజుల పాటు జరుగుతాయని చెన్నై బ్రిడ్జ్ సిఇఒ కిరణ్‌కుమార్ తెలిపారు.



మొదటి రోజు పురుషుల విభాగంలో తమిళనాడు పోలీస్, మద్రాసు యూనివర్సిటీ జట్లు పోటీ పడగా తమిళనాడు పోలీస్ జట్టు విజేతగా నిలిచింది. అనంతరం మహిళా విభాగంలో కేరళ మహిళా పోలీస్ జట్టు, తమిళనాడు ఎస్ఆర్ఎం మహిళా జట్లు పోటీ పడ్డాయి. ఇరుజట్లు గెలుపుకోసం హోరా హోరీగా పోరాటం సాగించాయి. ఈ కార్యక్రమంలో చెన్నై బ్రిడ్జ్ నిర్వాహకులు విక్రాంత్‌రెడ్డి, అమ్మిరెడ్డి, మహేష్‌రెడ్డి, పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, మాజీ జడ్పీ ఛైర్మన్ కుమార్‌రాజా, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు తులసీరెడ్డి, కోశాధికారి మురారి, ఎంపిపి అమరావతమ్మ, జడ్పీటిసీ సోమశేఖర్, వైస్ ఎంపిపి శిరీష్‌రెడ్డి, ఎఎంసి ఛైర్మన్ నారే సోమశేఖర్, సింగిల్‌విండో ఛైర్మన్ దత్తాత్రేయరెడ్డి, మాజీ జిల్లా వాలీబాల్ కోచ్ సుదర్శన్‌నాయుడు, సర్పంచ్ కృష్ణమూర్తి ఉమాదేవి, ఎంపిటిసీ ఉషారాణి, జిల్లాలోని పలువురు పిఇటిలు, వాలీబాల్ క్రీడాకారులు, పరిసర గ్రామస్తులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం

### – డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, కమిషనర్ ప్రవీణ్‌కుమార్



డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కమీషనర్ డాక్టర్ జె.అరుణ.

**చిత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త:** నగర, పురపాలక సంఘాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, కమీషనర్ ప్రవీణ్‌కుమార్ మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. శుక్రవారం డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, కమీషనర్ ప్రవీణ్‌కుమార్ విజయవాడ నుండి కమీషనర్లు, మున్సిపల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన క్లీన్ ఆంధ్రప్రదేశ్, ప్లాస్టిక్ నిషేధం, రీ-సర్వే, రోడ్ల మరమ్మత్తులు తదితర అంశాలపై కమీషనర్లతో సమీక్షించారు. ఈ కాన్ఫరెన్స్‌లో చిత్తూరు మున్సిపల్ కార్యాలయం నుండి హాజరైన కమీషనర్ డాక్టర్ జె.అరుణ మాట్లాడుతూ నగర పరిధిలో ప్లాస్టిక్ నిషేధంపై పక్కా చర్యలు తీసుకొంటున్నట్లు వివరించారు. అవగాహన కార్యక్రమాలతో పాటు తనిఖీలు నిర్వహించి అపరాధ రుసుంలు విధిస్తున్నామన్నారు. ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధంపై జనవరి 26 నుండి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ముందడుగు వేస్తామన్నారు. రీ-సర్వేకు సంబంధించి గ్రామ సభలు పూర్తి చేశామని, కరపత్రాల ద్వారా ప్రజలకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అలాగే రోడ్ల మరమ్మత్తులు, పన్నుల వసూళ్ళ వివరాలను ఈ సందర్భంగా ఆమె వివరించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ గోవర్ధన్, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, ఎంఇ ధనలక్ష్మీ, ఎసిపి రామకృష్ణుడు, ఇతర అధికారులు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఓ మూర్ఖుడి పాలనలో ప్రజలు నలిగిపోతున్నారు

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**మంగళగిరి, జనవరి 20, ప్రభాతవార్త :** టిడిని ముఖ్యనేతలతో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పొలిట్ బ్యూరో,ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఇన్‌చార్జీలు,పార్ల మెంట అధ్యక్షులు,రాష్ట్ర కమిటీ,బిసి సాధికార సమితి సభ్యులు,అనుబంధ సంఘాల నాయకులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.మూర్ఖుడి పాలనలో ప్రజలు నలిగిపోతున్నారని రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి పథంలో నడవాలంటే టిడిపి ప్రభుత్వం అధికారంలోనికి రావాలని చెప్పారు.తెలుగుదేశం పార్టీకి అధికారం కొత్తకాదు,ప్రతిపక్షం కొత్తకాదని,కార్యకర్తలు,నాయకుల్ని వ్యక్తిగతంగా టార్గెట్ చేసి కేసులు పెట్టి వేధించారని టిడిపికి బలం కార్యకర్తలు,నాయకులే అన్నారు. --151 సీట్లు ప్రజలు ఇచ్చినందుకు ఎన్నో గొప్ప పనులు చెయొచ్చు.కానీ జగన్‌రెడ్డి కేవలం కక్షసాధింపు కోసమే అధికారాన్ని వాడుకున్నారని విమర్శించారు.ప్రజలపై భారాన్ని విపరీతంగా పెంచారు.కరెంట్ చార్జీలు,నిత్యావసర సరుకుల ధరలు,ఆర్టీసీ చార్జీలు,పెట్రోల్,డీజల్ ధరలు విపరీతంగా పెంచేశారని విమర్శించారు.

# వందే భారత్ రైళ్ల నివారణ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

## – మౌలిక సదుపాయాల కల్పన

**గుంతకల్లు రైల్వే, జనవరి 20 ప్రభాతవార్త** రైల్వేమంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న వందేభారత్ హైస్పీడ్ రైళ్ల నిర్వహణ, బాధ్యతలకు సంబంధించి దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక దృష్టి సారించింది. భారతీయ రైల్వే రోలింగ్ స్టాక్ అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన వందే భారత్ రైళ్ల ప్రస్థానాన్ని కొనసాగింపుగా రానున్న కాలంలో మరో మూడు ప్రధాన రైలు మార్గాలలో కాచిగూడ-బెంగుళూరు, సికింద్రాబాద్-తిరుపతి, సికింద్రాబాద్-పూణేల మధ్య వందేభారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో వందేభారత్ రైళ్లకు సంబంధించిన కోచింగ్ ఫార్మేషన్లను సమగ్ర పరిశీలన, అధ్యయన, మరమ్మత్తుల నిర్వహణ చేపట్టేందుకు వీలుగా సికింద్రాబాద్ డివిజన్‌లో సికింద్రాబాద్, హైదరాబాద్ డివిజన్‌లో కాచిగూడ, గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో తిరుపతిలో ప్రధాన కోచింగ్ డిపోల సామర్థ్యాన్ని మరింతగా పెంపొందించి, పటిష్ట పరిచి, మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు సికింద్రాబాద్, కాచిగూడ, పటిష్ట పరిచి, మౌలిక సదుపాయాలను కల్పించడంతోపాటు సికింద్రాబాద్, కాచిగూడ, తిరుపతి డిపోలలో యాంత్రిక, సాంకేతిక విభాగాలలో మంచి వృత్తి నైపుణ్యం, పరిజ్ఞానంగల నిష్ణాతులైన సిబ్బందిని గుర్తించి వీరికి సదరన్ రైల్వేలోని బేసిన్ బ్రిడ్జి, నార్దన్ రైల్వేలోని షాకూర్ బస్తీ, ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలకు పంపించి ప్రత్యేక శిక్షణ కల్పించాలని జోనల్ అధికారులు నిర్ణయించారు. రాబోయే రోజుల్లో రానున్న 20/24 బోగీల పొడవుగల వందేభారత్ హై స్పీడ్ రైళ్ల నిర్వహణను దృష్టిలో ఉంచుకుని రైల్వే విద్యుదీకరణ నిర్వహణ ఓహెచ్ఈ కోచింగ్ ఫార్మేషన్లను, కోచింగ్ డిపోలలో కోచింగ్ రోలింగ్ స్టాక్, అండర్ ట్రక్, బ్రేకింగ్ సిస్టమ్, వీల్, యాక్సిల్ వంటి యాంత్రిక, సాంకేతిక పరికరాలను పరిశీలించి మరమ్మత్తులు నిర్వహించేందుకు ప్రత్యేక ఫిట్ లైన్లను ఏర్పాటు చేయవలసిందిగా ఈ సందర్భంగా సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

# హత్యకేసును ఛేదించటంలో సిబ్బందికి ప్రకాశంజిల్లా ఎస్పీ అభినందన

**ఒంగోలు, జనవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** హత్య కేసులో నిందితునికి శిక్ష పడటంలో క్రియా శీలక విధులు నిర్వహించిన పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రకాశం జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ అభి నందనలు తెలిపారు.. వివరాలు ఇలా ఉన్నాయి.. 2014 మార్చి 8న రాత్రి సుమారు 9 గంటల సమయంలో ఫిర్యాది షేక్ ఫాతిమా భర్త ముర్తుజా వలి కుమారుడు మృతుడు అయిన షేక్ చిన్న నాగూర్ తండ్రి ముర్తుజా వలి (22)ని నిందితుడు దూదేకుల చిన్న మైలాలి అతని భార్యతో చనువుగా ఉంటున్నాడని అనుమానంతో మృతుడిని ఇంట్లో నుంచి పిలుచుకుని తర్లుపాడు రోడ్డులోని అల్లూరి పోలేరమ్మ గుడి వద్దకు తీసుకెళ్లి హత్య మార్చాడు. ఈ ఘటనలో మార్కాపురం పోలీసు స్టేషన్ లో అప్పటి మార్కాపురం సిఐ ఏ.శివ రామకృష్ణ కేసు దర్యాప్తు చేశారు. నిందితుడిని అరెస్టుచేసి రిమాండ్ కు తరలించారు.. కోర్టులో అభియోగపత్రం దాఖలుచేశారు.. తదనంతరం నిందితుడిని ఒంగోలులోని ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కోర్టు మరియు జిల్లా 7వ అదనపు సెషన్స్ జడ్జి శరత్‌బాబు ఎదుట హాజరుపరిచారు.. తగిన సాక్ష్యాధారాలతో కోర్టులో నిరూపించగా, నిందితుడు హత్య చేసినట్టుగా నేర నిరూపణ అయినందున నిందితుడికి జీవితకాలం శిక్ష , రూ.500 జరిమానా విధించారు. ఈకేసులో సరైన సాక్ష్యాధారాలు కోర్టులో ప్రవేశపెట్టి సమర్థవంతంగా ట్రయల్ మానిటరింగ్‌చేసి నిందితుడికి శిక్ష పడటంలో క్రియాశీలకంగా విధులునిర్వహించిన మార్కాపురం సిఐ ఏ. శివరామకృష్ణ, అడిషనల్ పిపి సి.శ్రీనివాసమూర్తి, కోర్టు లైజన్ ఎస్ఐ యం.వేణుగోపాల్, ఏ. శ్రీనివాసులు, జె. రామకృష్ణ, సమన్స్ అమలు పరిచిన హెడ్ కానిస్టేబుల్ గురువారెడ్డిను ఎస్పీ అభినందించారు.

# ఏకసభ్య కమిషన్ విచారణ

≫ దీంతో ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడం జరిగింది. శుక్రవారం రోజు దేశ అత్యున్నత న్యాయస్థానం కూడా హైకోర్టు తీర్పును సమర్థిస్తూ ఇందులో జోక్యంచేసుకోబోమని స్పష్టం చేసింది. ఇదే సమయంలో జస్టిస్ శేషసాయిరెడ్డి కందుకూరులో ఈ దుర్ఘటనపై విచారణ చేపట్టారు. ఏకసభ్య కమీషన్ కందుకూరులో సంఘటన ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో బహిరంగ విచారణ నిర్వహించారు.మృతుల కుటుంబసభ్యులు కమీషన్ ఎదుట హాజరైయ్యారు. వారు పలు వివరాలను కమీషన్‌కు చెప్పడం జరిగింది.అలాగే పట్టణంలోని పలువురు కమీషన్ వద్దకు వచ్చి వారి అభిప్రాయాలను విన్నవించారు.మున్సిపల్,రెవెన్యూ,పోలీస్,వైద్యశాఖ అధికారులు,సిబ్బంది అభిప్రాయాలను వారి వివరణను ఏకసభ్య కమీషన్ నమోదు చేసుకుంది.ప్రజాభిప్రాయాలను కూడా సేకరించారు.ఈ సంఘటన ఎలా జరిగి ఉంటుందనే అంశంపై వచ్చిన వారిని కమీషన్ శేషసాయిరెడ్డి ప్రశ్నించి వివరాలు సేకరించారు. కొందరు అధిక సంఖ్యలో జనాలు వచ్చారని, అయితే ఇరుకు రోడ్డు కావడంతో ఇలా జరిగిందని ప్రస్తావించారు. మరికొందరు సంఘటన జరిగినప్పుడు రోడ్డుపై పడిన వారిని సమీపంలో ఉన్న ఆసుపత్రికి వెనువెంటనే తీసుకువచ్చారని ఆ సమయంలో కొంత మంది సిబ్బంది మాత్రమే ఉంటంతో అందరికీ సకాలంలో చికిత్స అందించలేకపోయారనే భావన వ్యక్తపరిచారు.మరికొందరు రోడ్లపై ఎడాపెడా ఫ్లెక్సీల ఏర్పాటు వల్ల ఈ దుర్ఘటన జరిగి ఉంటుందని చెప్పినట్లు సమాచారం.ఎరికొందరు ఈ తోపులాటపై అనేక అనుమానాలు ఉన్నాయని వ్యక్తపరిచారు. కుట్రకోణం దాగిఉందని చెప్పుకుని వచ్చినట్లు సమాచారం. ఇందుకు వారు గతంలో ఇంతకంటే పెద్ద ర్యాలీలు,సభలు,తిరునాళ్ల జరిగాయని అప్పుడు ఇటువంటి సంఘటనలు జరగలేదని గుర్తుచేశారు. మరి కొందరు గుండంకట్ట రోడ్డులో వాహనాలు నిలిపివేయడం,అధికసంఖ్యలో జనాలు రావడం,తక్కువ మంది పోలీసులు ఉండటం జరిగిందని కమీషన్ వద్ద పేర్కొన్నారు. కొందరు అధికారులు చంద్రబాబు ప్రసంగానికి అనుమతించిన చోట కాకుండా 40 అడుగులు ముందుకు వెళ్లి మాట్లాడటం జరిగిందని, అక్కడ ఇరుకు రోడ్డు ఉండటం,అక్కడ ఫ్లెక్సీల ఏర్పాటు వల్ల ఒకరిపై ఒకరు ఒరిగి పడ్డారని కొందరు అధికారులు తమ వాదనను వినిపించారు.6గంటల పాటు శేషసాయిరెడ్డి ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో విచారణ చేపట్టారు.వీడియో కెమెరాలు, బాధితులు పేర్కొన్న అంశాలను నమోదు చేయడం,మరికొందరు ఇచ్చిన వినతులు స్వీకరించడం జరిగింది.ఈ విచారణ అనంతరం ఆయన జిల్లా,డివిజన్ స్థాయి అధికారులతో పాటు పోలీస్,రెవెన్యూ,మున్సిపల్,వైద్య బృందం సభ్యులతో కూడా మాట్లాడారు.అయితే పామూరు రోడ్డు సంఘటన జరిగిన ప్రాంతాన్ని అధికారుల బృందంతో పరిశీలించిన కమీషన్ పక్కనే ఉన్న వైద్యశాల వద్దకు వెల్లకుండానే ఆర్అండ్‌బి గెస్ట్‌గౌస్ వద్ద విచారణ ప్రారంభించడం జరిగింది.అధికారుల బృందం ఒక విధంగా,బాధిత కుటుంబాలు మరోవిధంగా,కొందరు పౌరులు వేరొక విధంగా,మరికొందరు వివిధ భిన్నాభిప్రాయాలను వ్యక్తపరిచినట్లు సమాచారం. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని నివేదికను తయారు చేసి త్వరలో ప్రభుత్వానికి అందజేయనున్నారు.

# గిరిజన యువత చదువుకుంటేనే దేశానికి సేవ చేయగలరు

## తాండాలలో ఆధునిక సౌకర్యాలు విద్య, వైద్య రోడ్లు మరింత అభివృద్ధి జరగాలి: రాష్ట్ర గవర్నర్



**నంద్యాల, జనవరి 20, ప్రభాతవార్త:** గిరిజనులంటే తనకేంతో అభిమానమని, అప్యాయత అని వారి అభివృద్ధిని కాంక్షించే వ్యక్తులలో మొదటి వ్యక్తిని నేనేనని రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు మూడు గిరిజన ప్రాంతాల్లో పర్యటించానని నేటి యువత ఉన్నత చదువులు చదివి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని అభివృద్ధి బాటలో పయనించి నైపుణ్యతతో రాణించి రాష్ట్రానికి, దేశానికి ఆదర్శంగా నిలిచి అభివృద్ధి దిశలో పయనించేలా గిరిజన యువత కృషిచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల జిల్లాలో పాణ్యం మండలం నెరవాడ అశ్రమ పాఠశాలలో గిరిజనులతో ముఖాముఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గవర్నర్ కార్యాలయ సెక్రెటరీ ఆర్‌పి సిసోడియా, గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కాంతిలాల్ దండే, ఐఎఎస్ అధికారి జాహ్నవితో పాటు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధ్వర్యంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి,ఉపముఖ్యమంత్రి రాజన్నదొర, జిల్లా ఇన్‌చార్జీ మంత్రి, ఉపముఖ్యమంత్రి అయిన అంజాద్‌బాష, స్థానిక ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీవిఫ్ గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రనాథ్‌రెడ్డి, నందికోట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి నిశాంతి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్‌లు పాల్గొన్నారు. గిరిజనులతో ముందుగా ముఖాముఖీ కార్యక్రమానికి గిరిజన సంక్షేమశాఖ ఐటిడిఏ, ట్రైబల్‌వేల్ఫేర్ డిఆర్‌డిఏ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం ఎరకలి, యానాది, చెంచు, సుగాలి మహిళలైన బైరి పావని, ఇండ్ల ఉషారాణి, మాపు పల్లవి, కాట్రావత్ సుగుణాభాయి అనే మహిళలతో ముఖాముఖీగా వారి నుంచి ఇచ్చిన సమాచారాన్ని సేకరించారు. వారు గతంలో తమ పూర్వికులు ఎలా జీవించేవారు. ఎలా బ్రతికేవారు, ఎలా తిండి తినేవారు అనే జీవనశైలీ మార్పుల గురించి గవర్నర్‌కు సవివరంగా వివరించారు. ఇప్పుడు తమ పిల్లలను ఉన్నత స్థాయి చదువులు కూడ చదివించుకుంటున్నామని ప్రభుత్వం అందించే నవరత్నాల పథకాల్లో భాగంగా మా జీవనశైలీలో మార్పువచ్చిందని, పలు సమస్యలను కూడ వివరించారు.ఈసందర్భంగా గవర్నర్ బిశ్వభూషణ్ మాట్లాడుతూ తాను 95.90 లక్షల గిరిజన జనాభా కలిగిన ఒడిశా రాష్ట్రం నుంచి వచ్చానన్నారు. ఆ రాష్ట్ర జనాభాలో 22.8 శాతం గిరిజనులునందున ఆ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన పుత్రులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తనకు తెలుసన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్ తెగల జనాభా 27.39 లక్షలు ఉన్నారని రాష్ట్రం మొత్తం జనాభాలో 5.53 శాతం మంది గిరిజనులు ఉన్నారన్నారు. మన రాష్ట్రంలో 5 జిల్లాల్లో విస్తరించి వున్న 34 గిరిజన సమూహాల్లో 7 గిరిజన సమూహాలు ప్రత్యేకించి బలహీనగిరిజన సమూహాలుగా వర్గీకరించబడ్డాయన్నారు. వేల సంవత్సరాలుగా వస్తున్న గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు వారి జీవన విధానం నుంచి మనం సుస్థిరత ఒక గొప్పపాఠానిక్న నేర్చుకుంటామన్నారు. కొండప్రాంతాల్లో నివసించే గిరిజనుల కోసం వారు ఎదుర్కొంటున్న ప్రధానంగా వైద్య, విద్య, తాగునీటి సౌకర్యాలు, విద్యుత్, కమ్యూనికేషన్ తదితర సమస్యలను అధికారులు పరిష్కరించాల్సిన అవశ్యకత ఉందని వివరించారు. రూ.4.16 కోట్ల చెక్కును మహిళలకు అందజేయడం జరిగింది. గిరిజనుల గడ్డ అడవి ప్రాంతం - ఏ అటవీ అధికారి వారిపై చేయి వేయకూడదు: - ఉపముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి రాజన్నదొరః గవర్నర్ గిరిజనుల ముఖాముఖీ సభలో మంత్రి రాజన్నదొర మాట్లాడుతూ కొన్నిసంవత్సరాలుగా గిరిపుత్రులు అడవికి కాపాలాగా ఉంటూ అడవి సంపదను కాపాడుతున్న వారిపై అటవీశాఖ సిబ్బంది వారు స్మగ్లర్ల అని, దొంగలని అంటగడుతూ కేసులు మోపుతూ ఫారెస్టు అధికారులు చేస్తున్నదాడులు సహించేది లేదంటూ వారు స్మగ్లరు అయితే గోసిబట్టలతో బట్టలు లేకుండా ఎలా అడవిలో జీవిస్తారని ఆయన ప్రశ్నించారు. గతంలో వచ్చిన గిరిపుత్రుల సమస్యలను అయా శాఖల అధికారులకు కలెక్టర్లకు పంపినా ఇప్పటికి పరిష్కారం కాకపోవడంపై అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గిరిజనులకు ఉపాధిహామి పథకం పనిదినాలు పెంచుతామని కాఫీ, రబ్బరు, తేయాకు తోటలకు కేరళ తరహాలో ఉపాధిహామి పనులు కల్పిస్తామని పేర్కొన్నారు.

# ఉద్యోగ సంఘాల నడుమ మాటల యుద్ధం

≫ గవర్నర్‌కు తెలిపారు.ఉద్యోగుల మాటల ఎలా ఉన్నా,పెన్షనర్లు పెన్షనులు చెల్లించిన వైఖరిపై ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హారిచందన్ ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు ట్రెండైంది.గవర్నర్‌ను కలిసిన సందర్భంలో తమ సమస్యలపై ఏప్రిల్‌నుంచి ఆందోళన చేస్తామని ఏపీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ ప్రకటించారు.ఈ సందర్భంలోనే ఆయన ఎన్జీవో సంఘాల తీరును ఆక్షేపించారు.ఈ నేపథ్యంలో సూర్యనారాయణ ఆధ్వర్యంలో గవర్నర్‌ను కలవడాన్ని ఏపీ ఎన్జీవోస్ సంఘం అధ్యక్ష,కార్యదర్శులు బండి శ్రీనివాసరావు,శివారెడ్డి ఖండించారు.ప్రభుత్వంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేయడం సరికాదని,అటువంటి ఉద్యోగ సంఘాలను సస్పెండ్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉందని వ్యాఖ్యానించారు.దీనిపై సూర్యనారాయణ స్పందించారు. బండి శ్రీనివాసరావు అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారన్నారు.ఉద్యోగుల సర్వీసులు నియంత్రించే అధికారం గవర్నర్‌కే ఉంద కాబట్టి ఆయనను కలిసామన్నారు.వేరే సంఘం పేరుగాని, ఇతర సంఘం నేతల ప్రస్తావన కానీ చేయలేదన్నారు.ఉద్యోగుల వేతనాలు ఒకటో తేదినే చెల్లించాలని చట్టం ఉందన్న ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు ఈ విషయాన్ని నిరూపించాలని డిమాండ్ చేసారు.అటువంటి చట్టం ఇప్పటికే ఉండి ఉంటే తాము క్షమాపణ కోరతామని సూర్యనారాయణ తలిపారు.ఒకటో తేదిన జీతాలు చెల్లించాలన్న జీవోలు ఉన్నాయే తప్ప చట్టం లేదన్నారు.తాము ప్రభుత్వ విధానాలపై రేపట్నుంచి సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం దొడ్డిదారిన గుర్తింపు తెచ్చుకోలదేని స్పష్టం చేసారు.జీతాల విషయంలో చట్టం చేయమంటే సంఘం గుర్తింపు రద్దు చేయమంటారా అని ప్రశ్నించారు. తమ వెనుక లక్షలాది మంది మనోభావాలున్నాయని వెల్లడించారు.తమ సంఘం గుర్తింపుపై ఫిర్యాదులు చేసారన్నారు.కోర్టు వెళ్ళారని గుర్తు చేసారు. ఏపీఎన్జీవో సంఘం నాయకులు తమ సంఘం గుర్తింపును సరికాదంటే స్వయంగా ముఖ్యమంత్రి సంతకం చేసి గుర్తింపు ఇచ్చారన్నారు.అడ్డు అదుపులేకుండా ఏపీఎన్జీవోల సంఘం నడుస్తుందని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆస్కార్ ఆరోపించారు.ఏపీఎన్జీవోల సంఘం ప్రభుత్వానికి దగ్గరయిందన్న ఆరోపణలను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు ఖండించారు. మేము ఉద్యోగులు ప్రతి సారి నెల మొదటి రోజున వేతనాలు ఇవ్వాలనే పరిస్థితిపై డిమాండ్ చేస్తున్నామన్నారు.పెన్షనరులకు ముందు పెన్షన్లు ఇవ్వాలని కోరుతున్నామన్నారు.విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలపై తాము పోరాటం చేస్తామన్నారు.తమ సంఘాలతోను,జాయింట్ యాక్షన్ కమిటీతో కలిసి చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

ఉద్యోగుల సమస్యలు గవర్నర్‌కు చెప్పాలి తప్ప ఇతర ఉద్యోగ సంఘాలను విమర్శించకూడదన్నారు.సూర్యనారాయణ అలా చేసినందునే తాము ప్రత్యారోపణ చేసామన్నారు.ఏపీ ఎన్జీవోస్ సంఘం సాధించిన కారుణ్య నియామక ఉత్తర్వు ద్వారానే సూర్యనారాయణకు ఉద్యోగం వచ్చిందన్నారు.ఉద్యోగ సంఘాల ఆరోపణ,ప్రత్యారోపణలు ఇలా ఉంటే పెన్షన్ల చెల్లింపులో ప్రభుత్వ వైఫల్యంపై కొందరు పెన్షనర్లు హైకోర్టును ఆశ్రయించనున్నట్లు సమాచారం.అయితే ప్రభుత్వం లక్షలమంది జనవరిలో చెల్లించాల్సిన జీతాలను, విశ్రాంతి ఉద్యోగులకు పెన్షన్లు నిలిపివేసింది.వీటిని ట్రెజరీ కార్యాలయంలో ఆమోదించినా సీఎంఎఫ్ఎస్ స్టేటస్‌లో పెండింగ్‌లో ఉంచారు.దీంతో ఈ వేతనాలు,పెన్షనులు జనవరి వేతనాలతో కలిపి ఫిబ్రవరిలో వచ్చే అవకాశం లేదని అధికారులంటున్నారు.జనవరి నెల జీతాలు మాత్రమే ఫిబ్రవరిలో వస్తాయని, సీఎంఎఫ్ఎస్ దగ్గర పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఎప్పటికి వస్తాయో చెప్పలేమని ట్రెజరీ అధికారులు అంటున్నారు.ఈ పరిస్థితులు నడుమ పెన్షనర్లు తమకు రావాల్సిన పెన్షన్లు అందకపోవడంతో కన్నీరు మున్నీరు అవుతున్నారు.

# పట్టాభిపురం హైస్కూల్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**గుంటూరు, జనవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** సిటీలోని పట్టాభిపురం రవీంద్ర నగర్ మునిసిపల్ హైస్కూల్‌ను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.. పదవ తరగి క్లాసు రూమ్‌ను పరిశీలించి విద్యార్థులకు సమ్మెటివ్ ఎగ్జామినేషన్స్-1లో వచ్చిన మార్కులపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.. విద్యార్థుల హాజరు గురించి అడిగి తెలుసుకున్నారు. 40 మంది విద్యార్థులకు 31 మంది హాజరు అయినట్టు గమనించి వందశాతం విద్యార్థుల హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. లెక్కల సబ్జెక్టులో 95మార్కులు వచ్చిన మీర్ సైదా, ఇంగ్లీషులో 89 మార్కులు సాధించిన యూసఫ్ లుకామన్, 86 మార్కులు పొందిన బి.గిరిధర్, 89మార్కులు పొందిన బి.సంరక్షిత లను అభినందిస్తూ పెన్స్ బహూకరించారు.. ఏప్రిల్‌లో ఫైనల్ పరీక్షలు జరగనున్నాయని, దానికి ముందునిర్వహించే ప్రీఫైనల్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన వారికి మంచి బహుమతులు ప్రదానం చేస్తానని కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు లెక్కలపై ప్రశ్నలు అడుగుతూ, లెక్కల సబ్జెక్టు ఏమంత కష్టమైందని కాదని మనసు పెట్టి అర్థంచేసుకుంటే చాలా సులభమన్నారు.. అలాగే డ్రాయింగ్ క్లాసును సందర్శించి విద్యార్థుల డ్రాయింగ్



పరిశీలించి అభినందించారు.. అనంతరం మనబడి, నాడు-నేడు కింద మంజూరు అయిన రూ.1.88 లక్షలతో నిర్మిస్తున్న అదనపు గదులను పరిశీలించారు. ఎంఇఒ ఖుద్దూస్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎం.వీరబాబు, ఉపాధ్యాయులు ఎన్‌బి తికల్, బిఎస్ రామకృష్ణ పాల్గొన్నారు.

# భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆర్‌యుపిపిటి విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని భాషా పండితులకు పదోన్నతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ (ఆర్‌యూపీపీ-టీ) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింద. ప్రస్తు తం పదోన్నతులు ఇచ్చే సమయంలోనే అన్ని క్యాడర్లతోపాటు తమకు కూడా పదోన్నతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్లపల్లి తిరుమల కాంతి కృష్ణ, ఉపాధ్యక్షులు జి దేవేందర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సచివాలయంలో సీఎస్‌ని కలిసి వినతిపత్రం సమర్పించినట్లు కాంతికృష్ణ తెలిపారు. త్వరలో ప్రకటించబోయే ఉపాధ్యాయ పదోన్నతులు, బదలీల షెడ్యూల్‌లో భాషా పండితులకు అన్ని క్యాడర్లతో పాటు పదోన్నతులు కల్పించాలని కోరినట్టు తెలిపారు. పాఠశాలల్లోని ఉన్నత తరగతులైన 9, 10వ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న తాము గత కొన్ని సంవత్సరాలుగా పదోన్నతులు లేక తీవ్ర నిరాశా, నిస్పృహలకు లోనవుతున్నామని చెప్పారు. కాబట్టి హైకోర్టు అనుమతి తీసుకొని తుదితీర్పుకు లోబడి పదోన్నతులు కల్పించేవిధంగా విద్యా శాఖ అధికారులను ఆదేశించాలని కోరినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు ప్రపంచ తెలుగు మహాసభల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందని.. వాటిని అమలు పరచి పండితులకు న్యాయం చేయాలని కోరినట్టు చెప్పారు. సీఎస్ సానుకూలంగా స్పందించారన్నారు.

# ఫిబ్రవరి 22 నుంచి డైట్ విద్యార్థులకు పరీక్షలు

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యా సంవత్సరం 2021-23కు సంబంధించిన డైట్ విద్యార్థుల మొదటి సంవత్సరం పరీ క్షలు ఫిబ్రవరి 22 నుంచి ప్రారం భం కానున్నాయి. ఇందుకు సంబంధిం చిన షెడ్యూల్‌ను ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు శుక్రవారం విడుదల చేశారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయి. రాష్ట్రంలోని డిప్లమా ఇన్ ప్రీ-స్కూల్ ఎడ్యుకేషన్(డీపీఎస్ఈ) మొదటి సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 22 నుంచి 27 వరకు జరుగుతాయి. ఫిబ్రవరి 22న పేపర్-1, 23న పేపర్-2, 24న పేపర్-3, 25న పేపర్-4, ఫిబ్రవరి 27న పేపర్-5ను నిర్వహిస్తారు. ఇక డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఐఈడీ) మొదటి సంవత్సరం పరీక్షలను ఫిబ్రవరి 22 నుంచి 28 వరకు నిర్వహించనున్నారు. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించనున్నారు.

# గర్భిణులు, బాలింతలకు పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు సూచన

## 31లోగా వైద్యులు ఇచ్చిన సర్టిఫికెట్లను సమర్పించాలి

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** పోలీసు కొలువుల్లో భాగంగా అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణులైన గర్భిణీలు, బాలింతలు నేరుగా రాత పరీక్ష రాసేందుకు గానూ ఈ నెల 31వ తేదీలోగా దీనికి సంబంధించి వైద్యులు ఇచ్చే సర్టిఫికేట్లను సమర్పించాలని పోలీసు నియామక మండలి వెల్లడించింది. వీటిని డిజిపి కార్యాలయంలోని పోలీసు నియామక మండలి కార్యాలయంలో ఇవ్వాల్సి వుంటుందని పేర్కొంది. ఈ మేరకు మండలి ఛైర్మన్ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హైకోర్టు ఆ దేశాల ప్రకారం పోలీసు కొలువులకు సంబంధించిన అర్హత పరీక్షల్లో పాస్ అయిన గర్భిణీలు, బాలింతలకు నేరుగా రాత పరీక్ష రాసేందుకు అనుమతిస్తున్నామని ఆయన తెలిపారు. అయితే రాత పరీక్షలో ఉత్తీర్ణులైన గర్భిణీలు, బాలింతలు పరీక్షలకు సంబంధించిన తుది ఫలితాలు వచ్చిన తరువాత పిఎంటి, పిఈటి పరీక్షలకు తప్పకుండా హాజరు కావాల్సి ఉంటుందని, ఇందులో ఉత్తీర్ణులైన వారినే ఎంపిక చేస్తారన్నారు.

# బాధ్యతారహితంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు




సమావేశంలో మాట్లాడుతున్న సిపి స్టీఫెన్‌రవీంద్ర

## బేసిక్ పోలీసింగ్‌పై దృష్టి సారించాలి
## 2023 సంవత్సర లక్ష్యాలపై బాలానగర్ జోన్ పోలీసులకు దిశానిర్దేశం
## నేరాల నియంత్రణ, దర్యాప్తు తీరుతెన్నులపై సిపి స్టీఫెన్ రవీంద్ర సమీక్షా సమావేశం

**హైదరాబాద్ (జీడిమెట్ల) జనవరి 20, ప్రభాతవార్త :** సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధి బాలానగర్‌జోన్ డిసిపి కార్యాలయంలో కమీషనర్ స్టీఫెన్‌రవీంద్ర శుక్రవారం జోన్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్‌ల అధికారులతో క్రైమ్ సమీక్షాసమావేశం నిర్వహించి 2023 సంవత్సరానికి గాను ఛేధించే లక్ష్యాలపై దిశానిర్ధేశం చేశారు. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ అన్ని పోలీస్‌స్టేషన్‌ల పరిధులలో నేరాలను నియంత్రణకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా కన్విక్షన్లను తీసుకురావడంతో పాటు సెక్టార్ ఎస్సైల పనితీరును మెరుగుపరుచుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో సెక్టార్ ఎస్సైలది కీలకపాత్ర అని వారి వారి సెక్టార్‌లలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, నేరాలను నియంత్రించేందుకు సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళ్ళాలన్నారు. ఫర్ఫార్మెన్స్ ఇండికేటర్ షీట్స్ ద్వారా ఎప్పటికప్పుడు సెక్టార్ ఎస్సైల పనితీరు అంచనా వేయడం జరుగుతుందన్నారు. కోర్టు పని, ఎన్‌ఫోర్స్‌మెంట్ పాయింట్స్ బుక్, పోలీసింగ్‌కి సంబంధించిన వివిధ నైపుణ్యాలు, న్యాయ పరిజ్ఞానం, నేర పరిశోధనలో నాణ్యత, సాంకేతిక నైపుణ్యాలు తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని సెక్టార్ ఎస్సైలకు మార్కులు ఇచ్చి వారి పనితీరును పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిజిపి తెలిపినట్లుగా 5హెచ్,5డబ్ల్యూ,టిఐపి వంటి పద్ధతులతో నేర పరిశోధనలో నాణ్యత పెంచాలన్నారు. అదే విధంగా ఇన్‌స్పెక్టర్లు తమ పనితీరును మరింత మెరుగు పరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్పష్టమైన లక్ష్యాలు, స్పష్టమైన గమ్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. ప్రతివారం లా అండ్ ఆర్డర్‌పై ఇన్‌స్పెక్టర్లు సమీక్షలు చేయాలని తెలిపారు. సాక్ష్యాలను సేకరించడం, సంబంధిత న్యాయమూర్తులను సంప్రదించి త్వరితగతిన బాధితులకు న్యాయ సేవలు అందించాలన్నారు. డిసిపిలు 15రోజులకు ఒకసారి, ఎసిపిలు వారం రోజులకు ఒకసారి, డిఐలు తరచుగా సమీక్షాసమావేశాలు నిర్వహిస్తూ నేరస్థులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడంతో పాటు సమస్యలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. సెక్టార్ ఎస్సైల పనితీరుపై తానే స్వయంగా దృష్టి సారిస్తానన్నారు. సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని బాలానగర్ జోన్‌లోని చిన్న పెద్దతరహా పరిశ్రమలు, ఎంఎస్ఎంఈఎస్ ప్రాంతాలు పెట్టుబడులకు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నందున నేర నియంత్రణ, శాంతి భద్రతలను అదుపులో ఉన్నట్లైతే యువతకు ఉపాధజ కల్పన జరుగుతుందన్నారు. 2023 సంవత్సరానికి అన్ని పోలీస్‌స్టేషన్‌ల సిబ్బందికి నేరాల నియంత్రణలో సాధించాల్సిన లక్ష్యాలపై దిశా నిర్దేశం చేయడం జరిగిందని, అదే విధంగా విజిబుల్ పోలీసింగ్, ప్రోయాక్టివ్ పోలీసింగ్ పద్ధతులను అవలంబించాలని పేర్కొన్నారు. గస్తీ వాహనాలు ఎల్లవేళలా ప్రజారద్దీగా ఉండే ప్రాంతాలు, కూడళ్ల వద్ద ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కేసుల పరిశోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచాలన్నారు. ఆయా స్టేషన్‌లలో నమోదైన అన్ని కేసులను చట్ట ప్రకారం నాణ్యమైన పద్దతులలో దర్యాప్తు చేసి త్వరితగతిన చార్జ్‌షీట్లు వేసి కోర్టులలో దర్యాప్తు అధికారులకు సమర్పించాలని ఆదేశించారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి తదనుగుణంగా పాయింట్ పుస్తకాల పునఃవ్యవస్థీకరణ చేయాలన్నారు. పోలీస్‌స్టేషన్‌ల వారీగా కేసులను త్వరితంగా లోక్ అదాలత్, కన్విక్షన్లు తీసుకురావాలన్నారు.

### ట్రాఫిక్ సమీక్ష.. 2023 లక్ష్యాలు

ట్రాఫిక్ అధికారులతో సిపి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గేలా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రూరల్ ప్రాంతాల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలలో అవసరమైతే లా అండ్ ఆర్డర్ పోలీసుల సహకారం తీసుకోవాలని సూచించారు. రోడ్డు ఇంజినీరింగ్ పనులకు సంబంధించి వివిధ స్టేక్ హోల్డర్లతో భాగస్వామ్యం చేసుకొని పనిచేయాలని పేర్కొన్నారు.

### కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కు అందజేత

షామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న 2020 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ షరీఫ్ ఇటీవల విధి నిర్వాహణలో భాగంగా వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో మరణించాడు. షరీఫ్ బార్య, కుటుంబసభ్యులకు సిపి స్టీఫెన్ రవీంద్ర డిసిపి, ఎసిపిల సమక్షంలో రూ,25లక్షల రూపాయల చెక్కును అందజేశారు. పోలీస్ డిపార్ట్‌మెంట్ వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందన్నారు.



# కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తే.. రాష్ట్రాన్ని దోచుకుంటున్న బిఆర్ఎస్

## ఎఐసిసి ప్రధాన కార్యదర్శి తారీఖ్ అన్వర్

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ త్యాగాలు చేసి తెలంగాణ ఇస్తే టిఆర్ఎస్ పార్టీ తెలంగాణాను దోచుకుంటుందని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి తారీఖ్ అన్వర్ మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సీనియర్ నేతలు షబ్బీర్‌అలీ, చిన్నారెడ్డి, నదీమ్ జావిద్, కమలాకర్‌రావు, అనంతుల శ్యాంమోహన్, అనిల్‌యాదవ్‌లో కలిసి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చే సమయానికి రూ.10వేల కోట్ల రూపాయల మిగులు బడ్జెట్‌తో రాష్ట్రం ఏర్పాటు చేస్తే, కెసిఆర్ ప్రభుత్వం రూ.5లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు. ప్రజల ఆశలను కెసిఆర్ నెరవేర్చ లేకపోయారన్నారు. తెలంగాణ ఏర్పడి ఎనిమిదేళ్లయినా రాష్ట్ర ఏర్పాటు లక్ష్యం నెరవేరలేదన్నారు. కాంగ్రెస్ లేకుండా కూటమీ ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉండదన్నారు. కాంగ్రెస్‌ను బలహీన పరిచేందుకు బిఆర్ఎస్ ప్రయత్నిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువ అన్నారు. పార్టీలో వేరువేరు వాదనలు వినిపించినా, పార్టీ కోసం అంతా కలిసి కట్టుగా పనిచేస్తారన్నారు. ఎంఐఎం పార్టీ బిజెపికి బి టీం అని, ఎంఐఎంతో ఎట్టి పరిస్థితుల్లో పొత్తు ఉండదన్నారు. బిజెపి ప్రతిపక్ష పార్టీలను చీల్చి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలను ఐక్యం చేసేందుకు కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. భారత్ జోడో యాత్ర లక్ష్యాలను నెరవేరే వరకు కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు.

## వైజాగ్‌లో 'ఐకాన్‌స్టార్'కు ఘనస్వాగతం




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్న భారీ పాన్ఇండియా మూవీ 'పుష్ప ది రూల్' లో నటిస్తున్నారు.. ఈచిత్రం షూట్ ఆల్‌రెడీ ప్రారంభమైంది.. తాజాగా మేకర్స్ బన్నీతో సహా వైజాగ్‌కు చేరుకున్నారు.. దీంతో వైజాగ్‌లో ఉన్న భారీ ఫ్యాన్‌ఫాలోయింగ్ అల్లు అర్జున్‌కు ఘనస్వాగతం పలికింది..బుధవారం రాత్రి వైజాగ్‌కు బన్నీచేరుకోగానే ఆయనకు ఘనస్వాగతం లభించింది.. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు వైరల్‌అయ్యాయి.. ఈచిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్‌లు సంయుక్తంగా నిర్మాణం వహిస్తున్నారు.

# బాలకృష్ణకు 'ఆకృతి'-ఎల్వీప్రసాద్ పురస్కారం ప్రదానం

స్వశక్తితో అత్యున్నత స్థితికి వెళ్లాలంటే అకుంఠిత దీక్ష కావాలి నిరంతరం ప్రయత్నం జరగాలి..అలాంటి వారిలో శిఖర సమానులు ఎల్వీ ప్రసాద్ అని ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ అన్నారు. తాజాగా బంజారా హిల్స్‌లోని ఎల్వీ ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ 116వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆకృతి-ఎల్వీ ప్రసాద్ పురస్కార ప్రదానోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా బాలకృష్ణ పురస్కారం స్వీకరించి భావోద్వేగంతో ప్రసంగించారు.. నాన్నగారితో ప్రసాద్‌గారికి అనుబంధం ఎంతో ప్రత్యేకమైందన్నారు.. ఆయనలోని ప్రతిభను మొదట గుర్తించింది ఎల్వీ ప్రసాద్‌గారే అన్నారు. అందుకే మనదేశంలో వేషం ఇచ్చి పల్లెటూరి పిల్లలో హీరోని చేశారన్నారు. అంతే కాక ఆయన వెనుదిరిగి చూసుకో లేదని, ప్రసాద్‌గారి కుటుంబంతో మా అనుబంధం ఎంతో ప్రత్యేకమైం దన్నారు. ఆ ప్రత్యేకతను రమేష్ ప్రసాద్‌గారితో మేం కొనసాగిస్తున్నామని అన్నారు.

ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కెవి రమణ పురస్కారం ప్రదానం చేసి ప్రసంగించారు.. ఎల్వీ ప్రసాద్ సంపాదించిన ప్రతి పైసా తిరిగి సినిమాకే ఖర్చుపెట్టారన్నారు. అందుకే ఈ రోజు ప్రసాద్ కంటి ఆసుపత్రి ప్రపంచంఓలన అత్యుత్తమ ఆసుపత్రిగా పేరు పొందిన ఆసుపత్రిగా నిలిచిందన్నారు.. రమేష్ ప్రసాద్‌గారు ఎల్వీ ప్రసాద్ పేరు నిలబెడితే..



ఎన్టీఆర్ పేరను బాలకృష్ణ నిలబెట్టారనాన్రు.. విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ప్రసంగిస్తూ మూడు భాషల తెలుగు టాకీలో నటించిన ప్రసాద్‌గారు చిరస్మరణీయులన్నారు.. సినిమాల్లోనే కాకుండా అన్‌స్టాపబుల్ టివిషో ద్వారా ఎంతో ప్రజాదరణ బాలకృష్ణ సొంతం చేసుకున్నారనాన్రు. మురళీమోహన్, ఎన్టీఆర్, బాలకృష్ణతో తన అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. సీల్‌వెల్ కార్పొరేషన్ చైర్మన్ బండారు సుబ్బారావు అధ్యక్షత వహించారు.. రమేష్ ప్రసాద్ తమ తండ్రితో అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.. ఆకృతి సుధాకర్ పర్యవేక్షించారు.

# విశ్వక్‌సేన్ ' దాస్ కా ధమ్కీ'

డైనమిక్ హీరో విశ్వక్‌సేన్ తన తొలి పాన్ఇండియా చిత్రం దాస్ కా ధమ్కీ.. అత్యంత భారీ బడ్జెట్‌తో అత్యున్నత నిర్మాణ విలువలతో రూపొందిస్తున్నారు. విశ్వక్ సేన్ ఈచిత్రానికి హీరో, దర్శకుడు, నిర్మాత కూడ. ఈచిత్రంలో నివేదా పేతురాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఫస్ట్‌సింగిల్ అల్మోస్ట్ పడిపోయిందే పిల్ల...కు మంచి స్పందన వచ్చింది... దీంతో సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ చార్ట్ బస్టర్ నోట్‌లో ప్రారంభమయ్యాయి.. ఈ వీడియో సాంగ్‌కు కూడ అద్భుతమైన స్పందన వచ్చింది. శుక్రవారం మేకర్స్ సింగిల్ మావాబ్రో.. లిరికల్ సాంగ్ వీడియోను విడుదల చేశారు.. ఇది రామ్ మిరియాల స్పెషల్ లైవ్లీ బీట్‌లతో పెప్పీ నంబర్‌ను స్కోర్ చేశారు. అతని వాయిస్ కూడ లవ్లీగా ఉంది.. నిజానికి రామ్ మిరియాల వాయిస్



మరో స్థాయికి తీసుకెళ్తుంది.. ట్యూన్ క్యాచీగా ఉంది.. కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. విశ్వక్‌సేన్ ఈసాంగ్‌లో లవ్లీగా కన్పించారు.. ఆయన డ్యాన్స్ చూడటానికి ట్రీట్‌గా ఉంది.. ఆది ఆల్బమ్ నుంచి మరొక బ్లాక్ బస్టర్ నవంబర్ అవుతుందని అంటున్నారు. వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్ సినిమాస్ బ్యానర్లపై కరాటే రాజు నిర్మిస్తున్నారు.. ప్రసన్న కుమార్ బెజవాడ డైలాగులు అందిస్తున్నారు. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈచిత్రంలో రావు రమేష్, హైపర్ ఆది, రోహిణి, పృధ్వీరాజ్ తదితరులు నటిస్తున్నారు. ఈచిత్రం ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

## నందమూరి కళ్యాణ్‌రామ్, మైత్రీ మూవీ కాంబినేషన్

వైవిధ్యమైన సినిమాలు పాత్రలతో తనకంటూ ప్రత్యేక క్రేజ్, ఇమేజ్‌ను సంపాదించుకున్న టాలీవుడ్ స్టార్ నందమూరి కళ్యాణ్‌రామ్.. ఆయన హీరోగా నటిస్తున్న తాజా చిత్రం అమిగోస్.. శాండిల్‌వుడ్ బ్యూటీ అషికా రంగనాథ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఆమె తొలి తెలుగు సినిమా ఇది.. రాజేంద్రరెడ్డి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. జిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు.. హై స్టైలిష్ యాక్షన్ మూవీగా రూపొందనుంది.. ఈ మూవీ నుంచి శుక్రవారం



యెక యెక.. అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ పాటను గమనిస్తే ఇది ఒకేలా ఒకరికొకరు.. సంబంధంలేని ముగ్గురు వ్యక్తులు మంజునాథ్, సిద్ధార్థ్, మైకేల్ మధ్య ఉన్న అను బంధాన్ని తెలియజేస్తుంది.. ఈ మూడు పాత్రలను నందమూరి కళ్యాణ్‌రామ్ పోషించారు.. అలాంటి ముగ్గురు అమిగోస్ ఎంతో సంతోషంగా ఉన్నారు. బీచ్‌లో ఎలా ఆడి పాడారనే విషయాలను పాటలో ఎలివేట్ చేశారు. జిబ్రాన్ సంగీత దర్శకుడిగా పనిచేసిన ఈచిత్రంలోని ఈ పాటను రామజోగయ్యశాస్త్రి అద్భుతంగా రాశారు.. అనురాగ్ కులకర్ణి ఆలపించారు. ఫిబ్రవరి 10న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.




## శీతాకాలంలో హాట్ సమ్మర్!

బాలీవుడ్ బ్యూటీ వాణీకపూర్.. హిందీలో 'శుద్ధ్ దేశీ రొమాన్స్' మూవీతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఉత్తరాదిన పలు సినిమాలు చేసి హాట్ భామగా పేరొందింది.. సౌత్‌లో నాచురల్ స్టార్ నానితో కలిసి 'ఆహా కల్యాణం' అనే చిత్రంలో నటించింది.. తమిళ, తెలుగులోకూడ ఈచిత్రం రిలీజైంది.. బాలీవుడ్‌లో బేఫికర్ మూవీలో రణబీర్‌కపూర్‌తో నటించింది.. ఆ తర్వాత హృతిక్ రోషన్‌తో కలిసి నటించిన వార్ సినిమా ఆమెకు కొంత వర్కవుట్ అయ్యింది.. ఇదిలా ఉండగా, తాజాగా సోషల్‌మీడియాలో అభిమానులకు మంచి ట్రీట్ ఇస్తోంది. ఎప్పటికపుడు తన హాట్ ఫొటోలను సోషల్‌మీడియా వేదికగా షేర్ చేస్తోంది.. తాజాగా ఒక డిజైనర్‌గౌనులో మెరిసింది.. తన పొడవాటి కాళ్ల సోయగంను చూపిస్తూ, మరోవైపు వీపు అందాలతో ఫ్యాన్స్‌కు అందాల విందు వడ్డన చేసింది.. అంతేకాదు ఈ ఫొటోలకు ఒక క్యాప్షన్‌కూడ పెట్టింది.. ' ప్రస్తుతం ప్రపంచమంతా శీతాకాలంలో ఉంటే.. కొన్ని చోట్ల మాత్రం సమ్మర్ ఉంది' అని పోస్ట్‌చేసింది..ఇక ఆమె అభిమానులు ఊరికే ఉంటారా... మరింత రెచ్చిపోయి కామెంట్లు పెడుతున్నారు.

## మనోజ్ మంచు 'వాట్ ది ఫిష్'



మీరు హార్ట్ పంపింగ్, యాక్షన్ ప్యాక్డ్, సైడ్, స్ప్లిటింట్లీ హిలేరియస్ రైడ్ కోసం సిద్ధంగా ఉన్నారా? సరే.. మీ సీట్లలో ఉండండి.. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు మీకు ఓ ప్రత్యేక 'వార్త' అందిస్తున్నారు.. ఆరేళ్ల విరామంలో ఉన్న మంచు మనోజ్ శుక్రవారం అధికారికంగా ప్రకటించిన కొత్త ప్రాజెక్టుతో గతంలో కంటే ఎక్కువ ఎనర్జీతో తిరిగి వస్తున్నారు.. వాట్ ది ఫిష్ అనే ఆసక్తికరమైన టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వరుణ్ దర్శకత్వంతోపాటు కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు.. అనౌన్స్‌మెంట్ పోస్టర్ ప్రపంచ స్థాయి వైబ్‌లను కల్గిస్తోంది.. పోస్టర్ చిత్రానికి సంబంధించిన ముఖ్య అంశాల అంతర్గత వివరాలను వెల్లడిస్తోంది.. ఈ ఆసక్తికరమైన పోస్టర్‌లో చాలా మంది తెలియని వ్యక్తులను ఎదుర్కొవటానికి మనోజ్ సిద్ధమైనట్టు తెలుస్తోంది.. గోగల్ మాస్క్‌తో ఉన్న అమ్మాయి క్యారికేచర్ చిత్రాన్ని చూపిస్తోంది.. బ్యాక్ ఫోజ్‌లో మనోజ్ ఫిట్‌గా కన్పిస్తున్నారు. మనోజ్ ఒకింత మేకోవర్ అయ్యారు. ఆయన కొత్త గెటప్‌నుచూడటానికి మరికొంత సమయం వెయిట్ చేయాల్సిందే.. దర్శకుడు వరుణ్ మాట్లాడుతూ, మనోజ్ మంచుగారితో సినిమాచేయటం ఒక గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. డార్క్ కామెడీ, హై ఆక్టేన్ థ్రిల్లింగ్ హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం ఉంటుందనారను.. భారతీయ సాంస్కృతిక కంటెంట్‌ను అంతర్జాతీయంగా చూపించాలనే చిత్తశుద్ధితో ఈ ప్రాజెక్టు వచ్చిందన్నారు. ఈసినిమా అడ్వెంచర్ షూటింగ్ అందమైన టొరంటో నగరం, కెనడాలోని వివిధ ప్రాంతాల్లో 75 రోజులపాటు జరగనుందని అన్నారు. ప్రతిభావంతులైన తెలుగు నటీనటులు, ప్రపంచ ప్రఖ్యాత నటీనటులు, సిబ్బంది ఈచిత్రం కోసం పనిచేస్తున్నారని అన్నారు. త్వరలోనే వివరాలు తెలియజేస్తామన్నారు. వివిధ భాషల్లో పాన్‌ఇండియా స్థాయిలో తెరకెక్కనున్న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కావటానికి సన్నాహాలు చేస్తున్నారు.

## ఫ్యామిలీతో చూడాల్సిన సినిమా

### 'రైటర్ పద్మభూషణ్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో యూనిట్

టాలెంటెడ్ యాక్టర్ సుహాస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'రైటర్‌పద్మభూషణ్'తో వస్తున్నారు. ఈచిత్రం ఫిబ్రవరి 3న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.. నూతన దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహించిన ఈచిత్రంలో టీనా శిల్పరాజ్ హీరోయిన్.. అనురాగ్‌రెడ్డి, శరత్ చంద్ర, చంద్రుమనోహర్ నిర్మాతలు కాగా జి. మనోహరన్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. ఈసినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. ట్రైలర్ కథాంశాన్ని వెల్లడించింది. విజయవాడకు చెందిన ఒక మధ్యతరగతి యువకుడు పద్మభూషణ్ గుర్తింపు పొందిన రచయిత కావాలని కలలు కంటాడు.. చివరకు అతను తన మొదటి పుస్తకాన్ని ప్రచురిస్తాడు. అది నిరాశపరుస్తుంది.. అందరూ అతన్ని కించపరిచినపుడు టీనా అతన్ని గొప్ప రచయితగా గుర్తిస్తుంది. కానీ కథలో ఒక ట్విస్ట్




ఉంది.. ఇది ప్రేమ కథకు ట్రబుల్స్ తెస్తుంది... కథాంశం, కథనం ఫ్రెష్‌గా అన్పిస్తోంది.. క్యారెక్టరైజేషన్స్ నుంచి హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ప్రజెంట్ చేయటం వరకు.. దర్శకుడు షణ్ముక ప్రశాంత్ అద్భుతంగా పనిచేశారు.. సుహాస్ తన హిలేరియస్ పాత్రతో కొత్తదనం తెచ్చారు.. రొమాంటిక్ ట్రాక్ కూడ ఆకట్టుకుంటోంది.. టీనా శిల్పరాజ్ తన చార్మ్‌తో ఆకట్టుకుంది.. ఈ సందర్భంగా నిర్మాత అనురాగ్ మాట్లాడారు. తాము కొత్తవారితో సినిమాలు చేయటం కొనసాగుతూనే ఉంటుందన్నారు. సుహాస్ ఇపుడు హీరోగా మా ప్రొడక్షన్‌లో సినిమా చేయటం ఒక సర్కిల్ పూర్తయినట్టు అన్పించిందన్నారు.. సుహాస్ అనే నటుడ్ని మనం సెలబ్రేట్ చేసుకోవాలన్నారు.. మనం ఎంత సపోర్ట్‌చేస్తే అతను అన్ని మంచి సినిమాలు ఇస్తూనే ఉంటాడన్నారు.. తన నుంచి మరిన్ని సినిమాలు వస్తూనే ఉంటాయన్నారు. ఫిబ్రవరి 3న ఈచిత్రం విడుదల అవుతుందన్నారు. అడివిశేష్ మాట్లాడుతూ, ఇది ఫ్యామిలీ వేడుకలా ఉందన్నారు. సుహాస్ టెర్రిఫిక్ యాక్టర్ అన్నారు ఈచిత్రం విజయవంతం కావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో హరీశ్ శంకర్, సుహాస్, హను రాఘవపూడి, శశికిరణ్ తిక్క, టీనా, దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్, నిర్మాత శరత్, నిర్మాతచంద్రు, రోహిణి తదితరులు మాట్లాడారు.

## 'ఆర్ఎక్స్ 100' దర్శకుడి చిత్రానికి 'కాంతార' సంగీత దర్శకుడు



ఆర్ఎక్స్ 100 సినిమాతో అందరి దృష్టిని ఆకర్షించిన దర్శకుడు అజయ్ భూపతి తన సొంత బ్యానర్ ఏ క్రియేటివ్ వర్క్స్ మరియు ముద్ర మీడియా వర్క్స్‌పై న్యూ జానర్ కథతో తన మూడవ చిత్రం చేయనున్నారు.. విక్రాంత్ రోనా, కాంతార వంటి చిత్రాలకు సెన్సేషనల్ ఆల్బమ్ అందిందిచన అజనీష్ లోకనాథ్ . ఒకవైపు డివైన్ ఆల్బమ్స్ ఇస్తూనే మాస్ పాటలతో ఉర్రూతలూగించారు.. ఎలాంటి కథలో అయినా తన నేపథ్య సంగీతం , పాటలతో మరోస్థాయికి తీసుకెళ్లే అజనీష్ లోకనాథ్ అజయ్ భూపతి మూడవ చిత్రానికి సంగీతం అందించనున్నారు.. సరికొత్త కథ కథనాలతో తెరకెక్కుతున్న ఈచిత్రం టైటిల్, ఇతర నటీనటుల వివరాలను త్వరలో వెల్లడిస్తామని దర్శకుడు అజయ్ భూపతి అన్నారు.

## హాట్ బ్యూటీ మరో క్రేజీ ప్రాజెక్టు

హాట్ బ్యూటీ శ్రద్ధా కపూర్.. సాహోసినిమాతో తెలుగుప్రేక్షకులకు చేరువైంది.. బాలీవుడ్‌కు పూర్తిగా సమయం కేటాయిస్తూ తాజాగా 'తూ జూతీ మైన్ మక్కార్' మూవీలో నటించింది.. ఈచిత్రంలో రణబీర్‌కపూర్ హీరోగా నటిస్తున్నారు. ఈసినిమా ట్రైలర్‌ను ఈనెల 23న విడుదల



చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈ మేరకు ఒక పోస్టర్‌ను కూడ విడుదల చేశారు.. ఈపోస్టర్‌లో శ్రద్ధాకపూర్ అందాల ఆరబోతకు అభిమానులు ఫిదా అవుతున్నారు.. అందరి అంచాలకు తగ్గట్టుగా ఈ మూవీ ఉంటుందని అంటున్నారు. కాగా రణబీర్, శ్రద్ధా జోడీకి బాలీవుడ్‌లో యమా క్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే. మార్చినెలలో విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# అంతర్జాతీయ వేదికపై ఆదివాసీల గొంతు



ఆదివాసీలు అనగానే అడవుల్లో నివసించే వారు, అభివృద్ధి ఎరుగరన్న సమాధానాలను మార్చాలనుకున్నారామె. వారిపట్ల జరిగే హింస, దోపిడీలకు అడ్డుకట్ట వేయడానికి విలేకరిగా మారి వారి గళాన్ని ప్రపంచానికి వినిపిస్తున్నారు. జసింతా కెర్‌కెటా. ఆ పల్లెల్లో మార్పునీ తెస్తున్నారు. ఆవిడ ప్రయాణమిది.

'ఝార్ఖండ్‌లోని 'ఒరాన్' తెగ మాది. ఖుద్‌పోష్ స్వస్థలం. నాన్న జయప్రకాష్ అథ్లెట్. స్పోర్ట్స్ కోటాలో పోలీసయ్యారు. ఆయన ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాల్లో చదివా. పట్టణం స్కూల్లో చేరినప్పుడు ఆదివాసీల పట్ల చిన్నచూపును మొదటిసారి చూశా. ఇతరులతో పోలిస్తే నేను నల్లగా ఉండేదాన్ని. అడవి పిల్ల, ఏమీ తెలియదంటూ నానా మాటలనేవారు. కోపమొచ్చేది. దాన్ని చదువుపై పెట్టా. పరీక్షల్లో సాధించిన రెండో స్థానం ఆత్మ విశ్వాసాన్నిచ్చింది. ఆ తర్వాత స్కూలు మారా. అక్కడ పరిస్థితి మరీ దారుణం. మనుషుల్లా కూడా చూసేవారు కాదు. ఇక్కడా నా దృష్టి చదువుపైనే! ఈసారి మొదటి ర్యాంకు. కాపీ కొట్టానని విడిగా విడిగా కూర్చోబెట్టి రాయించేవారు. అయినా ర్యాంకు అలాగే కొనసాగింది. టీచర్లు మెచ్చకపోగా గుర్రుగా ఉండేవారు. అప్పట్నుంచి ఇక వాళ్ల అభిప్రాయం మార్చదలచుకోలేదు' అంటారు 39 ఏళ్ల జసింతా.

**బాధకి అక్షరరూపం...**

ఎనిమిదో తరగతి అమ్మాయి.. బాధ ఎవరికి చెప్పాలో తెలియక దానికి కథలు, కవితలుగా అక్షర రూపమిచ్చారు. 'రాహి' అనే పత్రికకు పంపేవారు. అయిదేళ్లలో అవి ఎంతోమంది అభిమానుల్ని, స్నేహితుల్ని తెచ్చిపెట్టాయి. 'జర్నలిజంపై ఆసక్తికి మాత్రం ఓ సంఘటన కారణం. నాన్నతో విభేదాలొచ్చి అమ్మ గ్రామానికి వెళ్లిపోయింది. సెలవుల్లో ఊరెళ్లేదాన్ని. ఒసారి ఓ ఆదివాసీ జంపై కొందరు పెద్దమనుషులు ఆయుధాలతో దాడి చేశారు. పంటలు బాగా పండాలని ఓ చిన్నమ్మాయిని బలిచ్చారని.. అందుకే అలా చేశామన్నారు. భర్తను చంపేసి, భార్యను జైలుకి పంపారు. పత్రికల్లోనూ ఇదే అచ్చుయ్యింది. కానీ అక్కడ జరిగింది వేరు. ఎవరో ఆ అమ్మాయిని చంపి, పొలంలో పడేశారు. తర్వాత విషయంతెలిశాక పత్రికల్లో ఆ ప్రస్తావనే లేదు. అప్పుడే ఆదివాసీల గొంతుక అవ్వాలని జర్నలిజంలోకి వచ్చా'నంటారు జసింతా.

**విదేశాల్లోనూ గుర్తింపు....** మాస్‌కమ్యూనికేషన్స్‌లో మాస్టర్స్ చేశారీమె. కొన్నాళ్లు వివిధ పత్రికలకు పనిచేశాక ఫ్రీలాన్సర్‌గా మారారు. బిహార్, ఒడిశా, ఝార్ఖండ్.. వివిధ రాష్ట్రాల ఆదివాసీల సమస్యలు. భూవివాదాలు, వారిపై జరిగే అత్యాచారాలు వంటివెన్నింటినో బయటపెట్టారు. ఆవిడ వ్యాసాలు జాతీయ, అంతర్జాతీయ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. వాళ్ల జీవితాలను పుస్తకం, కవితల రూపంలో తెచ్చారు. ఇవి పలు భాషల్లోకీ అనువాదమయ్యాయి. ఆదివాసీ గ్రామాల్లో పిల్లలు, మహిళలకు చదువు చెప్పిస్తున్నారు. పట్టణాలకు వలసపోయిన వారిని తీసుకొచ్చి సేవాకార్యక్రమాల్లో భాగం చేస్తున్నారు. వాళ్లూ వాళ్ల మూలాలు మర్చిపోకూడదనే ఇలా చేస్తున్నా అంటారీమె. జసింతా ఆదివాసీలపై ఉండే అభిప్రాయాలను మార్చడానికి ఓ ఎన్‌జిఓతో కలిసి పిల్లల ప్రత్యేకంగా కథలు, కవితలతో ఓ మ్యాగజీన్‌నీ తీసుకొస్తున్నారు. అంతర్జాతీయ వేదికపై 'ఆదివాసీ జీవనం'పై ప్రసంగాల్చిన జసింతా రచనలు రష్యా, జర్మనీ సహా ఎన్నో భాషల్లోకి అనువాదమయ్యాయి. ❑

# కాలుష్యానికి విరుగుడు..



మన చుట్టూ ఉన్న కాలుష్యాన్ని, తింటున్న ఆహారంలో కల్తీని తిట్టుకోని రోజంటూ ఉండదు. చీకటిని తిట్టుకుంటూ కూర్చుంటే లాభమే ముంది. లేచి దీపం వెలిగిస్తే కదా వెలుగులు పరచుకునేది. లోకంలో ఏదీ సవ్యంగా, ప్రణాళికాబద్ధంగా ఉండదు. అస్తవ్యస్తంగా ఉన్నదాన్ని తిట్టుకోవడం, నిందించడం వల్ల ఒనగూరేదేమీ ఉండదు. మన వంతు ఏం చేయ గలమో ఆలోచించి కృషి చేసేందుకు ఒక అడుగు ముందుకేస్తే మరికొందరు వచ్చి కలుస్తారు. పర్యావరణ కాలుష్యానికి విరుగుడు మొక్కల పెంపకం. ఎక్కువెక్కువ మొక్కలు, పెద్దపెద్ద చెట్లు పెంచే వెసులుబాటు లేదంటే ఇక చేయగలిగింది ఏముంది అని ఆదర్శానికి తిలోదకాలు ఇవ్వొద్దు. చిన్న మొక్కలతో పని మొదలెట్టండి. మీ వ్యాపకం ఎన్నాళ్లు సాగుతుందో నమ్మకం లేదంటే కుండీలు కూడా కొనకండి. ఖాళీ అయిన స్వీట్ బాక్సులు, కొబ్బరి చిప్పలు, చిన్న చిన్న డిస్పోజబుల్ కంటెయినర్లు. లాంటి వాటిల్లో చిన్న చిన్న మొక్కల్ని ఎంచక్కా పెంచేయొచ్చు. కిటికీలు, బాల్కనీ, వరండా ఎక్కడ వీలుంటే అక్కడ పెట్టేయండి. కాసిని నీళ్లు, కొద్దిగా సూర్యరశ్మి ఉంటే చాలు. ఉల్లి పొట్టు, కూరగాయల వ్యర్థాలు వాటికి సహజ ఎరువుగా వేస్తే ఏపుగా పెరుగుతాయి. పుదీన, మెంతికూర, కొత్తిమీర, గోంగూర, అల్లం, ఉల్లి, పచ్చిమిర్చి బెండ లాంటి మొక్కల్ని నాటితే.. అవి ఎదగడం, పుష్పించి ఫలించడం చూస్తుంటే ఆనందానికి మాటలు చాలవు. ఆ ఉత్సాహం మరిన్ని మొక్కల పెంపకానికి దారితీస్తుంది. ఆనక మీ అభిరుచికి తగ్గట్టుగా అనేక మొక్కలను ఎంచుకోవచ్చు. వాకిట్లో స్థలం ఉంటే సొర, బీర, పొట్ల, కాకర, చిక్కుడు లాంటి తీగెలను డాబా మీదికి లేదా పెన్సింగుకు పాకించేయొచ్చు. మల్లె, కనకాంబరం, బంతి, చేమంతి, గులాబి, లిల్లీ, సన్నజాజి లాంటి పూలమొక్కల్ని నాటొచ్చు. మామిడి, జామ, సపోటా, నేరేడు, పనస లాంటివీ పెంచొచ్చు. ఆసక్తి, అభిరుచి ఉండాలే కానీ ఆకాశమే హద్దుగా సాగుతుంది మొక్కల పెంపకం. అది మరెందరికో ప్రేరణ కలిగిస్తుంది. ❑

# వేడుకలకు కేప్ స్టైల్..

మనవైన సంప్రదాయ దుస్తులు ఎప్పుడూ అన్నింటా బెస్ట్‌గా ఉంటాయి. కానీ, వీటికే కొంత వెస్ట్రన్ టచ్ ఇవ్వడం అనేది ఎప్పుడూ కొత్తగా చూపుతూనే ఉంటుంది. వెస్ట్రన్ లుక్స్‌ని కూడా మన వైపు కదిలించేలా కేప్స్‌ను డిజైన్ చేస్తున్నారు డిజైనర్లు ఇవి అటు పాశ్చాత్య దుస్తులు ఇటు సంప్రదాయ దుస్తులకూ బాగా నప్పుతాయి. ఏ డ్రెస్‌లోనా స్టైల్‌గా కనిపించవచ్చు వేడుక ఏదైనా బెస్ట్‌గా వెలిగిపోవచ్చు.



**ఎంబ్రాయిడరీ హంగులు...** నెటెడ్, క్రేప్, జార్జెట్ ఫ్యాబ్రిక్‌లతో డిజైన్ చేసే కేప్‌కి జరీ జిలుగులు తోడైతే ఆ అందమే వేరు. అందుకే బ్లౌజ్ నుంచి ఎంబ్రాయిడరీ కేప్‌కు కూడా మారింది.





**మిర్ర్ మెరుపులు...**

సంప్రదాయ దుస్తులకు అద్దాల మెరుపులు తెలిసిందే. కానీ, వెస్ట్రన్ స్టైల్ కేప్‌కు అద్దాలను జతచేస్తే పెళ్లి కూతురి కళ్లలోని మెరుపులా మరింత అందంగా కనిపిస్తుంది.

**చెలి చిట్కా**

ఇంగువ ను శుభ్రమైన వస్త్రంలో మూటకట్టి.. వడియాల డబ్బాలో వేయాలి. ఇలా చేస్తే వేయించినప్పుడు అవి మంచి వాసన వస్తాయి.

**ఆరోగ్య భాగ్యం**


# ఇన్‌ఫ్లుయెంజా



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

ఇన్‌ఫ్లుయెంజా దీన్నే ఫ్లూ జ్వరం లేదా గ్రిప్పీ జ్వరం అంటారు. ఇది ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాపించే అంటువ్యాధి కాబట్టి దీన్ని ఇన్ఫెక్షువస్ డిసీజ్ అంటారు. అంతేగాకుండా ఇది చలికాలంలో ముఖ్యంగా నవంబర్ నుండి మార్చి నెలలో వచ్చే వ్యాధి కాబట్టి సీజనల్ డిసీజ్ అని అంటారు. ఇది ఆర్థో మిక్సో వైరస్ తరగతికి చెందిన వైరస్ ఇన్ఫెక్షన్.

**రకాలు :** ఇది ఇన్‌ఫ్లుయెంజా ఎ,బి,సి,డి అనే నాల్గు వైరస్‌ల వస్తుంది. ఇన్‌ఫ్లూయెంజా ఎ వల్ల ప్రతి 2-4 సంవత్సరాలకి ఫ్లూ జ్వరం ఎపిడమిక్‌గా అందరికి వ్యాపిస్తుంది. ఇన్‌ఫ్లుయెంజా బి వల్ల పిల్లలకి ప్రమాదకరం. ఇన్‌ఫ్లుయెంజా సి వల్ల పిల్లలు, పెద్దలకి తీవ్రంగా వ్యాధిలక్షణాలు కన్పించి లివర్, మెదడు, గుండె, ఊపిరితిత్తుల వ్యాధులు కన్పిస్తాయి. ఇన్‌ఫ్లుయెంజా డి వల్ల పందులు, ఆవులు వంటి జంతువుల్లో వ్యాధి లక్షణాలు కన్పించి వ్యాపిస్తాయి. వ్యాధి తీవ్రతను బట్టి వ్యాధి లక్షణాల్ని 1. మైల్డ్ రకం 2. సివియర్ (తీవ్రమైన) రకంగా పరిగణించవచ్చు.ఇది శ్వాసావయవాలు, ముక్కు, గొంతుకు వచ్చే ఇన్ఫెక్షన్ ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా 3-5 మిలియన్స్ మంది ఫ్లూ జ్వరంతో బాధపడుతుంటారు. దీనివల్ల గత వందేళ్ళల్లో రెండు లక్షల మంది దాకా మరణించడం జరిగింది. ఇండియాలో ప్రతి సంవత్సరం 5-10 వేల మంది బాధపడు తుంటారు. దీన్ని 5వ శతాబ్దంలో చైనాలో గుర్తించారు. 13వ శతాబ్దంలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి గురించి అందరికి తెలియవచ్చింది. ఇది బాక్టీరియెంజా వ్యాధి గురించి అందరికి తెలియ వచ్చింది. ఇది బాక్టీరియల్ ఇన్ఫెక్షన్‌తో వస్తే హోమ్‌ఫిలస్ ఇన్‌ఫ్లుయెంజాగా మారుతుందని ఆర్‌ఎఫ్‌జె ప్రొఫిస్ 15వ శతాబ్దంలో కనుగొన్నాడు. ఒకసారి ఫ్లూ జ్వరం వచ్చిన తర్వాత అదే వైరస్ వల్ల మళ్లీ రాదు. ఆ వైరస్‌కు శరీరం వ్యాధినిరోధక శక్తిని పెంపొందించుకుంటుంది. ఇతర కారకాల వైరస్‌ల వల్ల (100 రకాలు) వ్యాధి ప్రబలే అవకాశముంది. ఉదా: కొరనా వైరస్. ఇది ఇటాలియన్ పదం నుంచి వచ్చింది. దీని వ్యాప్తి : అర్థం ఇన్ ఫ్లుయెన్స్,



విజిటేషన్. ఇది ఒకరి నుంచి మరొకరికి చాలా తేలికగా వ్యాపిస్తుంది. రోగి వస్తు వులు, మాట్లాడేటప్పుడు, తుమ్మె టప్పుడు, తగ్గేటప్పుడు వెలువడే తుంపర్ల వల్ల, స్రావాల వల్ల, గాలిద్వారా పీల్చినా, తాకినా వ్యాధి వ్యాపించే ఆస్కార ముంది. ❑

# శివ కేశవులు



దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షించేందుకు చెడుని తుంచి మంచిని పెంచేందునకు శ్రీ మహా విష్ణువు అనేక అవతారాలు ధరించాడు. మహాపరాక్రమ శాలియై తన భక్తులను రక్షించుటకు అనేక అవతారాలు దాల్చి, పాలసంద్రమున పడుకొని భక్తుల పాపములను, శత్రువుల ప్రాణాలను హరించేవాడు శ్రీ మహా విష్ణువు. ఓం నమశ్శివాయ అనేక నామ స్మరణతోనే స్వరోషాలు, సమస్తపాపాలు, సర్వరోగాలను హరింపజేస్తాడు అభిషేక ప్రియుడు పరమేశ్వరుడు. సకల ఐశ్వర్య ప్రదాత అయినప్పటికీ బోలా శంకరుడు నిర్వికారుడు, నిరాడంబరుడు. ఆయన్ని అర్థం చేసుకోవడం అంత సులభతరం కాదు. కుటుంబంలో భార్యాభర్తల ఐకమత్యం దెబ్బతిన కూడదని భావించిన శంకరుడు తన భార్యకి తనలో సగభాగానిచ్చి అర్ధనారీశ్వరునిగా ఉండిపోయాడు. శ్రీమహా విష్ణువు తన వక్షస్థలమీద భార్య లక్ష్మీదేవిని ధరించి 'లక్ష్మీపతి' అనిపించుకుంటే, పరమేశ్వరుడు సగం శరీరంలో తన భార్యని ధరించి 'అర్ధనారీశ్వరుడు' అనిపించుకున్నాడు. ఈ విధంగా పేరిన నెయ్యి శివుడైతే, కరిగిన నెయ్యి విష్ణువు. నాణానికి బొమ్మ శివుడైతే, బొరుసులాంటివాడు విష్ణువు. పుట్టిన వాళ్ల పోషణ రక్షణాలను విష్ణువు చూస్తుంటే, కాలం తీరిందనగానే లయాన్ని చేసేవాడు శివుడు. ఇద్దరూ ధనస్సులను ధరిస్తారు. ఒకరు నిలువు నామమైతే, మరొకరు అడ్డబొట్టు పెట్టుకుంటాడు. ఇద్దరు కన్నులు సూర్యచంద్రులే! ఇద్దరి చేతుల్లోనూ అత్యంత పవిత్రమైన శంఖం ఉంటుంది. ఒకరిది వైకుంఠమైతే, మరొకరిది కైలాసం, ఇలా ఇద్దరూ ఒకే విధంగా ఉంటూ రూపాలు వేరుగా కనిపిస్తాయి.

- కాయల నాగేంద్ర

**ఆధ్యాత్మికం**

# గర్భిణిగా ఉన్నప్పుడు పని చేస్తే..

ఆరోగ్యం సహకరిస్తే గర్భిణిగా ఉన్నప్పుడు మహిళలు తమ తమ విధుల్లో కొనసాగడం వల్ల ఇటు తల్లికి, అటు పుట్టుబోయే బిడ్డకు మంచిదని చెబుతున్నారు నిపుణులు. ఈ క్రమంలో..

- తొమ్మిది నెలల పాటు చురుగ్గా పని చేయడం వల్ల సుఖ ప్రసవం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయట.
- ఇలా మనం ఎప్పుడూ పనిలో బిజీగా ఉండడం వల్ల లేనిపోని ఆలోచనలు మనసులోకి రాకుండా మానసికంగా దృఢంగా ఉండచ్చు.
- కొంతమంది కాబోయే తల్లులు పనిలోనే ఆనందాన్ని వెతుక్కుంటారు. అలా వారు ప్రెగ్నెన్సీ అంతా హ్యాపీగా ఉంటే. పుట్టబోయే బిడ్డ కూడా హ్యాపీగా, యాక్టివ్‌గా ఉండే అవకాశాలున్నాయని చెబుతున్నారు నిపుణులు. అలాగే ఈ సమయంలో మరికొన్ని జాగ్రత్తలు కూడా తీసుకోవాలని సూచిస్తున్నారు.
- గర్భిణిగా ఉన్నప్పుడు కూడా కొంతమంది వ్యాయామాలు చేస్తుంటారు. అయితే ఈ క్రమంలో మీ సొంత నిర్ణయం కాకుండా నిపుణుల సలహా మేరకే వాటిని చేయడం మంచిది. అలాగే మీ ఆరోగ్యం సహకరించకపోయినా వ్యాయామం చేసే విషయంలో మీ శరీరాన్ని అస్సలు బలవంత పెట్టద్దు. ఎందుకంటే ఇలా బలవంతంగా మీరు చేసే వ్యాయామాలు మీపై, మీ బిడ్డపై ప్రతికూల ప్రభావం చూపచ్చు.
- నెలలు నిండుతున్న కొద్దీ పెరుగుతున్న పొట్ట వల్ల అసౌకర్యం కలగచ్చు. ఈ క్రమంలో పొట్ట సపోర్ట్ కోసం గైనకాలజిస్ట్ సలహా మేరకు బెల్లీ బ్యాండ్ వాడచ్చు.
- గర్భిణిగా ఉన్నప్పుడు ఇంట్లోనే కాదు. బయటికి వెళ్లినా సౌకర్యవంతంగా ఉండే దుస్తుల్ని ధరించడానికే మొగ్గు చూపాలి. ఈ క్రమంలో వదులుగా ఉండే, కాటన్ తరహాదుస్తులు వేసుకుంటే కంఫర్టబుల్‌గా ఉంటుంది. అలాగే హీల్స్‌కు బదులుగా ఫ్లాట్‌గా ఉండే చెప్పులు ఎంచుకుంటే ఎలాంటి అసౌకర్యం ఉండదు.
- ఖాళీ సమయాల్లో మీకు నచ్చిన పనులు చేయడం, మ్యూజిక్ వినడం.. వంటివి చేస్తే మనసుకు శరీరానికి రిలాక్స్‌డ్‌గా ఉంటుంది. అలాగే సరిపడా నిద్ర పోవడం కూడా ముఖ్యమే.
- ఇక పని బిజీలో పడిపోయి నిర్ణీత వ్యవధిలో క్రమం తప్పకుండా డాక్టర్ చేత చెకప్ చేయించుకోవడం మాత్రం అస్సలు మర్చిపోవద్దు.




ఇలా ఈ చిట్కాలన్నీ పాటిస్తూ గర్భిణిగా ఉన్న సమయంలోనూ హ్యాపీగా తమ తమ పనుల్ని, వృత్తి ఉద్యోగాల్ని కొనసాగించచ్చని చెబుతున్నారు నిపుణులు. అయితే ఒకవేళ ఈ క్రమలో మరీ అల సటగా అనిపిచినా, శరీరం సహకరించ కపోయినా బలవంతంగా ముందు కెళ్లడం మాత్రం అస్సలు చేయద్దంటున్నారు. తద్వారా తల్లీబిడ్డలిద్దరి మీదా దాని ప్రభావం పడుతుందట!కాబట్టి ఇది గుర్తుపెట్టుకొని నిపుణుల సలహా మేరకు మసలుకుంటే అటు ప్రెగ్నెన్సీని ఎంజాయ్ చేయచు. ఇటు మీ పనుల్నీ పూర్తిచేసుకోవచ్చు. ❑

# కళ్లకు మేకప్ వేస్తున్నారా ?

**సందర్భం చిన్నదైనా, పెద్దదైనా సరే... మేకప్ మాత్రం అదిరిపోవాలనుకునే అమ్మాయిల సంఖ్య ఎక్కువ. అందుకే వీటిని విరివిగా వాడేస్తున్నారిప్పుడు. అయితే, కళ్లకు అలంకరణ చేసేప్పుడు మాత్రం కొన్ని జాగ్రత్తలు తప్పక తీసుకోవాలనీ హెచ్చరిస్తున్నారు మేకప్ నిపుణులు.**

- కంటికి మేకప్ వేసుకుని అలానే నిద్రపోవద్దు. ఎందుకంటే అవి కళ్లల్లోకి వెళ్తే అలర్జీలు వస్తాయి. కచ్చితంగా పడుకునేముందు తప్పనిసరిగా శుభ్రం చేయాలి. ఇందుకోసం ఆల్కహాల్ ఫ్రీ రిమూవర్‌ని వాడితే మేలు.
- . కళ్లకు వాడే మేకప్ వస్తువులు హైపో అలెర్జినిక్ రకాలై ఉండేలా చూసుకోండి. లేదంటే వేలితో కొద్దిగా తీసుకుని చేతిమీదో, చెవి వెనుకో రాసి పరీక్షించండి. ఎందుకంటే వీటి తయారీలో ఉండే రంగులూ, పరిమళాలూ, ఇంతరత్రా ప్రిజర్వేటివ్స్.. మీ కళ్లని ఇబ్బంది పెట్టొచ్చు.

**ఫంక్షన్‌లలో..** ఒకే మేకప్‌ని ఇద్దరు ముగ్గురు వాడేస్తుంటారు. అలా చేయొద్దు. మేకప్ ఆర్టిస్ట్‌తో వేయించుకున్నా.. కూడా ఇతరులతో అస్సలు పంచుకోవద్దు. ఎందుకంటే వీటిల్లో బోలెడంత బ్యాక్టీరియా ఉంటుంది. ఇది ఒకరినుంచి ఒకరికి పాకి.. పరిణామం చెందే అవకాశమూ ఉంది. కొత్త సమస్యలు కొని తెచ్చుకోవద్దు.



# రెండో వన్డేపై టీమిండియా ధీమా

## నేడు రాయ్‌పూర్‌లో భారత్ వర్సెస్ కివీస్ మ్యాచ్



**రాయ్‌పూర్:** న్యూజిలాండ్‌పై మూడు వన్డేలసిరీస్‌లో తొలిమ్యాచ్‌లో విక్టరీ బోణీచేసిన జోష్‌లో ఉన్న టీమిండియా రెండో వన్డేకూడా గెలిచి సిరీస్ కైవసంచేసుకునేపట్టుదలతో ఉంది. చివరిమ్యాచ్‌లో బెంచ్‌బలాన్ని పరీక్షించుకోవచ్చుని కూడా ఆలోచిస్తోంది. తొలివన్డేలో ఓడినా మైకేల్‌బ్రేస్‌వెల్ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో రెండింతలు ధీమా పెరిగింది. విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. ఈమ్యాచ్‌పై ఇపుడు సర్వత్రా ఆసక్తి నెలకొంది. టీమిండియా న్యూజిలాండ్ జట్లమధ్య రెండో వన్డే రాయ్‌పూర్ వేదికగా జరుగుతుంది. రెండో వన్డేలో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చు. శుభ్‌మన్ గిల్ విధ్వంసకర డబుల్‌సెంచరీకి మహ్మద్‌సిరాజ్ సంచలనప్రదర్శన తోడుకావడంతో టీమిండియా విజయం సాధించింది. విన్నింగ్ కాంబినేషన్‌నే టీమ్‌మేనేజ్‌మెంట్ కొనసాగిస్తుంది. రెస్ట్‌పేరిట బెంచ్‌కు పరిమితంచేసిన పేస్ సెన్సేషన్‌ను ఉమ్రాన్ మాలిక్‌ను జట్టులోకి తీసుకునే ఛాన్స్ ఉంది. అదేజరిగితే తొలివన్డేలో విఫలం అయిన శార్థూల్‌ఠాకూర్‌పై వేటుపడుతుంది.

ఉప్పల్ వన్డేలో శార్థూల్‌ఠాకూర్ రెండు వికెట్లు తీసినా పరుగులు ఎక్కువ ఇచ్చాడు. ఏడు వైడ్లు వేసి విమర్శలపాలయ్యాడు. కానీ చివరి ఓవర్‌లో విధ్వంసకర బ్రేస్‌వెల్‌ను ఔట్‌చేసి భారత్‌కు విజయాన్ని అందించాడు. ఇక వరుసగా ఆడుతున్న మహ్మద్‌షమీకి ఈ మ్యాచ్‌నుంచి విశ్రాంతి రావచ్చు. ఉప్పల్‌మ్యాచ్‌లో షమీస్థాయికి తగిన ప్రదర్శన ఇవ్వలేదు. ఒక వికెట్‌తీసినా కీలక సమయంలో పరుగులు ఇచ్చేశాడు. పరిస్థితులకు తగినట్లుగా షమీ బౌలింగ్ చేయలేకపోయాడని ఆతడికి రెస్ట్ ఇచ్చే యోచనలో టీమ్‌మేనేజ్‌మెంట్ ఉంది. అదేజరిగితే శార్థూల్‌ప్లేస్‌కు ఢోకాలేదు. అప్పుడు షమీ ప్లేస్‌లో ఉమ్రాన్‌బరిలోకి వస్తాడు. ఓపెనర్లుగా శుభ్‌మన్‌గిల్, రోహిత్‌శర్మలు రావచ్చు. డబుల్ సెంచరీతో గిల్ ఓపెనర్‌గా ముద్ర పడ్డాడు. ఇక కోహ్లీ మొదటి వన్డేలో విఫలం అయినా సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. రాయ్‌పూర్‌లో మంచిరికార్డుఉంది. మిడిలార్డర్‌లో ఇషాన్ విఫలం అయినా ఆతడికి మరోఛాన్స్ రావచ్చు. సూర్యకుమార్‌యాదవ్ ఐదోస్థానంలో బరిలోకి వస్తాడు. ఆతడుభారీ ఇన్నింగ్స్ ఆడాల్సి ఉంది. టాప్5లో మార్పులుచేసే ఛాన్స్‌లేక పోవడంతో రజత్‌పటీదార్, శ్రీకర్‌భరత్‌లు బెంచ్‌కేపరిమితం అవుతారు. ఇక ఆల్‌రౌండర్లుగా హార్థిక్ పాండ్యా, వాషింగ్టన్‌సుందర్‌లు ఉంటారు. షెహబాజ్ అహ్మద్‌కూడా బెంచ్‌కే పరిమితం అవుతాడు.

స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్ చోటుకు ఢోకాలేదు. ఫలితంగా యుజ్వేంద్రచాహల్ బెంచ్‌కే పరిమితంఅవుతాడు. పేస్‌విభాగం మహ్మద్ సిరాజ్ నడిపిస్తాడు. షమీ, ఉమ్రాన్‌లతోకలిసి పేస్ పర్యవేక్షణచేస్తాడు. ఇక తుదిజట్టు పరంగాచూస్తే రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్ కోహ్లీ, ఇషాన్‌కిషన్, సూర్యకుమార్ యాదవ్, హార్థిక్ పాండ్యా, వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్ యాదవ్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమ్రాన్ మాలిక్/శార్థూల్‌ఠాకూర్‌లు ఉంటారని అంచనా.



## రోహిత్ కెప్టెన్సీకి బిసిసిఐ ఎసరు?

**న్యూఢిల్లీ:** రోహిత్‌శర్మ నాయకత్వంలోని భారత జట్టు వన్డే ప్రపంచకప్‌కోసం సన్నద్ధం అవుతోంది శ్రీలంకపై వన్డే సిరీస్ క్లీన్‌స్వీప్‌చేసిన టీమిండియా కివీస్‌పై తొలి వన్డేలో విజయం సాధించి ప్రపంచకప్ సన్నద్ధతను మెరుగ్గా ప్రారంభించింది. ప్రపంచకప్ ముగిసాక వన్డేల్లో టీమిండియా కెప్టెన్సీని హార్థిక్ పాండ్యకు అప్పగిస్తారని తెలుస్తోంది. దీనితో వైట్‌బాల్‌కెప్టెన్సీ పగ్గాలను హార్థిక్ పాండ్యకు ఇచ్చినట్లవుతుంది. 2024 టి20 వరల్డ్‌కప్‌వరకూ పరిమిత ఓవర్లక్రికెట్‌లో టీమిండియా కెప్టెన్‌గా పాండ్యా వ్యవహరించనున్నాడు. రోహిత్‌శర్మకు ఇప్పటికే 36 ఏళ్లుఉన్నాయి. ఆతడు గాయాలబారినపడిన సందర్భాలున్నాయి. దీనితో ప్రపంచకప్ తర్వాత హిట్‌మ్యాన్‌కొనసాగే అవకాశాలు లేవు. ఒకవేళ భారత్ ప్రపంచకప్ గెలిస్తే ఆతడు వెంటనే రిటైర్మెంట్‌ప్రకటించే అవకాశం లేకపోలేదు. ప్రపంచకప్ ముగిశాక రోహిత్‌శర్మ టెస్టుఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతాడని బిసిసిఐ అంచనావేస్తోంది. టెస్టుల్లో కెప్టెన్‌గా రోహిత్‌కొనసాగింపు, హిట్‌మ్యాన్‌భవిష్యత్తుపై వన్డే ప్రపంచకప్ తర్వాత బోర్డు ఒకనిర్ణయానికి వస్తుంది. ఒకవేళరోహిత్ టెస్టుల్లోకొనసాగినా రాహుల్‌కు కెప్టెన్సీ అప్పగించే ఛాన్స్ ఉంది. ఈ ఏడాది వరల్డ్‌కప్ టోర్నీవరకూ రోహిత్ జట్టును నడిపిస్తాడు. 2023 వరల్డ్‌కప్ ముగిసాక కెప్టెన్సీ, వన్డేఫార్మాట్‌లో ఆడే విషయమై ఆతడిని ఒక నిర్ణయం తీసుకోవాలని బిసిసిఐ యోచిస్తోంది. రోహిత్‌తోపాటే సీనియర్లెవరకూ ఇకపై టి20ల్లోఆడే అవకాశం కనిపించడంలేదు. టి20 ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్‌తోజరిగే మ్యాచ్‌రోహిత్‌కు చివరి టి20 అని చెప్పాలి. సీనియర్లను పొట్టిఫార్మాట్‌కు ఎంపికచేసే ప్రక్రియలో సెలక్టర్లు సుముఖంగా లేరు. కెప్టెన్సీ మార్పుపై బిసిసిఐ అధికారికప్రకటన చేయక పోయినా బ్రాడ్‌కాస్టర్, బిసిసిఐలోని కీలకవ్యక్తులు క్లారిటీతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక రాణింపులేని కెఎల్ రాహుల్‌స్థానంలో వైస్‌గా వన్డేల్లో హార్థిక్‌పాండ్యనుప్రమోట్‌చేసిన సెలక్టర్లు ఇప్పటికే హార్థిక్‌ను సిఫారసు చేసినట్లు అంచనా. రోహిత్‌కుప్రత్యామ్నాయంగా పాండ్యాకంటే మంచి ప్రత్యామ్నాయం లేదు. ఇక టెస్టు కెప్టెన్సీ పరంగా కెఎల్‌రాహుల్‌నుపరిశీలిస్తున్నట్లు బిసిసిఐ వర్గాల భోగట్టా.

## ఆడక్కర్లేదు..నాతో కూర్చుంటే చాలు!


### రిషబ్‌పంత్‌పై ఢిల్లీ కేపిటల్స్ కోచ్ రికీపాంటింగ్



**న్యూఢిల్లీ:** టీమిండియా వికెట్‌కీపర్ బ్యాటర్ రిషబ్‌పంత్ గాయపడి చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. కోలుకోడానికి ఆరునెలలకుపైగా సమయం పడుతుందని ముంబయి కోకిలాబెన్ ఆసుపత్రి వర్గాలు తెలపడంతో ఈ ఏడాది అంతర్జాతీయ క్రికెట్‌తోపాటు ఐపిఎల్‌కు కూడా పంత్ దూరం అవుతున్నాడు. పంత్ ఢిల్లీ కేపిటల్స్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. పంత్‌విషయమై ఢిల్లీ కేపిటల్స్ హెడ్‌కోచ్ రికీపాంటింగ్ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. పంత్ ఈసారి ఐపిఎల్ ఆడకపోయినా పర్లేదు కానీ డగౌట్‌లో నాపక్కన కూర్చుంటే చాలని అన్నాడు. ట్విట్టర్‌లో బుమ్రా భార్య ప్రెజంటేటర్ సంజనాగణేశన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాంటింగ్‌మాట్లాడాడు. అలాంటి వ్యక్తులను భర్తీచేయలేదు. అంతే అలాంటి ప్లేయర్స్ చెట్లపై పెరగరు. టీమ్‌లో పంత్‌స్థానంలో వచ్చే వికెట్‌కీపర్ బ్యాటర్‌కోసం మేం వెతకాలి. ఆతడు చూడటానికి ఫిట్‌గా లేకపోయినా కూడా పంత్‌మాతో ఉండాలనే కోరుతున్నాం. పంత్ ఓ కెప్టెన్‌గానే కాదు అందరినీ ఆకట్టుకునే ఆతని నవ్వు మాకు నచ్చుతుంది. పంత్‌ప్రయాణాలకు సిద్ధంగా ఉంటే టీమ్‌తోపాటు రాగలిగితే ఆతడు డగౌట్‌లో నాతోపాటు కూర్చోవాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. మార్చినెలలో మేం శిబిరం ఏర్పాటుచేస్తాం. అప్పటిలోగా ఆతడు రాగలిగితే టీంతోపాటు ఉండాలనికోరుతున్నా. పంత్ అంటే నాకు చాలా ఇష్టం ఆతడు త్వరగా కోలుకోవాలని ఆకాక్షిస్తున్నట్లు రికీపాంటింగ్ అన్నాడు.

## కావ్యా..నన్ను పెళ్లాడతావా?

### సన్‌రైజర్స్ యజమానికి వింత అనుభవం!




**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో సన్‌రైజర్స్ ఈస్ట్రన్‌కేప్ అదరగొట్టే ప్రదర్శనచేస్తోంది. మూడో విజయం సాధించిన ఆజట్టు పాయింట్లపట్టికలో రెండోస్థానంలో ఉంది. పార్ల్ రాయల్‌ను 127/7కే పరిమితంచేసిన జట్టు ఐదు వికెట్లతేడాతో రాయల్‌పై విక్టరీ నమోదు చేసింది. దీనితో ఆరెంజ్ ఆర్మీ ఫ్రాంఛైజీ కావ్యమారన్‌కు సంతోషం పెరిగింది. కాగా పార్ల్‌రాయల్‌మ్యాచ్‌లో విస్తుపోయే సంఘటన జరిగింది. మ్యాచ్ చూడటానికి వచ్చిన ఓ సౌతాఫ్రికన్ కావ్యమారన్ నన్ను పెళ్లిచేసుకుంటావా అని అడిగాడు. కావ్య మారన్ విల్‌యు మ్యారీమీ అనే అక్షరాలు ఉన్న ప్లకార్డును ప్రదర్శించాడు. ఈ మ్యారేజ్ ప్రపోజల్‌ను ఎస్20 తన అధికారిక సోషల్‌మీడియా హ్యాండిల్‌లో పోస్టుచేసింది. సన్‌నెట్‌వర్క్ కళానిధి మారన్ కుమార్తె కావ్యమారన్ అన్న సంగతి తెలిసిందే. ఐపిఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచూజీకి సహయజమానిగా ఉన్న కావ్య ఇటీవలే ప్రారంభించిన సౌతాఫ్రికా టి20 లీగ్‌లో సన్‌రైజర్స్ ఈస్ట్రన్‌కేప్‌కు యజమానిగా ఉన్నారు. సన్‌మ్యూజిక్2తోపాటు సన్‌టివి నెట్‌వర్క్‌లోని ఎఫ్ఎం ఛానెళ్లు ఆమె చూస్తున్నారు. ఆరెంజ్ టాప్ మేనేజ్‌మెంట్‌తోకలిసి ఏటా ఐపిఎల్ వేలంలో చురుకుగా పాల్గొంటారు. ఆరెంజ్ ఆర్మీ ఆడే మ్యాచ్‌లో స్వయంగా వీక్షిస్తారు. ఎస్ఎ టి20లో వరుస విజయాలతో జోష్‌మీదున్న సన్‌రైజర్స్ శరనివారం జోబర్గ్ సూపర్‌కింగ్స్‌తో తలపడుతుంది.

## కొత్త లుక్‌తో ధోనీ జోష్!



**ముంబయి:** టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ కొత్త అవతారంలో భేషుగ్గా కనిపిస్తున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇచ్చినతర్వాత ధోనీ బయటకు పెద్దగా రావడం లేదు. కేవలం ఐపిఎల్ ఉన్నపుడు మాత్రమే దర్శనమిస్తున్నాడు. మరో రెండునెలల్లో ఐపిఎల్ మొదలవుతున్న నేపథ్యంలో ధోనీ తన ప్రాక్టీస్ ప్రారంభించాడు. ఇటీవలే తన ప్రాక్టీస్‌కు సంబంధించిన విడియోకూడా సోసల్‌మీడియాలో వైరల్‌అయింది. ప్రాక్టీస్ ముగించుకుని వస్తున్న ధోనీ తెల్లగడ్డం, నల్లజుట్టుతో సాల్ట్ అండ్ పెపర్‌లుక్‌లో అభిమానులకు కనిపించాడు. ధోనీ ఇలా కొత్తగా కనిపించడం చాలామందిని ఆకట్టుకుంది. ఒకరోజు ముందుకూడా ధోనీ ఫోటోలు తీసారు. కానీ స్పష్టంగా రాకపోవడంతో పట్టువదలనివిక్రమార్కుడిలా మళ్లీ ప్రయత్నించి ఫాన్స్ ఫోటోలు తీసారు. ఈఫోటోలతోపాటు ధోనీకి ఇదే చివరి ఐపిఎల్‌సీజన్ అన్న ఊహాగానాలకు కూడా తెరతీసారు. గత ఏడాదికూడా ఇదేప్రచారంజరిగింది. ధోనీ సారథ్యంలో సిఎస్కే ఇప్పటివరకూ నాలుగుసార్లు ఐపిఎల్ టైటిల్ గెలిచింది.

## వేల మంది గూగుల్ ఉద్యోగులు ఇంటికే..

**ముంబై, జనవరి 20:** గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ వేలాది మంది ఉద్యోగులకు షాకిస్తోంది. ఆల్ఫాబెట్ ప్రపంచవ్యాప్తంగా 12వేల మంది ఉద్యోగాలను తగ్గించనుంది. ఈ మేరకు గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ శుక్రవారం ఉద్యోగులకు ఒక ఇ-మెయిల్‌లో సమాచారం అందించారు. ప్రత్యర్థి మైక్రోసాఫ్ట్ 10వేల మంది కార్మికులను తొలగిస్తామని చెప్పిన కొన్ని రోజుల తర్వాత తాజా పరిణామం వెలుగులోకి వచ్చింది. టెక్ దిగ్గజ సంస్థల్లో గత కొన్నాళ్లుగా సాగుతున్న ఉద్యోగాల తొలగింపులు ఐటి ఉద్యోగుల్లో కలకలం రేపుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా తన సిబ్బందిలో 6శాతం మేర తగ్గించుకోనుంది. ఖర్చుల నియంత్రణ, పెరుగుతున్న ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొనే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వర్క్‌ఫోర్స్‌ను సుమారు 12వేల మందిని తొలగిస్తున్నామనే బాధాకరమైన నిర్ణయాన్ని వెల్లడించడం కష్టంగా ఉంది. ఇష్టంతో కష్టపడి పనిచేసే అద్భుతమైన ప్రతిభావంతులకు వీడ్కోలు పలుకుతున్నందుకు చాలా బాధగా ఉంది. ఇప్పటికే ప్రభావితమైన ఉద్యోగులకు ప్రత్యేక ఇ-మెయిల్‌ను పంపాం అని సుందర్ పిచాయ్ తన ఉద్యోగులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. కంపెనీ చరిత్రలో ఇంత పెద్ద స్థాయిలో ఉద్యోగులను తొలగించడం గతంలో ఎన్నడూ లేదని టెక్ వర్గాలు భావిస్తున్నాయి. కాగా గత యేడాదితో పోలిస్తే కంపెనీ లాభం 27 శాతం పతనమై 13.9 బిలియన్ డాలర్లకు చేరుకుంది.




## 500 ఎయిరిండియా ఆర్డరులో 'ఇంజిన్ సమస్య'!

**న్యూఢిల్లీ, జనవరి 20:** దాదాపు 500 విమానాల కోసం ఎయిరిండియా పెట్టదలచిన అత్యంత భారీ ఆర్డరు తాత్కాలికంగా నిలిచిపోయింది. ఎయిర్‌బస్, బోయింగ్‌లతో టాటా గ్రూప్‌నకు చెందిన ఎయిరిండియా ఈ డీల్ కుదుర్చుకొనేందుకు రెడీ అయిన విషయం విదితమే. పౌర విమానయాన చరిత్రలోనే అతి పెద్ద ఆర్డరుగా దీన్ని చెబుతున్నారు.

బోయింగ్ 737 మ్యాక్స్ విమానాలకు కావాల్సిన ఇంజిన్ల సరఫరా కోసం జనరల్ ఎలక్ట్రిక్‌కు చెందిన సిఎఫ్ఎం ఇంటర్నేషనల్, సాఫ్రన్ ఎస్ఎ సంస్థలతో కూడిన జాయింట్ వెంచర్‌తో జరుపుతున్న చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడినట్లు తెలిసింది. మరమ్మత్తుల కోసం ఎయిరిండియా గంట లెక్కల చెల్లించే పరిహారం విషయంలో ఇరుపక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదని తెలుస్తోంది. ప్రస్తుతం బోయింగ్, ఎయిర్‌బస్‌లలో వినియోగిస్తున్న టర్బోఫ్యాన్ ఇంజిన్లలో అంచనాల కంటే ముందే మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఏర్పడుతుందని ఇంజిన్ల తయారీ సంస్థల వాదన. ఈ నేపథ్యంలో చెల్లింపుల విషయంలో సదరు సంస్థలు ఏ మాత్రం రాయితీ ఇవ్వడానికి సిద్ధంగా లేవని తెలుస్తోంది. ఈ భారీ ఆర్డరు విలువ 100 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.8.2 లక్షల కోట్లు కంటే ఎక్కువగా ఉంటుంది.



వాస్తవానికి గత యేడాది చివరి నాటికే అధికారికంగా ఈ డీల్‌ను ఖరారు చేసుకోవాలని ఎయిరిండియా భావించింది. గత కొన్నినెలలుగా ఆయా కంపెనీలతో చర్చలు జరుపుతోంది. కానీ ఇంజిన్ సరఫరా సంస్థలతో ఏర్పడిన ప్రతిష్టంభన వల్ల ఇది ఆలస్యమవుతోందని తెలుస్తోంది. ఈ నెలాఖరు కల్లా ఒప్పందాన్ని ఖరారు చేసుకునేందుకు ఎయిరిండియా తీవ్రంగా యత్నిస్తున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న అధికారులు తెలిపారు.

## 19యేళ్ల తర్వాత టాటా గ్రూప్ ఐపిఒ..

**ముంబై, జనవరి 20:** టాటా మోటార్స్ అనుబంధ సంస్థ అయిన టాటా టెక్నాలజీస్ కంపెనీని ఐపిఒగా మార్కెట్లోకి తీసుకురావాలని గ్రూప్ నిర్ణయించింది. అయితే ఇది 19 యేళ్ల తర్వాత టాటాల నుంచి మార్కెట్లోకి వస్తున్న ఐపిఒ కావడం విశేషం. ఈ ఐపిఒ ద్వారా కంపెనీ రూ.3,500 నుంచి రూ.4,000 కోట్లను సమీకరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ ఇష్యూ తర్వాత కంపెనీ మార్కెట్ విలువ దాదాపు 16,200 కోట్ల రూపాయల నుంచి 20వేల కోట్ల రూపాయల వరకు ఉండవచ్చని సమాచారం. దీనిని కార్యరూపంలోకి తీసుకొచ్చేం దుకు ఇప్పటికే టాటాలు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు మూలాల ప్రకారం తెలుస్తోంది. గత నెలలో టాటా మోటార్స్ బోర్డు ఐపిఒ దనఆవరా టాటా టెక్‌లో కొంత వాటాను విక్రయించే ప్రతిపాదనను ఆమోదించింది. అప్పటి నుంచి కంపెనీకి చెందిన అన్‌లిస్టెడ్ షేర్లు క్రమంగా పెరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం టాటా సన్స్ చైర్మన్‌గా ఉన్న ఎన్.చంద్రశేఖరన్ హయాంలో టాటా గ్రూప్‌కి ఇదే తొలి ఐపిఒ కావడం విశేషం. అయితే కంపెనీ ఐపిఒ కోసం ఎటువంటి తేదీని నిర్ణయించలేదు. కంపెనీలో టాటా మోటార్స్ 74.42శాతం, ఆల్ఫా టిసి 8.96శాతం, టాటా కేపిటల్ గ్రోత్ ఫండ్ 4.48 శాతం వాటా కలిగి ఉన్నాయి. దేశంలోని పురాతన వ్యాపార సామ్రాజ్యమైన టాటా గ్రూప్ చివరిగా 2004లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఐపిఒను మార్కెట్లోకి తీసుకొచ్చింది. ప్రస్తుతం దేశంలోని రెండవ అత్యంత విలువైన కంపెనీగా టిసిఎస్ ఎదిగింది.




## వాణిజ్యం

## నీటిశుద్ధి రంగంపై అదానీ ఫోకస్


**ముంబై, జనవరి 20:** దేశంలోని గాలి, నేల, నీరు అనే తేడా లేకుండా అన్ని రంగాల్లోనూ అదానీ గ్రూప్ తన వ్యాపారాలను విస్తరించుకుంటూ పోతోంది. ఇప్పటికే ఈ వ్యాపార సమూహం పోర్టులు, విమానాశ్రయాలు, రోడ్లు, ఎక్స్‌ప్రెస్‌వేలు, విద్యుత్ ఉత్పత్తి అండ్ పంపిణీ, సిమెంట్ తయారీ, డేటా సెంటర్లు వంటి అనేక వ్యాపారాల్లోకి ప్రవేశించింది. అయితే ఇప్పటికే కంపెనీ తన విస్తరణ వాదాన్ని వీలైనంత ముందుకు తీసుకెళ్లేందుకు మొగ్గుచూపుతోంది. అదానీ గ్రూప్ తన వ్యాపారాన్ని మరింత విస్తరించేందుకు వాటాలని విక్రయించాలని నిర్ణయించినట్లు చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జుకేశిందర్ సింగ్ తెలిపారు. వచ్చే వారం ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ ద్వారా అదానీ ఎంటర్‌ప్రైజెస్ మార్కెట్ నుంచి రూ.20వేల కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో ఒక్కో షేరు ధర రూ.3,112-3,276 మధ్య ఉంటుందని ఆయన వెల్లడించారు. ఇది విజయవంతమైతే కంపెనీ దేశంలో రెండవ అతిపెద్ద ఎఫ్‌పిఒ ప్లేట్ చేసిన కంపెనీగా అవతరిస్తుంది. ఇప్పటి వరకు అనేక రంగాల్లో వ్యాపారాన్ని కొనసాగిస్తున్న అదానీ కన్ను ఇప్పుడు నీటిపై కూడా పడింది. కంపెనీ వాటర్ ప్యూరిఫికేషన్, ట్రీట్‌మెంట్, డిస్ట్రిబ్యూషన్ వంటి రంగాల్లోని వ్యాపార అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని నిర్ణయించిందని జుకేశిందర్ సింగ్ వెల్లడించారు. నీటి రంగంలో ఉన్న అవకాశాలను గ్రూప్ అధ్యయనం చేస్తోం



దని తెలుస్తోంది. అయితే సొంతంగా ముందుకు సాగాలా లేక జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు, కంపెనీల కొనుగోలు చేయాలా అనే వ్యూహాలను కంపెనీ చూస్తున్నట్లు సమాచారం. ఎఫ్‌పిఒ ద్వారా సేకరించిన రూ.20వేల కోట్లలో రూ.10,869 కోట్లను గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు, ప్రస్తుత విమానాశ్రయాల్లో పనులు, గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణానికి కంపెనీ వినియోగించనుంది. ఇక రూ.4,165 కోట్లను విమానాశ్రయాలు, రోడ్లు, సోలార్ ప్రాజెక్ట్ అనుబంధ సంస్థల కోసం తీసుకున్న రుణ చెల్లింపులకు కంపెనీ వినియోగించనుంది. గ్రీన్ హైడ్రోజన్ పర్యావరణ వ్యవస్థలో 3 మిలియన్ టన్నుల వరకు గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని అదానీ గ్రూప్ ప్రయత్నిస్తోంది. ఇందుకోసం రానున్న 10యేళ్లలో దాదాపు 50 బిలియన్ డాలర్లను వెచ్చించాలని నిర్ణయించినట్లు గతంలో ప్రకటించింది. ఇదే క్రమంలో గుజరాత్ ముంద్రా సెజ్‌లో తన సోలార్‌మాడ్యూల్ తయారీ సామర్థ్యాన్ని యేడాదికి 10 జిడబ్ల్యూ వరకు విస్తరించాలని అదానీ గ్రూప్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

## ప్రత్యక్ష పన్నుల్లో 19% వృద్ధి కష్టమే!

**న్యూఢిల్లీ, జనవరి 20:** నికర ప్రత్యక్ష పన్నుల్లో ఈ యేడాది నమోదైన రికార్డు వృద్ధిని వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగించడం సాధ్యం కాకపోవచ్చునని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రపంచవ్యాప్తంగా మందగమనం, ఈ యేడాది రికార్డుస్థాయి వసూళ్ల ఎక్కువ ప్రాతిపదికే అందుకు కారణమని ప్రభుత్వ అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న నేపథ్యంలో వారు ఈ వ్యాఖ్యలు చేశారు. వ్యక్తిగత ఆదాయపు పన్ను, కార్పొరేట్ పన్నును కలిపి ప్రత్యక్ష పన్నులుగా లెక్కిస్తారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జనవరి 10 నాటికి ఇవి 19.55 శాతం వృద్ధితో రూ.12.31 లక్షల కోట్లకు చేరాయి. ఇది బడ్జెట్ అంచనాల్లో 88.68 శాతానికి సమానం. ప్రపంచ మాంద్యం వల్ల 2023-24లో తక్కువ నామమాత్రపు జిడిపి నమోదయ్యే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇది వ్యక్తిగత ఆదాయ పన్ను వసూళ్లపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నాయి. ఈ యేడాది నామమాత్రపు జిడిపి 15.4 శాతంగా నమోదవుతుందని అంచనా. దీన్ని ద్రవ్యోల్బణంతో సర్దుబాటు చేసిన తర్వాత వాస్తవ జిడిపి 7శాతానికి చేరొచ్చని ప్రభుత్వ వర్గాలు అంచనా వేశాయి.




## స్టాక్ సూచీలకు తప్పని నష్టాలు

**ముంబై, జనవరి 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజూ నష్టాల్లోనే ముగిసాయి. ట్రేడింగ్ ప్రారంభంలోనే ప్రతికూలంగా మొదలైన సూచీలు, మధ్యాహ్నం వరకు ఒడుదుడుకుల్లో చలించాయి. తర్వాత పూర్తిగా నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లను కలవరపెట్టాయి. చివరికి సెన్సెక్స్ 236.66 పాయింట్లు క్షీణించి 60,621.77 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 80.20 పాయింట్ల వద్ద స్థిరపడింది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, ఐటిసి, టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్‌అండ్‌టి, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా, భారతీఎయిర్‌టెల్, మారుతి సుజుకి, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐటి సేవల సంస్థ కోఫోర్జ్ మూడో త్రైమాసికంలో అంచనాలకు మించి రాణించింది. నికర లాభంలో 24శాతానికిపైగా వృద్ధి నమోదైంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఈ సంస్థ షేరు 3.36శాతం లాభపడి రూ.4,100 వద్ద నిలిచింది. హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ షేరు 3.81శాతం క్షీణించి రూ.2,548.75 వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 81.13 రూపాయల వద్ద స్థిరపడింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.